నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 126

శుక్రవారం | 2 మార్చి 2018 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : పాడ్యమి తె.5.06, పుబ్బ రా.11.06, వర్జ్యం ఉ. 7.46 నుంచి 9.08 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ. 12.24 నుంచి 1.12 వరకు సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా. 6.19 గం.

అప్పుచేసి పారిపోతే ఆస్తుల స్వాధీనమే

కొత్త బిల్లును ఆమోదించిన నరేంద్ర మోడీ సర్కార్

- వారి ఆస్తులను స్వాధీనం చేసుకునే బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం • త్వరలోనే నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ ఏర్పాటు • ఆర్థిక నేరగాళ్లకు కచ్చితంగా శిక్షలు పడేలా చేసేలా నిర్ణయం • నీరవ్ మోడీ, విజయ్ మాల్యా, మేహుల్ చౌక్సీ వంటి వారి ఆస్తులన్నీ ఇక ప్రభుత్వ పరమే
- విచారణ తప్పించుకునేందుకు దేశం విడిచి పోవాలంటే భయపడేలా కొత్త చట్టం: జైట్లీ



న్యూఢిల్లీ: వ్యాపారవేత్తలు విజయ్ మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు భారతీయ బ్యాంకుల్లో కోట్లాది రూపాయలు మోసం చేసి విదేశాలకు పారిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్థిక నేరాలకు పాల్పడి విదేశాలకు పారి పోయే వారి ఆస్తులను స్వాధీనం చేసుకునే బిల్లుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా ఆర్థిక నేరగాళ్ల బినామీ ఆస్తులను కూడా స్వాధీనం చేసుకోవచ్చు. అలాగే, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ ఏర్పా టుకు కూడా కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. ఇకపై నేరం చేసి విచారణ నుంచి తప్పించుకుని పోవాలని ఆలోచించే వాళ్లు భయపడేలా కొత్త చట్టం తీసుకు వస్తామని జైట్లీ వెల్లడించారు. ఆర్థిక నేరగాళ్లకు కచ్చితంగా శిక్షలు పడేలా కేంద్ర ప్రభుత్వం

మిగతా 6లో

అగ్రిగోల్డ్ బాధితులకు చెక్కులు

- బాధితుల కళ్లలో ఆనందం • 100 మందికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం • తొలి దశలో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు • ప్రతి బాధిత కుటుంబాన్నీ ఆదుకుంటాం • ప్రైవేటు సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు • ఏపీ సీఎం చంద్రబాబు సలహా



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): అగ్రిగోల్డ్ బాధితులుకు రూ. 5 కోట్ల విలువైన చెక్కులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. ఎటువంటి నిబంధనలు ఉన్నా లెక్కచేయను. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ముందుగా 100 మందికి నష్టపరిహారం చెక్కులు సీఎం అందజేశారు. ఒక్కొక్కరికీ రూ.5 లక్షల వంతున మొత్తం ఐదుకోట్ల విడుదల చేశారు. షేక్ మహబూబ్, పి. ఆదాం, పి. శ్రీనివాసులు, ఎంవీ లక్ష్మి ప్రసూనాంబలకు స్వయంగా బ్యాంక్ చెక్కులు సీఎం అందజేశారు. అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలన్నింటినీ ఆదుకుంటామన్నారు. ప్రైవేటు పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అన్నారు. ఎక్కువ వడ్డీలిస్తామని, రెండేళ్లల్లో రెట్టింపు చేస్తామనే ప్రచారాలకు మోసపోవద్దు అన్నారు. ప్రభుత్వ బ్యాంకులలో డిపాజిట్ చేసుకోండి అని సూచించారు. ఐదు రాష్ట్రాలలో విస్తరించిన అగ్రిగోల్డ్ కార్యకలాపాలు, ఐదు రాష్ట్రాల్లో బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో అగ్రిగోల్డ్ బాధుతులకు నష్టపరిహారం సొమ్ము పంపిణీ చేశారు. ఇటువంటి సంస్థల కార్యకలాపాలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఆస్తులు జప్తు చేసి మరీ చెల్లిస్తామన్నారు. తప్పుడు పనులు చేసే వారిని ఉపేక్షించను అన్నారు. పేదలు కోర్టులకు వెళ్లి వ్యయప్రయాసలకు లోనవుతున్నారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటాం, వారికి చెల్లింపుల బాధ్యత తీసుకుంటామన్నారు. మా ప్రభుత్వం పేదలకు అండగా ఉండే ప్రభుత్వం, ఎట్టి పరిస్థితుల్లో అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు డబ్బులు ఇప్పిస్తామన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఫెడరేషన్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఫెడరేషన్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు బి. విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈవీ నాయుడు, ఉప ప్రధాన కార్యదర్శి బి.వి చంద్రశేఖరరావులతోపాటు మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీశ్ చంద్ర, డీజీపీ మాలకొండయ్య, ముఖ్యమంత్రి కార్యదర్శి గిరిజా శంకర్, ఎ.డిజిపి ద్వారకా తిరులమరావు, ఐపీఎస్ అధికారి, సీఐడీ ఎస్పీ (ఇఒడబ్ల్యు) ఉదయ్ భాస్కర్ బిల్లా, అడిషనల్ సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు టీడీపి

- పదవుల్లో ఉన్న నేతలు జిల్లాలలో పర్యటించాలి
- ఖాళీగా ఉన్న కమిటీలను భర్తీ చేయాలి
- బీజేపీనే పొత్తు ఉండదని ప్రకటించింది
- సమయం, సందర్భం వచ్చినప్పుడే పొత్తులపై నిర్ణయం • జూబ్లిహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ నేతలతో చంద్రబాబు సమీక్ష సమావేశం

3లో



నేటి నుంచి సినిమాలు బంద్

దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో మూగబోనున్న సినిమా హాల్స్

- డిజిటల్ ప్రొజెక్షన్ సేవలందిస్తున్న సంస్థలతో మూడు దఫాల చర్చలూ విఫలం • చార్జీలను తగ్గించి తిరాల్సిందేనన్న నిర్మాతల మండలి • దిగిరాని డిజిటల్ ప్రదర్శకులు • ఇక సినిమా థియేటర్ల మూతే • స్పష్టం చేసిన నిర్మాత సురేష్ బాబు



10లో

ఉగ్రవాదం, మతం ఒక్కటి కాదు

ఈ యుద్ధం ముస్లింలపై కాదని అర్థం చేసుకోండి

- ఇస్లామిక్ హెరిటేజ్ కాన్ఫరెన్స్‌కు హాజరైన మోడీ, కింగ్ అబ్దుల్లా • ఇస్లాం బోధిస్తున్న మానవత్వాన్ని అర్థం చేసుకోవాలన్న మోడీ • మీడియాతో మోడీ, అబ్దుల్లా



న్యూఢిల్లీ : ఉగ్రవాదంపై ప్రపంచం చేస్తున్న పోరాటం హింసపై, ద్వేషంపై చేస్తున్న పోరాటం మాత్రమే తప్ప ఏ ఒక్క మతంపైనో లేక ముస్లిం వర్గంపైనో కాదని జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 అన్నా రు. మహ్మద్ ప్రవక్త ప్రపంచమంతా మానవత్వం, దయ, జాలి వంటివి వెల్లి విరియాలని ప్రచారం చేశారే తప్ప హింసకు పాల్పడాలని ఎక్కడా చెప్పలేదని అన్నారు. 'ఇది నా విశ్వాసం. ఈ విశ్వాసం నేను నా బిడ్డలకు చెబుతాను. ఇదే విశ్వాసాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 1.8 బిలియన్ల ముస్లింలు పంచుకోండి' అని అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు. 'ఇస్లామిక్ వారసత్వం : అవగాహన, ఆధునికత' అనే అంశంపై ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాజు అబ్దుల్లా మాట్లాడారు. ఓ పక్క భారత్, జోర్డాన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగ్రవాదం, జాతి విద్వేషంపై

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

పెట్టుబడుల వేటలో రెండోస్థానం

- ఆంధ్రప్రదేశ్‌కు పెరిగిన ప్రాధాన్యత • ఈ ఏడాది ఐదు రాష్ట్రాల్లో జరిగిన సదస్సులు • మూడేళ్లలో రూ.15.50 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు
- చంద్రబాబు పై నమ్మకంతోనే పెట్టుబడులు • కియాసే ఇందుకు నిదర్శనం • పరిశ్రమలకు ఇన్సెంటివ్స్ రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోంది
- ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ రెడ్డి • అభివృద్ధే టిడిపి ధ్యేయం • ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : దేశ, విదేశాల నుంచి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వివిధ రాష్ట్రాలు పోటీ పడి పెట్టుబడిదారుల సదస్సులు నిర్వహిస్తున్నాయి. ఈ ఏడాది ఇంతవరకు ఐదు రాష్ట్రాల్లో ఇవి జరగగా రూ. 12.1 లక్షల కోట్ల ఒప్పందాలతో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలిచింది. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాన్ని వెనక్కు నెట్టి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. పెట్టుబడుల వేటలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా రూ. 4.40 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకోగా రూ. 4.28 కోట్లతో ఉత్తరప్రదేశ్ మూడోస్థానంలో ఉంది. ఏపీ ప్రభుత్వం ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు మూడు రోజులపాటు విశాఖ వేదికగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ, భారత పరిశ్రమల సమాఖ్యలతో కలసి భాగస్వామ్య సదస్సు నిర్వహించిని విషయం విదితమే. తొలుత ఈ ఏడాది పశ్చిమ బంగ (జనవరి 16-17), అస్సాం (ఫిబ్రవరి 3-4), మహారాష్ట్ర (ఫిబ్రవరి 18-20),

మిగతా 6లో

అంతా ఇంతే!



నిధులేవీ ఈ రంగులతో సరిపెట్టుకోవాలంటున్నాడు

కార్తీకి ఐదు రోజుల కస్టడీ

- ఒకరోజు కస్టడీలో నోరు విప్పలేదు • కోర్టులో సీబీఐ వాదన
- కస్టడీని పొడిగించిన న్యాయమూర్తి • హిందుస్థాన్ 'లీవర్స్'ను వదిలి, హిందుస్థాన్ 'రిటర్నర్స్'ను ఇబ్బంది పెడుతున్నారు!: కార్తీ చిదంబరం అరెస్టుపై అభిషేక్ సింఘ్వి
- యూరప్ లో ముడుపుల ఆధారాలు మాయం చేసే అవకాశం ఉందన్న సీబీఐ న్యాయవాది • లండన్ పర్యటన రద్దు చేసుకున్న కార్తీ తండ్రి పీ చిదంబరం

5లో

రుణాలపై వడ్డీ పెంచిన ఎస్‌బీఐ



- ఎస్బీఐ నుంచి రుణాలు తీసుకున్న వారిపై భారం • లెండింగ్ రేటును పెంచిన బ్యాంకు • ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.15 శాతానికి చేరిక • ఇప్పటి వరకు 7.95 శాతమే • అరశాతం వరకు రుణాలపై వడ్డీ రేటు పెరిగే అవకాశం

బృందావనంలోకి జయేంద్ర సరస్వతి

- కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి మహాసమాధి • శాస్త్రబద్ధంగా జయేంద్ర సరస్వతి బృందావన ప్రవేశ క్రతువు • జయేంద్ర సరస్వతి పార్థివ దేహానికి అభిషేకం
- తమిళనాడు గవర్నర్, టీటీడీ ఈవో తదితర ప్రముఖుల హాజరు • వెదురు బుట్టలో ఉంచి లాంఛనంగా కపాలమోక్షం • త్వరలోనే శంకర విజయేంద్ర సరస్వతి పట్టాభిషేకం



కాంచీపురం : కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి బృందావన ప్రవేశ క్రతువు గురువారం ఉదయం శాస్త్రబద్ధంగా ముగిసింది. పూర్వ పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర స్వామిని అధిష్ఠానం చేసిన చోటే జయేంద్ర సరస్వతి పార్థివదేహాన్ని బృందావన ప్రవేశం చేశారు. అంతకుముందు, జయేంద్ర సరస్వతి పార్థివ దేహాన్ని బృందావనం వద్దకు తరలించిన అనంతరం ఉత్తర పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. కంచి కామకోటి పీఠానికి 69వ పీఠాధిపతి అయిన జయేంద్ర సరస్వతి బృందావన ప్రవేశ క్రతువును వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన డాలర్ శేషాద్రి, టీటీడీ మాజీ ఈవో కనుమూరి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా, బుధవారం ఉదయం పరమపదించిన జయేంద్ర సరస్వతి మహాసమాధి కార్యక్రమం వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా సాగింది. గురువారం ఉదయం 8 గంటలకు మహాసమాధి

మిగతా 6లో

ప్రధాన మంత్రిపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

- రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారు మాట్లాడే మాటలు కాదు
- సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఖండించారు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఇద్దరూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పదవుల్లో ఉన్నారని, సీఎం కేసీఆర్..ప్రధాని పట్ల ఉపయోగించిన పదజాలం అభ్యంతరకరమని చెప్పారు. సిద్ధాంతపరమైన వైరుధ్యాలుంటే దానిపై విమర్శలు చేస్తే వినేందుకు సిద్ధంగా ఉన్నా మని, కానీ చెప్పాల్సిన పద్ధతిలో చెబితే వినవచ్చని అన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు అలా మాట్లాడటం సరికాదని సీతారామన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గురువారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కేంద్ర మాజీ మంత్రి బంగారు లక్ష్మణ్ 4వ వర్ధంతి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోయింగ్–టాటా కంపెనీ కార్యక్రమానికి హాజరయేయ ముందు కేసీఆర్ వ్యాఖ్యల గురించి కేటీఆర్‌ను నిలదీశానని చెప్పారు. ప్రధానమంత్రి గురించి కేసీఆర్ అనుచితంగా మాట్లాడిన తర్వాతే తాను ఈ కార్యక్రమంలో పాల్గొంటే బాగుండేదని కేటీఆర్‌కు చెప్పానని అన్నారు. నేను రావాలా వద్దా అని కేటీఆర్‌తో ఫోన్‌లో ప్రశ్నించగా...మా నాన్న అలా మాట్లాడుతారని నేను అనుకోను.. అని కేటీఆర్ వివరంగా సమాధానం ఇచ్చినందుకే నేను వచ్చానని ఆమె చెప్పారు. ఒక ముఖ్యమంత్రి దేశ ప్రధానమంత్రిని ఏకవచనంతో చేసిన వ్యాఖ్యలు మా అందరికీ చాలా బాధ కల్గించాయని, దీనిపై వివరణ ఇచ్చి ఉంటే బాగుండేదని నిర్మలా సీతారామన్ అన్నారు.



ప్రతి అంగుళమూ సద్వినియోగమవ్వాలి

- అసెంబ్లీ డిజైన్ పై అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు
- టవర్ నమూనాపై నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి ఫరూక్ తో కలిసి తిలకించిన స్పీకర్

వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : ప్రపంచంలోనే అత్యున్నమైన అసెంబ్లీ భవన నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ప్రతి అంగుళమూ సద్వినియోగమయ్యేలా డిజైన్లు రూపొందించాలని అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు స్పష్టం చేశారు. సచివాలయంలోని అసెంబ్లీ హాల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధులతో మూడోసారి భేటీ అయినట్లు ఆయన తెలిపారు. టవర్ నమూనాలో ఉన్న అసెంబ్లీ భవన డిజైన్‌ను శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి ఫరూక్ తో కలిసి తిలకించామన్నారు. డిజైన్ బాగుందని, కొన్ని సూచనలు చేశామని ఆయన తెలిపారు. ఐకానిక్ బిల్డింగ్ గా నిర్మితమవుతున్న అసెంబ్లీ భవనం అందం, ఆకారమే కాకుండా దాంట్లో ప్రతి అంగళమూ వినియోగించేలా తుది డిజైన్లు రూపొందించాలని సూచించినట్లు స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు.

మూడున్నర లక్షల చదరపుఅడుగుల్లో, 250 మీటర్ల ఎత్తులో....

అంతకుముందు శాశ్వతంగా నిర్మించతలపెట్టిన అసెంబ్లీ భవన నిర్మాణానికి సంబంధించిన నమూనా, డిజైన్లను శాసన మండలి చైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూక్, అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుకు నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధులు అసెంబ్లీ కమిటీ హాల్‌లో చూపించారు. మూడున్నర లక్షల చదరవు అడుగుల్లో 250



మీటర్ల ఎత్తు మేర ఈ ఐకానిక్ టవర్ నమూనా భవన నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అసెంబ్లీలోకి తూర్పు మార్గం నుంచి సీఎం, పశ్చిమం నుంచి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉత్తరం దిశ నుంచి సందర్శకులు, ఇతరులు, దక్షిణం వైవు నుంచి ఉద్యోగులు వచ్చేలా డిజైన్లు రూపొందించినట్లు వారు శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ కు వివరించారు.

గ్రౌండ్ ఫ్లోర్ లో అడ్మినిస్ట్రేషన్, లైబ్రరీ...

గ్రౌండ్ ఫ్లోర్ లో అడ్మినిస్ట్రేషన్ సిబ్బందికి రెండు బ్లాక్ లు కేటాయించేలా డిజైన్లు రూపొందించినట్లు నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధులు తెలిపారు. వాటితో పాటు చీఫ్ సెక్యూరిటీ అధికారులు, మీడియా పాయింట్, లైబ్రరీ, ఉద్యోగుల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ డిస్పెన్సరీని కూడా గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటయ్యేలా ఆకృతులు డిజైన్ చేసినట్లు నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధులు తెలిపారు.

ఫస్ట్ ఫ్లోర్ లో అసెంబ్లీ, శాసనమండలి...

ఫస్ట్ ఫ్లోర్ లో అసెంబ్లీ, శాసనమండలి బ్లాకులు ఏర్పాటు చేసేలా డిజైన్ చేసినట్లు వారు తెలిపారు. సీఎం, స్పీకర్, శాసనమండలి చైర్మన్ తో పాటు ప్రధాన ప్రతిపక్ష నేత, మంత్రులు, చీఫ్ విప్ ల కార్యాలయాలను కూడా అదే ఫ్లోర్ లో ఏర్పాటు చేయనున్నారు. సెంట్రల్ హాల్, బీఏసీ సమావేశ గదులు కూడా ఫస్ట్ ఫ్లోర్ లోనే ఉండేలా డిజైన్ చేశారు. సెకండ్ ఫ్లోర్ లో పలు కమిటీలకు పేషీలు ఏర్పాటు చేసేలా డిజైన్‌లో పేర్కొన్నారు. వాటితో పాటు టెక్నికల్ టీమ్ నిర్వహణ, రిక్రియేషన్, జిమ్ ఏర్పాటు చేయనున్నారు. సెకండ్ ఫ్లోర్ పైన మ్యూజియం ఏర్పాటు చేసేలా డిజైన్లు చేసినట్లు శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి ఫరూక్, అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుకు వివరించారు.

శాసనమండలి చైర్మన్, స్పీకర్ పలు సూచనలు...

అడ్మినిస్ట్రేషన్ సిబ్బందికి రెండు బ్లాక్ లు కేటాయింపు సరికాదని నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధులకు శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి ఫరూక్, అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. సిబ్బంది అంతా ఒకే చోట ఉండేలా డిజైన్ చేయాలన్నారు. సిబ్బంది వేర్వేరుగా ఉండడం వల్ల అడ్మినిస్ట్రేషన్ కు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ప్రతి అడుగూ వినియోగించుకోవాలని, ఎక్కడా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డిజైన్ రూపొందించాలన్నారు. భవిష్యత్తు తరాల కోసం 20 శాతం వరకూ ఖాళీ ప్రాంతం విడిచి పెట్టేలన్నారు. నమూనా డిజైన్ బాగుందని, భవనం లోపల గదుల నిర్మాణంపై మరోసారి తుది డిజైన్లు రూపొందించాలని నార్మన్ ఫోస్టర్స్ సిబ్బందికి తెలిపారు.

అమరుల కుటుంబాలకు రాజ్యసభ స్థానం కట్టబెట్టాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాజ్యసభ ఎన్నికల్లో అమరవీరుల కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సంఖ్యాబలం ప్రకారం టీఆరెస్ రెండు రాజ్యసభ సీట్లు మాత్రమే వస్తాయని, మూడవది ఫిరాయింపు ఎమ్మెల్యే ల ద్వారా వచ్చేదేనంటూ ఎద్దేవా చేశారు. మూడవ సీటును కేసీఆర్ అమరవీరుల కుటుంబాలకు ఇవ్వాలన్నారు. గురువారం రేవంత్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ రాజ్యసభకు కేసీఆర్ తన సోదరుని కుమారుడు సంతోష్ ను పంపాలని చూస్తున్నారన్నారు. రాజ్యసభకు యువకున్ని ఎలా పంపిస్తారని, సంతోష్‌కు ఉన్న అర్హత ఏంటనీ ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌కు సపర్యలు చేయడమే సంతోకున్న అర్హతనా అని నిలదీశారు. కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు పదవుల వీలునామా ఏమైనా రాస్తున్నారా? అంటూ అపహాస్యం చేశారు. సంతోష్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడమంటే తెలంగాణ అమరవీరులను అవమానించడమేనని రేవంత్ అన్నారు. నేరెళ్లలో దళితుల పై దాడి కారకుడు ,ఇసుక మాఫియాకు యజమానే సంతోషేనని ఆయన ఆరోపించారు. సంతోష్ భూఆక్రమణలపై నా దగ్గర ఆధారాలున్నాయని చెప్పారు. తెలంగాణ ఉద్యమంతో సంతోష్ కు అసలు సంబంధమే లేదని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో కోట్ల రూపాయల దోపిడీ వెనక సంతోష్ హస్తం ఉందన్నారు. రాష్ట్రంలో షాడో సీఎంగా సంతోష్ కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ అమరవీర కుటుంబాలకు అవకాశం ఇవ్వకపోతే, రాజ్యసభ బరిలోకి కాంగ్రెస్ అభ్యర్థిని దించుతామన్న ఆయన, కాంగ్రెస్ అభ్యర్థిగా అమరవీరుల కుటుంబానికి చెందిన వ్యక్తిని నిలబెడతామంటూ చెప్పుకొచ్చారు. దీనిపై పార్టీలో మాట్లాడుతున్నామని చెప్పుకొచ్చారు.

కేసీఆర్ అమరవీరుల కుటుంబాలకు రాజ్యసభ ఇవ్వకపోతే, ప్రజల ముందు దోషిగా నిలబెడతా మన్నారు.

స్థాయికి మించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



- కేటీఆర్ విమర్శలకు బదులివ్వాలని అనుకోలేదు
- ఇవ్వడం ద్వారా నా స్థాయి తగ్గుతుందని తెలుసు
- ఇదే ఆయన విమర్శలకు చివరిసారిగా నేను ఇచ్చే వివరణ
- అభిమానులు, ప్రజలు గమనించాలని సీఎల్పీనేత జానా అభ్యర్థన
- స్థాయికి మించి మాట్లాడితే పెద్దవారవుతారా?
- నేను శంకుస్థాపన చేసిన పనులనే మంత్రి కేటీఆర్ ప్రారంభించారు
- అయినా కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తారా?
- ఫ్లోరైడ్ సమస్య నివారణకు ఎంతో చేశాం... వందల కోట్ల రూపాయలు వెచ్చించాం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీరామారావు అర్హతకు మించి. స్థాయిని మరిచిపోయి అధికార గర్వంతో హేళనగా, కుసంస్కారంగా, అర్థం పర్థం లేనివిధంగా మాట్లాడుతున్నారని సీఎల్పీనేత జానారెడ్డి మండిపడ్డారు. స్థాయిని మించిన వాళ్ళ పై మాట్లాడితే తమ స్థాయి పెరుగుతుందనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఒక ముఠాను తయారుచేసుకుని ఊతపదాలతో ప్రజలను భ్రమింపజేస్తున్నారని విరుచుకుపడ్డారు. కేటిఆర్ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన చెప్పారు. కేటిఆర్ లాంటి నాయకులకు వివరణ ఇవ్వడం తన స్థాయి కాదని అనుకున్నా, అయినా మాట్లాడాల్సి వస్తుందన్నారు. తమ నాయకులపైన కేసులున్నాయని పదే పదే కేటిఆర్ చెబుతున్నారని, ఎవరి మీద కేసులుంటే, దానికి వారే బాధ్యులవుతారరన్నారు. రుజువు చేసి దోషులని తేలితే వారికీ శిక్షలు వేయాలని అంతే కానీ ఇలా రాజకీయాలు చేయడం తగదని జానా హితవు పలికారు. టీఆర్ఎస్ నాయకులందరిపైనా కేసులున్నాయని ఆయన విమర్శించారు. జానాబాబా అంటూ కేటీఆర్ తనపై స్థాయికి మించి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గురువారం సీఎల్పీ కార్యాలయంలో, విప్ సంపత్‌కుమార్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ ఫిరాయింపులను తాను గతంలోనే తీవ్రంగా వ్యతిరేకించానని అన్నారు. తాను పార్టీ మారినప్పుడు పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. నేను ఒక పార్టీ స్థాపించి, దాన్ని కాంగ్రెస్ లో విలీనం చేశానన్న ఆయన, అప్పుడు కాంగ్రెస్ అధికారంలో కూడా లేదని పేర్కొన్నారు. తాను అధికారాన్ని ఆశించి, తాను స్థాపించిన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయలేదని వివరించారు. తెలంగాణలో టీడీపీ పార్టీ మనుగడ లేదని భావించి రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారన్న ఆయన, ఒక్కసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, ఇక టీఆర్ఎస్ పని అయిపోతుందన్నారు. ఆ పార్టీ ఉనికి కూడా ఉండదని జానా అన్నారు. టీఆర్ఎస్‌పార్టీ కనుమరుగు అవుతుందని రాజకీయాలు చేయాలనకునే టిఆర్ ఎస్ నాయకులంతా, కాంగ్రెస్ లో చేరుతారని జానా జోస్యం చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన అనేక సంస్కరణలకు తాను ఆద్యుడనని, లక్ష 70 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందేలా ఇరిగేషన్ ప్రాజెక్టుల రూపకల్పన చేశానని ఆయన వివరించారు. తామంతా చేసింది చెప్పామని, టీఆర్ఎస్ ఏం చెప్పి అధికారంలోకి వచ్చిందో, అధికారంలోకి వచ్చాక ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

నల్గొండలో ఫ్లోరైడ్ విషయాన్నీ గుర్తించి పరిష్కారం తొలుత కాంగ్రెస్ పార్టీనేనని జానా పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి ముందే ఫ్లోరైడ్ పైన పరిశోధనలు చేయించామని, ఫ్లోరైడ్ ప్రాంతాల్లో మంచినీటి కోసం అధికంగా నిధులు కేటాయించామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2004–05 లో వివిధ రకాల పథకాలు అమలు చేసి రూ. 200 కోట్లు నిధులతో అన్ని గ్రామాలకు మంచినీరు అందేలా కృషి చేశామన్నారు. మంత్రి కేటిఆర్ ప్రారంభం చేసిన పథకానిని కూడా గతంలో తానే శంకుస్థాపన చేసి వంద కోట్ల రూపాయలు కేటాయించానని అన్నారు. ఆ పథకం ద్వారానే 66 గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే వెసులుబాటు లభించిందన్నారు. తాము శంకుస్థాపన చేసిన పనులను ప్రారంభించిన కేటిఆర్, కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించడం సరైన పద్ధతేనా అంటూ ఆయన ప్రశ్నించారు. పాలేరుకట్ట మీద వేసిన శిలా పలకంలో తన పేరుంటుందని, కావాలంటే చూసుకోవాలని సూచించారు. ఇటీవల సూర్యాపేట లో ఒకరు ప్రారంభించారని అది కూడా తాను శంకుస్థాపన చేసిందే ఆయన వివరించారు. అంతేకాదు, కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో సిరిసిల్ల, సిద్ధిపేట, ఎల్లారెడ్డి, ముధోల్ లలో కూడా అభివృద్ధి పనులకు తామే నిధులను మంజూరుచేశామన్నారు. కృష్ణా జలాలను నగరానికి తీసుకువచ్చి హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చామని చెప్పారు. పునాదులేసి, ఎవరో ఇల్లు కట్టిన తర్వాత దానిపై పెంట్ హౌస్ వేసి చూసినవా నేను కట్టిన ఇల్లు ఎట్లున్నది అన్నట్లుగా కేటీఆర్ వ్యవహారశైలి ఉన్నదని జానా ఎద్దేవా చేశారు. తప్పుచేసిన వాళ్లకు, మోసం చేసిన వాళ్లకు ప్రజలే బుద్ధిచెబుతారని, ఇందిరమ్మ ఇళ్లల్లో అవకతవకలు జరిగాయంటున్నారని అలాంటి వారిని గుర్తించి శిక్షించండని సవాల్ చేశారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గొర్రెల పంపిణీ పథకంలో సగం గొర్రెలయిన ఉన్నాయా? గొర్రెల పంపిణీలో జరిగిన అవకతవకలపై టిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నదని జానా ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మాభిమానం పై దెబ్బ కొట్టే విధంగా వ్యవహరిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వ వ్యవహారశైలిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఈ సర్కార్ లో మాటి మాటి కి అప్పులు చేస్తోందని, నాలుగేళ్ళు కాకముందే సుమారు 2లక్షల 20వేల కోట్ల అప్పులు చేశారన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని రేపటి ఎన్నికలలో సరైన విధంగా బుద్ధి చెబుతారని జానా అన్నారు.


తెలుగు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

వైఎస్ జగన్



ప్రకాశం, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజలకు హోలి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల పండుగ ప్రజల జీవితాలను రంగుల మయం చేయాలని, రానున్న రోజుల్లో ప్రజలకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన పేరిట వైసీపీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఏపీ ప్రత్యేక హోదా సాధన కోసం చేపట్టిన పోరాటానికి మద్దతుగా గురువారం నాడు ప్రజాసంకల్పయాత్రకు ఆయన విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.

జనసేన అధినేత పవన్‌కు జేఫ్‌సీ నివేదిక



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఏపీకి మేము నిధులు ఇచ్చామని కేంద్రం రాష్ట్రంపై బురద జల్లింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన నిధులను జేఫ్‌సీకి నివేదిక ఇచ్చిన సవగతి తెలిసిందే.జేఫ్‌సీ సుదీర్ఘంగా నివేదిక తయారుచేసింది. జనసేన అధి నేత పవన్ కల్యాణ్‌కు జేఎఫ్‌సీ నివేదిక అందజేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఏపీని ముంచినట్లు కమిటీ నివేదికలో నిగ్గుతేల్చింది. ఇరురాష్ట్రాలప్రభుత్వాలు కూడా ఒక్కటంటే ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేకపోయాయని స్పష్టం చేసింది. శుక్రవారం మరోసారి భేటీ కానున్న జేఎఫ్‌సీ నివేదికపై నిశితంగా చర్చించనుంది. ఏపీకి కేంద్రం ఇచ్చిన నిధులపై గురువారం సాయంత్రం జేఎఫ్‌సీ సుదీర్ఘ నివేదికను ఇచ్చింది.

ఈ నివేదికలో ఉన్న అంశాలను పవన్ కల్యాణ్, కాంగ్రెస్ సీనియర్ నేత ఉండవల్లి, లోక్‌సత్తా నేత జేపీ, పద్మనాభయ్య కలిసి చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజలు ముంచేశాయని నివేదిక తేల్చింది. ఏదైతే ప్యాకేజీ రూపంలో నిధులు ఇస్తామని కేంద్రం చెప్పిందో అవేమీ ఇవ్వలేదని జేఎఫ్‌సీ సభ్యులు తేల్చారు. శుక్రవారం సాయంత్రం కల్లా నివేదికను జనసేనాని అధినేత విడుదల చేయను న్నారు. అయితే ఈ నివేదిక అనంతరం పవన్ ఎలా ముందుకెళ్తారన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

హోదాపై వైసీపీ హోరు

- కలెక్టరేట్ల వద్ద ధర్నాలు
- పాల్గొన్న అగ్రనేతలు
- 5న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా
- పార్లమెంటులో హోదాపై హోరెత్తించేందుకు వైసీపీ ఎంపీల నిర్ణయం

(ఏపీ–పొలిటికల్ బ్యూరో) : ఏపీలో ప్రత్యేక హోదా అంశం సెంటిమెంటుగా మారుతున్న తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జోరుపెంచుతోంది. ఇందులో భాగంగా గురువారంనాడు ఏపీలోని 13 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమాలుచేపట్టింది. హోదా సాధన కోసం దశల వారీగా ఆందోళనను మరింత ఉధృతం చేయడంలో భాగంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు పార్టీ శ్రేణులు రంగంలోకి దిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కలెక్టరేట్ల వద్ద వైసిపి ధర్నాలతో హోరెత్తించింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏ జిల్లాకు ఆ జిల్లా వారీగా ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నినాదాలు చేశారు. ఆయా జిల్లాల్లో పార్టీ అధ్యక్షులు, అసెంబ్లీ సమన్వయకర్తలు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ధర్నాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు ముమ్మరంగా పాల్గొన్నారు. ఇదిలావుంటే ఈ నెల 5వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసిపీ ధర్నాచేపడుతున్న విషయం తెలిసిందే. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో వైసీపీ నేతలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మరోవైపు పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో పాల్గొనేందుకుగానూ మార్చి3న వైసీపీ ఎంపీలు ఢిల్లీకి బయలుదేరనున్నారు. ప్రత్యేక హోదా కోసం రాజీనామాలకు సైతం సిద్ధమని ప్రకటించిన దరిమిలా పాదయాత్రలో ఉన్న వైఎస్ జగన్‌ను కలిసి ఎంపీలు బయలుదేరనున్నారు. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం తాళ్లూరు నుంచి ఢిల్లీ వెళ్లే నేతల వాహన శ్రేణిని జగన్ జెండా ఊపి పంపనున్నారు. పార్లమెంట్ సమావేశాలు పునఃప్రారంభమయ్యే రోజునే ఢిల్లీలో భారీ ధర్నా చేపట్టనున్నట్లు వైసీపీ ప్రకటించింది. జంతర్‌మంతర్ వేదిక వద్ద జరిగే ధర్నాలో ఎంపీలతోపాటు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొంటారని వైసీపీ వర్గాలు పేర్కొన్నాయి.

గుంటూరులో : కేంద్రం ఎలా ఆడిస్తే చంద్రబాబు అలా ఆడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఓటుకు కోట్లు కేసుకు భయపడి ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టిన వ్యక్తి చంద్రబాబు అని, రోజుకో రకంగా మాట్లాడుతూ ఏపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చంద్రబాబు తీరును విమర్శించారు. ప్రత్యేక హోదా ఏపీ ప్రజల హక్కు అంటూ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ముస్తఫా, కోన రఘుపతి, గోపిరెడ్డి నివాసరెడ్డి, జంగా కృష్ణమూర్తి, పలువురు నేతలు, కార్యకర్తలు గుంటూరు కలెక్టరేట్ వద్ద నినాదాలు చేశారు.

ప్రత్యేక హోదాపై వెనక్కి తగ్గేది లేదు–విజయసాయిరెడ్డి

ప్రత్యేక హోదా ఏపీ ప్రజల హక్కు అని, హోదా విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. హోదా ఉన్న రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి సాధించాయని తెలిపారు. సీఎం చంద్రబాబుకు ప్రత్యేక హోదాపై చిత్తశుద్ధి లేదంటూ మండిపడ్డారు.

అనంతపురంలో :చంద్రబాబు అసమర్థత వల్లే హోదా రాలేదని వైసీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, శంకర్ నారాయణ మండిపడ్డారు. అనంతపురంలో చేపట్టిన ధర్నాలో ఈ నేతలు మాట్లాడుతూ హోదా, విభజన హామీలు అమలు కాకపోవటానికి చంద్రబాబే కారణం. బాబు చిత్తశుద్ధి ఉంటే ఎన్డీయే నుంచి బయటకు రావాలి. బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలని చంద్రబాబు చూస్తున్నారని విమర్శించారు.

కడపలో :రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రత్యేక హోదా సాధన కోసం రాజీనామా చేయడానికి నేను గర్వపడుతున్నా. హోదా విషయంలో చంద్రబాబు రాజీపడ్డారు. ఆ అధికారం ఆయనకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. హోదా వచ్చే వరకు వైఎస్ఆర్‌సీపీ పోరాడుతుందని శ్రీకాంత్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. కడప జిల్లా కడప జడ్జీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్‌సీపీ చేపట్టిన ధర్నాకు జిల్లాలోని 10 నియోజకవర్గాల కార్యకర్తలు తరలివచ్చి హోదా కోసం తమ గళాన్ని లేవనెత్తారు. ఎంపీ అవినాష్ రెడ్డి, కడప పార్లమెంట్ అధ్యక్షుడు సురేష్ బాబు, ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ బాషా, రాచమల్లు ప్రసాదరెడ్డి, తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.




తూర్పుగోదావరిలో: తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో వైఎస్ఆర్‌సీపీ కోఆర్డినేటర్ తోట సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

చిత్తూరులో :చిత్తూరు కలెక్టరేట్ వద్ద పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, తిప్పేస్వామి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాలో ఎమ్మెల్సీ ఆళ్ల నాని, పార్టీ నేతలు ప్రసాదరాజు, కొట్టు సత్యనారాయణ, మేకా శేషుబాబు, కొటారు రామచంద్రరావు, మధ్యాహ్నపు ఈశ్వరి, గంటా మురళి, పార్టీ కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు. శ్రీకాకుళంలో ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి, ఎమ్మెల్యే కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఎమ్మెల్యే జంకె వెంకట్ రెడ్డి, బాలినేని నివాసరెడ్డి, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొని ప్రత్యేక హోదా కోసం పోరును ఉధృతం చేశారు.

పరిశ్రమలు రావాలంటే రాయితీలు ఉండాలి. హోదా ఉంటేనే రాయితీలు వస్తాయి. వ్యక్తిగత లాబం కోసం చంద్రబాబు ప్యాకేజీ జపం చేస్తున్నారు. తమిళనాడులో జల్లికట్టు ఉద్యమంలా హోదా ఉద్యమంలో ఏపీ ప్రజలు పాల్గొనేందుకు ముందుకు రావాలని చిత్తూరు జిల్లాలో ధర్నాలో పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్థసారధి, మల్లాది విష్ణులు మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్ఆర్‌సీపీ మొదటినుంచీ పోరాడుతోందన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని చంద్రబాబు నీరుగార్చారు. నాలుగేళ్ల నుంచి ప్రత్యేక హోదా సంజీవని కాదు అన్నారు. సదస్సులు నిర్వహించి ఏపీకి హోదా అక్కర్లేదనే విషయాన్ని పరోక్షంగా చెప్పడానికి సీఎం చంద్రబాబు విఫలయత్నాలు చేశారు. ప్రత్యేక హోదా కోసం జననేత వైఎస్ జగన్ ఆధ్వర్యంలో చివరివరకూ పోరాడుతామని వైసీపీ నేతలు పార్థసారధి, మల్లాది విష్ణులు అన్నారు.

నెల్లూరులో :ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సంజీవయ్య, రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, పార్టీ నేతలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, తదితరులు కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు రాజన్నదొర, పుష్పవాణి, పార్టీ నేతలు బొత్స సత్యనారాయణ, పెన్మత్స సాంబశివరాజు, మద్ది నివాసరావు, శత్రుచర్ల పరీక్షిత్ రాజు, బొత్స అప్పలనర్సయ్య, అప్పలనాయుడులు విజయనగరం కలెక్టరేట్ వద్ద ప్రత్యేక హోదా సాధిద్దామంటూ నినాదాలు చేశారు.





రాహుల్ ప్రధాని కాగానే ఏపీకి హోదా


కాంగ్రెస్ జాతీయ నేత కుంతియా



తిరుమల, మేజర్‌న్యూస్: రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటిస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంతియా అన్నారు. గురువారం ఆయన తిరుపతిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఏపీ కోసం చేసిన చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. అలాగే ప్రత్యేక హోదా కోసం అన్ని వర్గాల నుంచి డిమాండ్ వస్తున్నా కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం బాధాకరమని, రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయన ప్రత్యేక హోదాను ప్రకటిస్తారని కుంతియా పేర్కొన్నారు.

3న విశాఖకు సీఎం చంద్రబాబు

మంత్రి కళా వెంకటరావు కుమార్తె వివాహ వేడుకలకు హాజరు



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 3న విశాఖపట్నం రానున్నారు. హైదరాబాద్ నుంచి శనివారం సాయంత్రం విశాఖ చేరుకుని పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. రాత్రి 9.30 గంటలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి కళా వెంకటరావు కుమా ర్తె వివాహానికి చంద్రబాబు హాజరవుతారు. అదేరోజు రాత్రి 10 గంటలకు విమానంలో బయలుదేరి గన్నవరం వెళతారు.

స్పీకర్, పలువురు మంత్రులు రాక:రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు 3న విశాఖ రానున్నారు. మంత్రి కుమార్తె విహహానికి హాజరై రాత్రికి నోవాటెల్‌లో బస చేస్తారు. అదేరోజు నగరానికి పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులు, ఐదుగురు హైకోర్టు జడ్జిలు నగరానికి వచ్చి విహహ వేడుకలకు హాజరవుతారని కలెక్టరేట్ అధికారులు తెలిపారు

జాతీయ రహదారుల దిగ్బంధం

ఎన్.రఘువీరారెడ్డి

గుంటూరు, మేజర్‌న్యూస్: ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్రవిభజన బిల్లులోని హామీల అమలు కోరుతూ శుక్రవారం జాతీయ రహదారుల దిగ్బంధం చేస్తామని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. 6, 7వ తేదీల్లోఆత్మగౌరవ దీక్షలు, 8న పార్లమెంటు ముట్టడిస్తామని చెప్పారు. హోదా సాధనకు అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని, టీడీపీ, వైసీపీ ఎంపీలు రాజీనామా చేయాలని రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు.



దమ్ముంటే ఉత్తమ్ సవాల్ స్వీకరించు : టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: సర్వేల పేరిట ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే 106 స్థానాలొస్తాయంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన సవాల్‌ను దమ్ముంటే స్వీకరించాలని టీ-పీసీసీ ఉపాధ్య క్షుడు మల్లురవి డిమాండ్ చేశారు. రానున్నా ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 106 స్థానాలు లభిస్తే, తన కుటుంబంతో కలిసి రాజకీయ సన్యాసం చేస్తానని ఉత్తమ్ ప్రకటించిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. ఒకవేళ రానున్నా ఎన్నికల్లో 106 స్థానాలు దక్కకపోతే కేసీఆర్ రాజకీయ సన్యాసం చేస్తారా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా చైతన్య బస్సు యాత్ర, జైత్ర యాత్రలా కొనసా గుతుందని మల్లు రవి అన్నారు. బస్సుయాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి టీఆర్ ఎస్ నేతలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. గురువారం గాంధీభవన్‌లో ప్రధాన కార్యదర్శులు లక్ష్మన్ కుమార్ గౌడ్, ఉజ్మా షాకీర్‌తో కలిసి మల్లురవి విలేకరుల తో మాట్లాడుతూ టీఆర్ఎస్ నేతల మాటలు చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీని రాజకీ యంగా ఎదురుకోలేమన్న నిర్ణయానికొచ్చే, వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నట్లు కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులను అలీబాబా 40 దొంగలు అంటూ మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మల్లురవి అన్నా రు. మాయమాటలు చెప్పి, మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కల్వ కుంట్ల బాబా నలుగురు దొంగలు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు.

గతంలో తన కుటుంబానికి పదవులు అవసరం లేదని, తెలంగా ణ రాష్ట్రానికి కాపలా కుక్కలాగ ఉంటానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు పదవులన్నీ తన కుటుంబానికే కట్టబెడుతున్నారన్నారు. ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీర్ ఆధ్వర్యంలో పాత బస్తీకి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్లు రవి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై సీఎం కసరత్తు

- సీటు కోసం ఎవరికి వారు ప్రయత్నం
- సీఎం కేసీఆర్ ప్రసన్నం కోసం యత్నం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈనెల 5న రాజ్యసభ ఎన్నికల నోటిఫి కేషన్ జారీ కానున్న సందర్భంగా రాష్ట్రం నుంచి ముగ్గురు రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై గులాబిదళపతి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారకరామారావు కసరత్తు ప్రారంభించారు. మూడు రాజ్యసభ సీట్లను తమ ఖాతాలో సునాయసంగా వేసుకోనున్న దృష్ట్యా రాజ్యసభ సీటు కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. యువనేతలు, విద్యాసంస్థల నేతతో పాటు భారీ ఎత్తున పోటీ పడుతుండడంతో పార్టీకోసం, ప్రజల కోసం కష్టపడే వారినే రాజ్యసభ సభ్యులుగా ఎంపిక చేయాలని సీఎం నిర్ణయించారు. ఇందులో భాగంగా గురువారంనాడు ప్రగతిభవన్‌లో పోటీ పడే అభ్యర్థుల జాబితాపై సీఎం భారీ ఎత్తున కసరత్తు చేసినట్లు సమాచారం. రాష్ట్రంలోని గొల్ల, కురుమలకు రాజ్యసభ అవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఆ వర్గాల నుంచి పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే యాదవుల్లో పలువురు వివిధ ప్రాంతాలకు చెందిన నేతలు రాజ్యసభ సీటును దక్కించుకునేందుకు టీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వాన్ని, సీఎం కేసీఆర్ ను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరు ముఖ్యమంత్రి ని కలిస్తే మరొకరు మంత్రి కేటీఆర్ ను ఇంకొకరు ఎంపి కవితను, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కలుస్తున్నారు. ఎవరికి వారే ప్రగతి భవన్, సచివాలయంతో పాటు మంత్రుల నివాసాలకు వెళ్లి తమకే రాజ్యసభ సీటు దక్కేలా చూడాలంటూ మంత్రులను కోరుతున్నారు. అయితే వరంగల్ జిల్లాకు చెందిన నాయకుడు, తెలంగాణ ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ ప్రతినిధి సుందర్ రాజు యాదవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. ఈ నేపథ్యంలో కచ్చితంగా రాజ్యసభ సీటును యాదవులకు కేటాయించాలని యాదవ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏకంగా యాదవ సంఘం నేతలు ఇటీవల సచివాలయంలో పశుసం వర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తో భేటీ అయ్యారు. వీరిలో సుందర్ రాజు యాదవ్, బిక్షపతి యాదవ్, నోముల నర్సింహయ్య లు ఉన్నారు. కచ్చితంగా యాదవులకు రాజ్య సభ సీటు కేటాయించాలని మంత్రిని కోరారు. ఉద్యమంలో పనిచేసిన యాదవులకు రాజ్యసభ లో అవకాశం దక్కితే యాదవ జాతి గర్విస్తుంది అని యాదవ సంఘం నేతలు తలసానికి వివరించారు.

ఆశావాహులపై ఇంటలీజెన్స్‌తో సీఎం ఆరా...

రాజ్యసభకోసం గొల్ల,కురుమల్లో ఉన్న ఆశావాహులపై ఇంటలీజెన్స్ నివేదికపై సీఎం కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. అయితే వీరికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, బయో డేటాలను సేకరించాలని సీఎంఓ వర్గాల నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. ఉద్యమ సమయంలో పార్టీకి సుందర్ రాజు ఎంతో సేవ చేసిన సమాచారాన్ని సైతం సేకరించినట్లు తెలిసింది. వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి ఆదేశాల అనుసారం పనిచేస్తూ ముందుకు సుందర్ రాజు యాదవ్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య కూడా సీటు ఆశిస్తున్నారు. ఈయనతో పాటు పార్టీ సీనియర్ నాయకులు రాజయ్య యాదవ్ కూడా విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

పల్లెపల్లెకు టీడీపిని విస్తృతం చేయాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ

- పదవుల్లో ఉన్న నేతలు జిల్లాలలో పర్యటించాలి
- ఖాళీగా ఉన్న కమిటీలను భర్తీ చేయాలి
- తెలంగాణలో ఓటింగ్ శాతాన్ని పెంచుకోవాలి
- బీజేపీనే పొత్తు ఉండదని ప్రకటించింది
- సమయం, సందర్భం వచ్చినప్పుడే పొత్తులపై నిర్ణయం
- జూబ్లిహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ నేతలతో నారా చంద్రబాబు సమీక్ష సమావేశం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీటీడీపి నేతలకు సూచించారు. పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు జిల్లాలలో విస్తృతంగా పర్యటించాలని చెప్పారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్రానికి చెందని పొలిట్‌బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ చేస్తున్న పల్లెపల్లెకు తెలుగుదేశం, శిక్షణ తరగతులు వంటి కార్యక్రమాలపై రెండవరోజూ సమీక్షించారు. ఈ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలపై మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. మార్చి 29వ తేదీ వరకు పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఖాళీగా ఉన్న జిల్లా కమిటీలు, నియోజకవర్గ బాధ్యుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మార్చి 29 తరువాత మే 28వరకు ఏ ఏ కార్యక్రమాలు రూపకల్పన చేసుకొని ప్రజల్లోకి వెళ్లాలో చర్చించి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. యువతరాన్ని ప్రోత్సహించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో పొత్తు ఉండదని బీజేపీ పార్టీయే ప్రకటించిందని అన్నారు. రాష్ట్రంలో పార్టీకి ఉన్న ఓటింగ్ శాతాన్ని చర్చించుకుని, సమయం సందర్భం చూసి పొత్తుల గురించి ఆలోచిద్దామన్నారు. అప్పటి వరకు స్వశక్తితో ఎదగాలని సూచించారు.

ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్ రెడ్డి, నామా నాగేశ్వరరావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, సండ్ర వెంకటవీరయ్య, బక్కని నర్సింహులు, ఇ.పెద్దిరెడ్డి, అరవింద్ కుమార్‌గౌడ బుచ్చిలింగం తదితర నేతలు పాల్గొన్నారు.

టాటా ట్రస్టు సహకారం మరువలేనిది: కేటీఆర్

క్యాన్సర్‌పై చాలా మందికి అవగాహన లేదు: రతన్ టాటా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః వైద్య, ఆరోగ్య రంగంలో తెలంగాణ ప్రభుతవ మరో ముందడుగు వేసింది. కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్ మేనేజ్‌మెంట్ ప్రొగ్రాం కింద టాటా ట్రస్టుతో తెలంగాణ ప్రభుత్వం గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే వైద్య, ఆరోగ్య రంగంలో దేశ వ్యాప్తంగా విశేషంగా కృషిచేస్తున్న టాటా ట్రస్ట్ ఈ ఒప్పందంతో తెలంగాణ రాష్ట్రానికి క్యాన్సర్ మేనేజ్‌మెంట్ రంగంలో సాధ్యమైన సహాయం అందించనుంది. కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, లక్ష్మారెడ్డి, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా సమక్షంలో..ఈ ఒప్పందంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శాంతకుమారి, టాటా సంస్థ ప్రతినిధి సంతకాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి టాటా ట్రస్టు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. క్యాన్సర్ నియంత్రణపై టాటా ట్రస్టుతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు గురువారంనాడు శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఇరువర్గాల ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. టీ హబ్ నుంచి రెండేళ్లలో 200 స్టార్టప్‌లు ప్రారంభించాం. టీ హబ్ అతిపెద్ద ఇన్‌క్యుబేటర్ హబ్‌గా నిలుస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె, కాలేయం మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం జరిగిన మహిళలకు కేసీఆర్ కిట్ అందిస్తున్నాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య 31 నుంచి 50శాతానికి పెరిగింది. ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రసవాల సమయంలో శస్త్రచికిత్సలు తగ్గాయి. హెలికాప్టర్ విడిభాగాలు ఇక్కడ తయారుకావడం గొప్ప విషయం అని కేటీర్ అన్నారు. జంషెడ్‌పూర్ తర్వాత టాటా ప్రధాన కార్యాలయాలు ఇక్కడ ఉన్నాయి అని పేర్కొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలిఃరతన్‌టాటా

తెలంగాణ ప్రభుత్వంతో టాటా గ్రూప్ ఎంవోయూ కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని రతన్ టాటా చెప్పారు.

క్యాన్సర్పై చాలా మందికి అవగాహన లేదని, క్యాన్సర్‌పై పేదలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృాఎషి చేస్తామని రతన్ టాటా చెప్పారు ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడు తూ..కేన్సర్ నివారణపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐకేర్ ప్రోగ్రాం కింద రాష్ట్రంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిమ్స్‌తో పాటు పలు ఆస్పత్రుల్లో కేన్సర్‌కు చికిత్సను అందిస్తున్నామని.. కేన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ కింద 13 జిల్లాల్లో పరీక్షలు జరువుతున్నామని వెల్లడించారు. కేన్సర్ నియంత్రణపై తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని టాటా ట్రస్ట్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. హెల్త్‌కేర్‌లో టాటా గ్రూప్ విశేష సేవలు అందిస్తున్నదన్నారు. కొత్త ఆవిష్కరణలపై టాటా ట్రస్ట్ దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ విధానం చూసి రైతాంగం విస్తుబోతోంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల పట్ల రాష్ట్ర రైతాంగం విస్తుబోతుందని కేంద్ర మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ

- మోడీ సాహసోపేతమైన నిర్ణయాల వల్లే రైతులకు మేలు
- భూసార కార్డులు, కృషి సించాయి, ఫసల్ భీమా పథకాల అమలు
- కేంద్రప్రభుత్వ పథకాల అమలలో టీ సర్కార్ నిర్లక్ష్యం
- సీఎం కేసీఆర్‌కు దత్తన్న బహిరంగ లేఖ

బండారు దత్తాత్రేయ తెలిపారు. ఈ మేరకు గురువారం సీఎం కేసీఆర్‌కు దత్తన్న బహిరంగ లేఖ రాశారు. రంగుల పండుగరోజున నల్లబురద రాజకీయాలకు తెరలేపినందుకు మిమ్మల్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలియక ఆశ్చర్యంతో లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. మీరు ఏ విధమైన రంగుల కల ఆవిష్కరిస్తారోనని రైతు ప్రపంచం ఎదురు చూస్తున్న వేళ, మీకై మీరు మురికి రాజకీయాలకు ఒడిగట్టినందుకు సమస్త ప్రజానీకం విస్తుపోయిందన్నారు. గడిచిన నాలుగేళ్లలో ఒక్కసారైనా ఆదిలాబాద్‌లో అడుగుపెట్టే తీరిక లేకపోయిందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలలో విత్తనాలకు, చాంతాడంత లైన్లలో రైతులు నిలబడి లాఠీ దెబ్బలకు గురై నానా ఇబ్బంది పడ్డారని, కానీ నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం వల్ల వేప పూత, యూరియా, విరివిగా రుణాలు, విత్తనాలు, ఎరువులు సబ్సిడీలతో లభించడం వల్ల రైతుకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులకు భూసార కార్డులు, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, ఫసల్ భీమా యోజన తదితర రైతన్నల శ్రేయా పథకాలలో మీరు చొరవ చూపి తెలంగాణను దేశంలో ముందంజలో నిలబెట్టే బదులు మీ స్వార్థ సంకుచిత రాజకీయాల వల్ల వెనుకంజలో ఉండటం మీ ఘనత కాదా అని ప్రశ్నించారు.

కేంద్రమంత్రులు ఎప్పటికప్పుడు తెలంగాణను ప్రోత్సహిస్తూ..వేల కోట్ల రూపాయల కేంద్ర సహాయం అనుమతులను అందజేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఏదేమైనా మీ స్థాయిని మీరు దిగజార్చుకొని ఉండాల్సింది కాదని, ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ వచ్చే ఎన్నికల పట్ల ఇప్పుడే మీకు ఎంత భయం పట్టుకుందో మీ పదజాలమే తెలియజేస్తుందని తెలిపారు.

ఉద్యోగాల భర్తీకి త్వరలోనే పెద్ద ఎత్తున నోటిఫికేషన్ల జారీ

- గ్రూప్ 1, 2 ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు
- పోలీసు, రెవెన్యూ విభాగాల ఖాళీలపై దృష్టి
- ఏకకాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఖాళీల భర్తీకి సర్కార్ చర్యలు
- ఉద్యోగాలు దక్కని వారికి నిరుద్యోగభృతి అందజేయాలని నిర్ణయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నిరుద్యోగులు కోరుకుంటున్నట్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం త్వరలోనే భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈమేరకు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల నియామక ప్రక్రియ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ద్వారా నోటిఫికేషన్లు జారీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. గ్రూప్ -1, గ్రూప్ 2 ల నోటిఫికేషన్లు త్వరలోనే జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. గ్రూప్ 1, 2ల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని టీఎస్‌పీఎస్సీ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వం మార్గనిర్దేశం చేసినట్లు సమాచారం. పోలీస్ శాఖలో 14,700, వీ ఆర్ ఓ 700, గ్రూప్ -4 లో 1500 , పంచాయితీ సెక్రటరీ లు 2200, గ్రూప్ 1 లో 193, గ్రూప్ 2 లో 750, గ్రూప్ 3 లో 975 ఖాళీలను గుర్తించిన టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వ ఆదేశాలందగానే నోటిఫికేషన్లు విడుదలకు చేయనున్నట్లు తెలుస్తోంది. గత నాలుగేళ్లుగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎప్పటికప్పుడూ చేపడుతూనే ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం, ఈసారి ఏకకాలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగులను ఆకట్టుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వైపు నిరుద్యోగ భృతి అందజేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తూనే, మరోవైపు భారీగా ఎత్తున ఉద్యోగా భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్ళు, నిధులు,నియమాకాల్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి, యువత అగ్రభాగన నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటి కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని సరిచేసేందుకు సాగునీటి ప్రాజెక్టులను నిర్మాణాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించిన సర్కార్, నిధుల పంపిణీలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ అందర్ని మెప్పును పొందింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల భర్తీలోనే ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, విపక్షాలు చేస్తున్న విమర్శలకు పొంతన లేకుండా పోతుంది. రానున్న సాధారణ ఎన్నికల నాటికి విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు భారీ ఎత్తున ప్రభుత్వ ఉద్యోగ నియమాకాలను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సూచనల మేరకు ఇప్పటికే వివిధ శాఖల్లోని ఖాళీపోస్టుల వివరాలను గుర్తించి ఆయా శాఖలు నియమాక నిమిత్తం ఆర్థికశాఖకు నివేదించాయి. ఆర్థికశాఖ నుంచి అనుమతి లభించడం, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే, టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉద్యోగం దక్కని నిరుద్యోగులకు భృతి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పథకరచన చేస్తున్నారు. మార్చి 12 నుంచి ప్రారంభం కానున్నా బడ్జెట్ సమావేశాల సందర్భంలో నిరుగ్యోగులకు భృతిపై ఆయన ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయని టీఆర్ఎస్ వర్గాలు చెబుతన్నాయి.

పులివెందుల అభివృద్ధిపై చర్చ

వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రతి సవాల్



కడప, మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పులివెందుల లో జరిగిన అభివృద్ధిని నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. ఎప్పుడు ఏ సెంటర్‌లో చర్చకు రావాలో చెప్పాలని ఆయన సూచించారు. చేసింది చెప్పే దమ్ము తమకు ఉందని ఆయన అన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి గురువారమిక్కడ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తున్న టీడీపీ ప్రభుత్వం సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు వైఎస్ఆర్ చలవేనని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో 80 శాతం పనులను వైఎస్ఆరే పూర్తి చేశారని గుర్తు చేశారు. మిగతా 20 శాతం పనులను కూడా చంద్రబాబు చేయలేకపోయారని వైఎస్ అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ పూర్తి చేసిన పనులకు టీడీపీ సర్కార్ గేట్లు ఎత్తి అదంతా తమ క్రెడిటే అని చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. అందుకే టీడీపీ నేతల సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, బహిరంగ చర్చకు సెంటర్ టీడీపీ నేతలు డిసైడ్ చేస్తే తాను రావడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

ఏపీ ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

పార్థసారథి, మల్లాది విష్ణు




విజయవాడ, మేజర్‌న్యూస్: ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్థసారధి, మల్లాది విష్ణులు మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన కోసం వైసీపీ మొదటినుంచీ పోరాడుతోందన్నారు. వైసీపీ నేతలు పార్థసారధి, మల్లాది విష్ణులు గురువారం ఇక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక హోదా అంశాన్ని చంద్రబాబు నీరుగార్చారు. నాలుగేళ్ల నుంచి ప్రత్యేక హోదా సంజీవని కాదు అన్నారు. సదస్సులు నిర్వహించి ఏపీకి హోదా అక్కర్లేదనే విషయాన్ని పరోక్షంగా చెప్పడానికి సీఎం చంద్రబాబు విఫలయత్నాలు చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి జరిగే మేలును అనేక పోరాటాల ద్వారా వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల అమల్లో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు.

ప్రత్యేక హోదా కోసం జననేత వైఎస్ జగన్ ఆధ్వర్యంలో చివరివరకూ పోరాడుతామని వైసీపీ నేతలు పార్థసారధి, మల్లాది విష్ణు అన్నారు.


కంది రైతులకు న్యాయం చేస్తాం

మంత్రి జోగు రామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: కంది రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, కంది కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్‌కు జోగు రామన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదిలాబాద్‌కు రూ.2.52 కోట్లు, పెన్‌గంగా ఆయకట్ట స్థిరీకరణకు రూ.352 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌కు వెయ్యి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కొరాటా గ్రామస్తులకు 250 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మిస్తామని మంత్రి తెలిపారు. రిమ్స్ కాలేజీని అటానమస్ చేసేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు.

బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా జగన్మోహన్‌శర్మ



హైదరాబాద్,సూర్యప్రధాన ప్రతినిధి: తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి కొత్తగా రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కరీంనగర్ లో ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశం లో అధ్యక్షులుగా వెన్నం పల్లి జగన్మోహన్ శర్మ, ప్రధాన కార్య దర్శిగా గాడిచర్ల నాగేశ్వరరావు సిద్ధాంతి, కోశాధికారి సముద్రాల విజయ సారధి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తెలంగాణ జిల్లాల (10 జిల్లాల) కమిటీల కూర్పులో భాగంగా ఇటీవల గ్రేటర్ హైదరాబాద్, పాత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా తులసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కరణం నారాయణ కోశాధికారిగా శివలెంక అంబా ప్రసాద్ లను నియమిస్తూ , అదే విధంగ తెలంగాణ రాష్ట్రం లోని పాత పది జిల్లాలను మూడు రీజినల్ మరియు ఐదు జోన్లు గ విభజించారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి, మెదక్‌జిల్లాతో పాటు హైదరాబాద్‌జిల్లాను కలుపుతూ హైదరాబాద్ రీజియన్‌కు వక్కలంక శ్రీనివాస రావు, నల్గొండ, ఖమ్మం మరియు వరంగల్ జిల్లాలను కలుపుతూ ఖమ్మం రీజియన్ కు పలివెల్లా సాంబశివరావు , ఆదిలాబాద్, నిజామాబాదు మరియు కరీంనగర్ జిల్లాల ను కలుపుతూ ఏర్పడిన ఆదిలాబాద్ రీజియన్ కు సిరిసిల్ల శ్రీనివాస్ లను రీజినల్ కార్యదర్శులుగా నియమించటం జరిగినది.

ఆర్థిక సంఘం బూచి చూపి తప్పించుకొంటున్నారు

బాబుపై వైసీపీ ఎంపీ వై.వీ.సుబ్బారెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆర్థిక సంఘం బూచి చూపి ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో సీఎం చంద్రబాబు తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ ఎంపీ వై.వీ.సుబ్బారెడ్డి విమర్శించారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే వెంకట్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు, ఇంఛార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇవ్వొద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పలేదని, తన లేఖకు ఆర్థిక సంఘం చైర్మన్ స్వయంగా సమాధానం ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హోదాతో ఆర్థిక సంఘానికి సంబంధం లేదని, అది కేంద్రం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని చెప్పారని, చంద్రబాబు అదే ఆర్థిక సంఘాన్ని బూచిగా చూపి తప్పించుకుంటున్నారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చే అవకాశం లేదని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఇప్పటికే ఉన్న రాష్ట్రాలకు కేంద్రం హోదాను పొడిగించిందని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కేసుల భయంతోనే చంద్రబాబు హోదాపై ముఖం చాటేశారని, హోదాతో పాటు విభజన హామీల అమలుకు వైసీపీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తామని, 21న కేంద్రంపై అవిశ్వాసం పెడతామని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అప్పటికీ దిగిరాకుంటే ఏప్రిల్ 6న ఎంపీలం రాజీనామా చేస్తామని ఆయన అన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ఈ కేసులో సుదీర్ఘ కాలంగా సాగుతున్న క్రిమినల్ దర్యాప్తును ఒక కార్తీ చిదంబరం అరెస్టు ముందుకు తీసుకువెళుతుందా లేదా అన్నది వేచి చూడవలసి ఉంటుంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తొమ్మిది మాసాల అనంతరం సిబిఐ ఈ అరెస్టు జరిపింది. ఇప్పుడు కార్తీ రిమాండ్‌ను కోరవల సిన అవసరం ఎందుకు వచ్చింది అనే ప్రశ్నను అది లేవనెత్తుతోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)కి సంబంధించిన చట్టపరమైన సమస్యల నుంచి బయట పడవేసేందుకు మీడియా సంస్థ ప్రమోటర్లతో కార్తీ కుట్ర పన్నారని సిబిఐ 2017 మేలో ఎఫ్ఐఆర్‌లో ఆరోపించింది.

తమపై చర్యను తప్పించు కునేందుకు ఇంక్స్ మీడి యా ‘అప్పటి ఆర్థిక శాఖ మంత్రితో కార్తీకి గల బంధుత్వం కారణంగా ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఎఫ్ఐపిబి విభాగంలో ఉన్నతాధికారులపై’ పలుకుబడి ఉపయోగించేం దుకు ఆయనను రంగంలో కి దింపిందని ఎఫ్ఐఆర్ ఆరోపిస్తోంది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం ఎఫ్‌డిఐ నిబంధనల ఉల్లంఘనకు ప్రధానంగా పాల్పడింది సంబంధిత కంపెనీలు – ఇంక్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఇంక్స్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ అని తెలుస్తోంది. ఇంక్స్ మీడియాకు రూ. 4.62 కోట్ల మేరకు నిధుల సరఫరాకు ఎఫ్ఐపిబి అనుమతి ఇచ్చింది.”

కార్తీ కేసు సత్ఫలితాన్ని ఇచ్చేనా?

ఇంక్స్ మీడియా మనీ లాండరింగ్ కుంభకోణంపై దర్యాప్తును ప్రభావితం చేసేందుకు రూ. 10 లక్షల మేరకు ముడుపులు అందుకున్నారనే ఆరోపణపై కార్తీ చిదంబరాన్ని అరెస్టు చేయడం కేంద్ర నేర దర్యాప్తు సంస్థ (సిబిఐ)పై బాధ్యతను మరింత పెంచుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డ్ (ఎఫ్ఐపిబి) అనుమతించిన స్థాయి కన్నా అధికంగా నిధులను ఇంక్స్ మీడియా సంస్థ దేశంలోకి తెచ్చినట్లు భావిస్తు న్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి చిదంబరం తనయుడైన కార్తీ చిదంబరాన్ని అరెస్టు చేయడంతో ఈ కేసును సిబిఐ సరైన రీతిలోనే ముందుకు సాగి సకారాత్మక తీర్పును సాధిస్తుందని విశ్లేషకులు ఆశిస్తున్నారు. ఈ కేసులో సిబిఐ తన హోమ్‌వర్క్ చేసి ఉంటుందని వారు భావిస్తున్నారు. ఎందుకంటే ఇతర అవినీతి కేసులు పెక్కింటిలో సిబిఐ బొక్కబోర్లా పడింది కదా!

ఈ సందర్భంగా వెంటనే దృష్టిలోకి వచ్చేది 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం కేసు. కేసులో తాము అరెస్టు చేసిన నిందితులను దోషులుగా న్యాయస్థానం లో నిరూపించలేకపోవడంతో సిబిఐ పేరు ప్రతిష్ఠలు బాగా దెబ్బ తిన్నాయి. 2జి కేసును విచారించిన న్యాయమూర్తి సిబిఐ లోపభూయిష్ట దర్యాప్తును తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. విజయ మాల్యాను ఇంగ్లండ్ మనకు అప్పగించేలా చేయడంలో కూడా సిబిఐ విఫలమైంది. ఇప్పుడు కార్తీ చిదంబరం కేసుకు కూడా అదే గతి పట్టిన పక్షంలో సిబిఐ తల ఎత్తుకు తిరగలేని పరిస్థితి ఎదురవుతుంది.

ఈ కేసులో సుదీర్ఘ కాలంగా సాగుతున్న క్రిమినల్ దర్యాప్తును ఒక కార్తీ చిదంబరం అరెస్టు ముందుకు తీసుకువెళుతుందా లేదా అన్నది వేచి చూడవలసి ఉంటుంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తొమ్మిది మాసాల అనంతరం సిబిఐ ఈ అరెస్టు జరిపింది. ఇప్పుడు కార్తీ రిమాండ్‌ను కోరవల సిన అవసరం ఎందుకు వచ్చింది అనే ప్రశ్నను అది లేవనెత్తుతోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)కి సంబంధించిన చట్టపరమైన సమస్యల నుంచి బయట పడవేసేందుకు మీడియా సంస్థ ప్రమోటర్లతో కార్తీ కుట్ర పన్నారని సిబిఐ 2017 మేలో ఎఫ్ఐఆర్‌లో ఆరోపించింది. తమపై చర్యను తప్పించు కునేందుకు ఇంక్స్ మీడి యా ‘అప్పటి ఆర్థిక శాఖ మంత్రితో కార్తీకి గల బంధుత్వం కారణంగా ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఎఫ్ఐపిబి విభాగంలో ఉన్నతాధికారులపై’ పలుకుబడి ఉపయోగించేం దుకు ఆయనను రంగంలో కి దింపిందని ఎఫ్ఐఆర్ ఆరోపిస్తోంది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం ఎఫ్‌డిఐ నిబంధనల ఉల్లంఘనకు ప్రధానంగా పాల్పడింది సంబంధిత కంపెనీలు – ఇంక్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఇంక్స్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ అని తెలుస్తోంది. ఇంక్స్ మీడియాకు రూ. 4.62 కోట్ల మేరకు నిధుల సరఫరాకు ఎఫ్ఐపిబి అనుమతి ఇచ్చింది. అయితే, ఆ సంస్థ మరొక కంపెనీ ఇంక్స్ న్యూస్‌లో పెట్టుబడి పెట్టింది. ఇంక్స్ న్యూస్ మదుపరులకు తక్కువ రేటుకు వాటాలు కేటాయించడం ద్వారా రూ. 300 కోట్లు అందుకుంది. అటువంటి పెట్టుబడికి ప్రత్యేకంగా అనుమతి అవసరమని ఎఫ్ఐపిబి వాదిస్తోంది.

కార్తీతో సంబంధం ఉన్న ఒక సంస్థ ‘ఎఫ్ఐపిబి నోటిఫికేషన్, వివరణ దిశగా మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ చార్జీలు’గా రూ. 10 లక్షలు అందుకున్నదని, ఆయనకు ప్రయోజనాలు ఉన్నట్లుగా భావిస్తున్న ఇతర సంస్థలు మీడియా సమాచారం అందజేయడం, కన్సల్టెన్సీ పేరిట రూ. 3.50 కోట్ల మేరకు ఇంక్స్ మీడియాకు బిల్లు వేశారని కూడా ఎఫ్ఐఆర్ ఆరోపించింది. ఇంక్స్ మీడియా నుంచి ఒక మిలియన్ డాలర్లను కార్తీ స్వీకరించారన్న కొత్త ఆరోపణలను ఆయన రిమాండ్‌ను సాధించేందుకు సిబిఐ ఉపయోగించింది. కార్తీని సిబిఐ గురువారం న్యూఢిల్లీ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆయనను ఈ నెల 6 వరకు సిబిఐ కస్టడీకి రిమాండ్ చేశారు. తన అరెస్టును రాజకీయ కక్షతో కూడినదిగా కార్తీ సహజంగానే ఆరోపించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)లో భారీ కుంభకోణం వెలుగు చూసిన సమయంలోనే కార్తీ చిదంబరాన్ని అరెస్టు చేయడంపై కాంగ్రెస్ ప్రశ్నలను లేవనెత్తడం గమనార్హం. పిఎన్‌బిలో రూ. 12700 కోట్ల మేరకు కుంభకోణం జరిగినట్లు తెలియవచ్చింది. కార్తీ చిదంబరం కేసులో చట్టం పని తాను చేసుకుపోవాలి. అదే సమయంలో పిఎన్‌బి కుంభకోణం కేసులో నిందితులుగా పేర్కొంటున్న నీరవ్ మోడీ, మేహుల్ చోక్సీలను తీసుకువచ్చి ప్రాసిక్యూషన్ ఎదుర్కొనేలా చేయడానికి శాయశక్తులా సిబిఐ కృషి చేయాలి. ఆ పని చేయలేని పక్షంలో ప్రభుత్వం కనీసం నిందితులకు విదేశాలలో గల ఆస్తులను స్తంభింపచేసేందుకు, అటువంటి ఆస్తులలో నుంచి బ్యాంకుకు సదరు మొత్తాలను జమ చేయించేందుకు ప్రయత్నించాలి.

అయితే, భారతీయ దర్యాప్తు సంస్థల పూర్వపు రికార్డు, వాటి పరిమిత శక్తిని పరిగణనలోకి తీసుకున్నట్లయితే, నిందితుల విదేశీ ఆస్తులు స్తంభింపచేయడం, బ్యాంకు మోసపోయిన నిధులను తిరిగి భర్తీ చేయించడం అత్యాశే అవుతుందనుకోవచ్చు.

ప్రభుత్వ రంగ బ్యాంకు (పిఎస్‌బి)ల మూలాలు పటిష్ఠంగా ఉన్నాయా అన్నదే ప్రశ్న. ఉదాహరణకు, తమ కోర్ బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌తో పెద్ద ఎత్తున విదేశాలలో లావాదేవీల కోసం వినియోగిస్తున్న తమ స్విఫ్ట్ వ్యవస్థను ప్రభుత్వ రంగ బ్యాంకులు సరైన స్థాయిలోఉంచుకోలేకపోతున్నప్పుడు ప్రజా ధనానికి సమర్థమైన సంరక్షక సంస్థలుగా అవి మనుగడ సాగించగలవా? ప్రైవేట్ రంగం బ్యాంకులలో కన్నా ప్రభుత్వ రంగ బ్యాంకులలో నిరర్థక ఆస్తుల దామాషా అత్యధికంగా ఉన్నాయన్నది విదితమే. నిజానికి లాభాలు ఆర్జించేందుకు పిఎస్‌బిలకు ఎటువంటి ప్రోత్సాహకాలూ లేకపోవడం ఇందుకు కారణం. బ్యాంకులు విఫలమైనప్పుడు ప్రభుత్వంపైన, పన్ను చెల్లింపుదారుల సొమ్ముపైన పిఎస్‌బిలు అధికంగా ఆధారపడుతున్నాయి.

అందువల్ల, పిఎస్‌బిలను ప్రైవేట్‌పరం చేసే ప్రక్రియకు ప్రభుత్వం నాంది పలికేందుకు ఇదే సమయం.

పని తీరు మరీ అధ్వానంగా ఉన్న పిఎస్‌బిల నుంచి ప్రభుత్వం ఈ పని ప్రారంభించాలి. ఇటువంటి వంచనలకు అదే సాధ్యమైన అత్యుత్తమ విరుగుడు అవుతుంది.

ఎపిలో బలపడేందుకు హస్తం కొత్త ఎత్తుగడ?

ఎం. రామ్‌గోపాల్, హైదరాబాద్

- టిడిపి, బిజెపిలను రద్దు చేయాలన్న రఘువీరా
- ఎన్నికల సంఘాన్ని ఆశ్రయిస్తామంటూ ప్రకటనలు
- విభజన హామీలు అమలు చేయకపోవటమే కారణం
- విభజన సవరణకు ఎపి ఎంపీలు బిల్లు పెడితే మద్దతు
- కాంగ్రెస్ ఆ పని చేయకపోవటంపై అనుమానాలు



తన రాజకీయ అవకాశాలకోసం ఆంధ్రప్రదేశ్‌ని అడ్డగోలుగా విభజించిన పాపానికి కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా కనిపించకుండా పోయింది. విభజన జరిగిన తెలంగాణ ప్రాంతంలో కొంత మేర విభజన ఫలాలు అందు కున్నా ఆ పార్టీ నేతలు కొందరైనా గెలించి సత్తా చూపారు. అయితే విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు అంతరించిపోయేదిశకు చేరు కుంది. తాజాగా జరగుతున్న పరిణామాలు చూస్తుంటే ఎక్కడా తిరిగి బతికి బట్టకడుతుందనే ఆశలు ఆ పార్టీ నేతలలో కూడా కనిపించడం లేదు. అందుకే పిసిసి అధ్యక్షుడుగా ఉన్న నేతలు సైతం జైబోలో జగన్‌కి అంటూ జంప్ చేసేయగా.. కాంగ్రెస్ నా రక్తంలో ఉంది, 65 పేపర్ కంపెనీలు సృష్టించిన వ్యక్తి తో నే కలవటమా? అని బీరాలు పోయిన మాజీ మంత్రి ధర్మాన సైతం ముప్పన్నెల పార్టీని వదిలి జగన్ పంచకు చేరిపోయారు. ఇలా దాదాపు రాష్ట్రం లోని కాంగ్రెస్ నేతలంతా జగన్ పార్టీలో చేరేందుకు సై అనగా మరికొందరు అటు అధికార పార్టీలోనో, బిజెపిలోనో చేరిపోయారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు పార్టీలు మాత్రమే నిస్సందేహంగా మనుగడ సాగిస్తున్నాయి. వీటికి అసెంబ్లీలోనూ ప్రాతినిధ్యాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తాము మళ్లీ మనుగడ సాగించాలంటే ఎలా? అన్నది కాంగ్రెస్ పార్టీ మల్లగుల్లాలు పడుతున్న తరుణంలో ఆ పార్టీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి గారికి ఓ చిత్రమైన ఆలోచన వచ్చింది. అదీ ఇటీవల రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసే హక్కు తమకు ఉండాలని ఎన్నికల కమిషన్ ఒక అఫిడవిట్‌ను సుప్రీంకోర్టులో ఈసీ దాఖలు చేసిన విషయాన్ని ఆధారంగా చేసుకుని తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు గనుక ఆ రెండు పార్టీలను తక్షణం రద్దు చేసేయాల న్న ప్రధాన డిమాండ్ వినిపించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలనే డిమాండ్‌తో ఏపీసీసీ ఆధ్వర్యంలో రఘువీరారెడ్డి ఈ మధ్య విజయవాడలో కాగడాల ప్రదర్శన నిర్వ హించారు. అసలు హోదా, విభజన హామీల విషయంపై చిత్తశుద్ధిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, రఘువీరా రెడ్డి ఉన్నారని అనుకున్నా. హోదా డిమాండ్‌పై పార్ల మెంటు సమావేశాల్లో ఉన్నప్పటికి. ఢిల్లీలోని తమ అధిష్టానం ద్వారా, తమ పార్టీ అధ్యక్షుడు రాహుల్ ద్వారా.. గట్టి ప్రయత్నం చేయించవచ్చు. తెలుగు రాష్ట్రాల ఎంపిలు నిరసనలు తెలిపేటప్పుడు వారికి మద్దతుగా కాంగ్రెస్ అధ్యక్షు రాలు సోనియా గాంధీ కొన్ని సూచనలు చేయటం పార్లమెంటు సమావేశాలు వీక్షించిన వారికి కనిపించింది. కానీ ఈ విషయంలో సొంత పార్టీ వారిని రంగం లోకి దింపేందుకు ఎందుకో వెనక్కి తగ్గుతున్నట్లు కనిపిస్తోందన్న విమర్శలు పెరుగుతున్నా, పిసిసి ఛీఫ్ రఘువీరారెడ్డి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, అధిష్టాన పెద్దలను పార్లమెంటులో పోరాటానికి ఒప్పించలేక, ఏదో తమ పార్టీ ఉనికి చాటుకోవడానికి ఇక్కడ రాష్ట్రంలో ప్రదర్శనలు చేయటమంటే పసలేని కార్యక్రమాలు నిర్వహిరచడమేనని విమర్శ ఉంది.

విజయవాడ ప్రదర్శన సందర్భంగా రెండు పార్టీలను రద్దు చేయాలంటూ ఆయన ఎన్నికల సంఘానికి లేఖ రాస్తానని వెల్లడించారు. అంటే రాష్ట్రంలో తమకు కావాల్సిన వైఎస్సార్ కాంగ్రెస్ ఒక్కటే మిగులుతుంది. ఎన్నికలంటూ వస్తే ఆ పార్టీ కిట్టని వాళ్లు ఓట్లేయడానికి ఇతర పార్టీలు రంగంలో ఉండవు కనుక తాము నాలుగు ఓట్లు సంపాదించుకోవచ్చున్న ఆశ పడుతున్నట్లుందని వ్యంగ్య కథనాలు సామాజిక మీడియాలో కనిపిస్తోంది.

ఏపిలో నిలదొక్కుకునేందుకు ఢిల్లీ నుంచి వస్తున్న దూతలు ఏపీ గడ్డ మీద అడుగుపెట్టాక ఏవో నాలుగు ఏపీ అనుకూల మాటలు చెప్పి వెళ్లిపోవడమే తప్ప. వాస్తవ పరిస్థితిని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు కనిపించడం లేదన్నది సామాన్య ప్రజలలోనూ గూడుకట్టుకుని ఉన్న అంశం. ఏపీ అనుకూల వైఖరికి తాము కట్టుబడ్డట్లు పదే పదే ప్రకటించుకోవటం తప్ప అధికారికంగా రాహుల్ లేదా సోనియా, లేదా నేను చెప్పిన మాటకు విలువ ఉందా లేదా అని మాజీ ప్రధానిగా మన్మోహన్ తో పార్లమెంట్‌లో నిలదీయలేక పోవటానికి కారణమేంటో ఆ పార్టీ నేతలకే తెలియాలి.

నిజానికి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకునే హక్కు ప్రస్తుతం తమకు లేదని, తమకు ఆ హక్కు కల్పిస్తూ చట్టంలో మార్పులు తీసుకురావాలని ఎన్నికల కమిషన్ అఫిడవిట్‌లో సుప్రీంని కోరింది. ఇందుకోసం చట్టాన్ని మార్చాల్సిందిగా గత 20 ఏళ్లుగా ప్రభుత్వాలను తాము కోరుతూనే ఉన్న విషయాన్ని గుర్తు చేసింది. ఇంతవరకూ ఆదిశగా ప్రభుత్వాలు ఎలాంటి ముందడుగు వేయలేదని సుప్రీంకు నివేదించింది. ఏదైనా నేరంలో దోషిగా తేలిన వ్యక్తిని పార్టీ పదవుల్లో ఉంచరాదని, అలాంటి వ్యక్తిని పార్టీ ఆఫీస్ బేరర్‌గా నియమిస్తే, ఆ పార్టీ రిజిస్ట్రేషన్‌ను తక్షణం రద్దు చేయాలని అశ్విని ఉపాధ్యాయ్ అనే సామాజిక ఉద్యమకారుడు తన పిల్‌లో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరగా, దోషిగా తేలిన వ్యక్తి ఏదైనా పార్టీలో ఉండ టం, లేక పోవటంపై లేకుంటే సొంతగా పార్టీ పెట్టే విషయాన్ని తాము పరిశీలించలేమని పేర్కొంది సుప్రీంకోర్టు. ఈ కేసు విషయంలోనే ఈసీ తమ సమాధానాన్ని కోర్టుకు సమర్పించగా, అయితే రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు చేసే హక్కు ఉండాలంటున్న ఈసీ విజ్ఞప్తిని పరిశీలించగలమని పేర్కొంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం తన వివరణను ఇంకా సమ ర్పించాల్సి ఉంది. ఈ క్రమంలో హామీలు నెరవేర్చలేదనిఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినంత మాత్రాన పార్టీల గుర్తింపు రద్దయిపోదు. ఏ పార్టీ గుర్తిం పును, జ్ఞాప కాల్ని కూడా రద్దు చేసేయాలో ప్రజలు నిర్ణయిస్తారు. ఆ సంగతి పిసిసి అధ్య క్షుడిగా ఉన్న రఘువీరాకు స్వానుభవంలో చక్కగా తెలుసన్నది జనాభి ప్రాయం గమనించాలి.

దీనికి తోడు విభజన చట్టంలోని అంశాల అమలుపై నిర్దిష్టంగా లేని మోడీ సర్కారు వైఖరితో ఏపీ రెండు రకాలుగా కుదేలవుతున్న తరుణంలో ఈ రాష్ట్రం నుంచి పదవులు అనుభవించిన జైరాం రమేశ్ విభజన గాయాలపై కారం రాయడానికి ప్రయత్నిస్తున్నాన్నారు. రాష్ట్ర విభజన చట్టంనికృష్టంగా, బిజెపి నేత లకు కూడా హాస్యాస్పదంగా తయారు కావడానికి ప్రధాన కారకుల్లో ప్రధాన కారకుడు జైరాం రమేశ్ సలహాలు చెబుతుండడం చూస్తుంటే తాము అశాస్త్రీయ విధానాలతోనే విడదీసామన్న భావనని రేకెత్తిస్తున్నారు. 11రాష్ట్రాలకు ప్రత్యేకహోదా ఇచ్చినప్పుడు ఏపీకి ఎందుకివ్వరు? అంటూ అమాకత్వం ప్రద ర్శించడం చూస్తుంటే కాంగ్రెస్ మరో నాటకంకి తెరలేపిందన్న భావన కలుగు తోంది. రాజ్యసభలో ప్రధాని హామీని చట్టంలో పొందుపరచకుండా, హడావిడి గా ప్రకటనలకే పరిమితం చేసి రాష్ట్రాన్ని విభజించారన్న విపక్షాల వాదనకు బలం చేకూరుస్తున్నప్పుడు రఘువీరా ఎంత ప్రయత్నిస్తే ఏం లాభం. కాంగ్రెస్ పార్టీ మళ్లీ నిలదొక్కుకునేందుకు.

రాష్ట్రంలోని పార్టీలు విభజన చట్టంలోని సవరణలకు ప్రతిపాదిస్తే తాము మద్దతు ఇస్తామని చెపుతున్న కాంగ్రెస్ పార్టీ తామిచ్చిన హామీలనే అమలు చేసేం దుకు కేంద్రం ఎందుకు వెనక్కి తగ్గుతోందో తెలియకనా? తెలుగుదేశం, వైసిపి ల మీద నిందలేసే బదులు రాష్ట్రంపై తమ పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో నిరూ పించుకునే ప్రమత్నం ఎందుకు చేయరు. గత ప్రభుత్వపు ప్రధాని రాజ్య సభలో చేసిన అధికారిక ప్రకటనను చట్టంలో పొందుపరిచేలా.. ఆ చట్టాన్ని మార్చాలని కాంగ్రెస్ పార్టీనే సభలో బిల్లు ప్రతిపాదించేందుకు ప్రయత్ని స్తామని గానీ, ఎందుకు చెప్పరో ఆ పార్టీ అధిష్టానాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలే నిలదీయాలి. లేని పరిస్థితిలో కేవలం రాజకీయంగా లబ్ది పొందాలని ఏపీ ప్రజలను రెచ్చ గొట్టేందుకు ప్రస్తుతం ఉన్న పార్టీల మీద విషం చిమ్మే ప్రయత్నం కాంగ్రెస్ నుం చే జరుగుతోందన్న భావన వాస్తవం అనుకునే ఆస్కారం ఉంది.

ఏపీ ప్రజలు చాలా సహృదయంతో ఆలోచించే వారు అంతకు మించిన సహన శీలురు అందుకే తమ రాష్ట్రం నుంచి పెద్దల సభకు పంపిన వ్యక్తి ఇంత ద్రోహం చేసి కూడా రాష్ట్రంలో తిరగగలుగుతున్నాడని తెలిసినా హుందాగా వ్యవహరిస్తున్నారని అటు రఘువీరునికి తెలియకనా. ఇప్పటికైనా విభజన చట్టంలోని హామీలు ఖచ్చితంగా అమలయ్యేలా సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీయే పెట్టేలా పార్టీ అధ్యక్షుడు రాహుల్‌ని ఒప్పించేందుకు పిసిసి అధ్యక్షుడు రఘువీరా ఎంత వరకు సఫలుడవుతారో చూడాలి.

చరిత్రలో ఈరోజు

మార్చి 2

1935: దుద్దిళ్ల శ్రీపాదరావు, ప్రముఖ శాసనసభ్యుడు, శాసనసభ స్పీకరు, జననం.
1962: యాకూబ్, ప్రముఖ కవి, జననం.
1977: ఆండ్రూ స్ట్రాస్, ఇంగ్లిష్ క్రికెటర్. ఇంగ్లండ్ క్రికెట్ జట్టుకు నాయకుడు. ఎడమచేతి వాటం ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ జననం.
1938: వడ్డాది సుబ్బారాయుడు, తొలి తెలుగు నాటకకర్త మరణం.
1949: సరోజిని నాయుడు, భారత కోకిల మరణం.
1990: మసూమా బేగం, సుప్రసిద్ధ సంఘ సేవకురాలు, మరణం.
2015: పరుచూరి హనుమంతరావు, ప్రగతి ప్రింటర్స్ స్థాపకుడు మరణం.

సరోజినీ నాయుడు

సరోజినీ నాయుడు ఫిబ్రవరి 13, 1879న జన్మించి, మార్చి 2, 1949న మరణించారు. భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు కవయిత్రి. ఆమె 1925 డిసెంబరులో కాన్పూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకి తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారత దేశవు తొలి మహిళాగవర్నరు కూడా. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఈమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఈమెపై అభిమానంతో హైదరాబాదులో ఒక వీధికి సరోజినీదేవి రోడ్డు’ అని నామకరణం చేసారు. సరోజినీ కంటి ఆసుపత్రిని కూడా స్థాపించారు. ఈవిడగారి విలువైన వస్తువులు ఇప్పటికీ సాలార్‌జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాలలోనూ భద్రంగా ఉన్నాయి.

డి. శ్రీపాదరావు



డి. శ్రీపాదరావు మార్చి 2, 1935న జన్మించి, ఏప్రిల్ 13, 1999న మరణించారు. ఆయన ప్రముఖ శాసనసభ్యుడు మరియు శాసనసభ స్పీకరు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎంబి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎఎల్ఏగా పోటి చేసే అవకాశం లభించింది. శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్‌గా అన్ని పార్టీల మద్ధతుతో పదవి నదిష్టించారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. తుదకు నక్సల్స్ దాడిలో మరణించాడు.

పరుచూరి హనుమంతరావు



కృష్ణా జిల్లాలో 1921 జనవరి 24న జన్మించి, 2015 మార్చి2న మరణించాడు. 1962లో హైదరాబాద్‌లో ప్రగతి ప్రెస్ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దానిని అత్యుత్తమ, అత్యాధునిక ముద్రణాలయంగా తీర్చిదిద్ది పురస్కారాలు అందుకున్నారు. ముడిఫిల్ము కొరత సినిమా పరిశ్రమను సంక్షుభితం చేసిన దశలో ఆయన దృష్టి ముద్రణా రంగం వైపు మర లింది. ఆరు వేల పెట్టుబడితో పాత యంత్రాలతో అచ్చుపని మొద లెట్టారు. ఒక సెకండ్ హాండ్ ఆఫ్‌సెట్ యంత్రం కొన్నారు. హనుమంతరావు కుమారులు నరేంద్ర మహేంద్ర ప్రగతి సంస్థను సాంకేతికంగా అభివృద్ధి పరిచారు. 1979లో వారు దక్షిణ భారత దేశం లోనే తొలిసారి ఫోటో కంపోజింగు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈయనకు ఇద్దరు కుమారులు. మనుమళ్ళు హర్ష, హేమంత్‌లు కూడా ఈ బృందంలో భాగస్వాములయ్యారు. అయిదు రంగుల ఆఫ్‌సెట్ ముద్రణా యంత్రం కంప్యూటర్ కంట్రోల్స్‌తో సహా దేశంలోనే తొలిసారిగా 1988లో ఇక్కడే ప్రవేశించింది. 1996లో స్పాట్ యువి కోటింగ్స్ కూడా అలాగే ప్రథమ పర్యాయం మొదలైంది. ప్రగతి ప్రింటర్స్‌కు మూడుసార్లు సార్లు గోల్డెన్ ఎలిఫెంట్ పురస్కారం లభించింది.

ఉప ఫలితాలు వ్యతిరేకం కమలనాథులలో కలవరం

డా. ఎం సత్యవతి, రిటైర్డు టీచర్
విజయనగరం

దేశంలో రాజకీయ పరిస్థితి మారుతున్నట్లు కనిపిస్తోంది. విజయ గర్వాలతో విర్రవీగుతున్న భారతీయ జనతా పార్టీకి అతి పెద్ద ఝలక్‌లు వరుసగా తగులుతున్నాయి. ఆ పార్టీ పాలిత రాష్ట్రాలల్లో కాంగ్రెస్ గాలి వీయటం మొదలు కావటం విశేషం. గత నెలలో బిజెపి ప్రభుత్వం ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలో వెల్లడైన అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయబావుటా ఎగుర వేసింది. అలాగే, పంజాబ్‌లోని లూథియానా మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావించిన కూడా బిజెపి– అకాలీ కూటమికి నిస్సత్తువ మిగిలిస్తూ, కాంగ్రెస్ స్వీప్ చేయటంతో కమల నాథులు కలవరపడుతున్నారు. దీనికి తోడు తాజాగా తాజాగా మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఉప సమరంలోనూ హస్తం గాలి వీచింది. ముంగౌలి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బ్రిజేంద్ర సింగ్ యాదవ్ తన సమీప బీజేపీ ప్రత్యర్థి భాయ్ సాహెబ్‌పై 2,124 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడం భారతీయ జనతా పార్టీకి కాంగ్రెస్ పార్టీ తేరుకోలేని షాకిచ్చిందనే చెప్పాలి. మరోవైపు దక్షిణాదిన పాగా వేయాలని కసరత్తులు చేస్తున్న బిజెపి అధిష్టానాన్ని కాంగ్రెస నుంచి వచ్చిన కొందరు పెద్దలు తప్పుదోవ పట్టించడం ఇప్పుడు ప్రాణ సంకటంగా మారింది. కేడర్ పరిస్థితి చూడకుండా, ఎన్నికలు వస్తే గెలిచేయటమే తరువాయి అన్న నేతలు ఇప్పుడు హోదా, విభజన హామీలపై జనం నిలదీస్తుంటే తట్టుకోలేక పోతున్నారు. ఈ క్రమంలో జనానికి సమాధానం చెప్పలేక మౌనంగా ఉంటున్న కొందరు నేతలు బిజెపి కి భారీ షాకులు ఇవ్వడానికి సిద్దంగా ఉందనే విషయం తెలుస్తోంది..కట్టు బాట్లు ఉన్న పార్టీలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముసలం సిద్ధం చేసినట్లు వినిపిస్తోంది. ఇప్పటికైనా వ్యంగ్య వ్యాఖ్యలు కట్టి బెట్టి రాష్ట్ర ప్రజల ఆశలకు భిన్నంగా వ్యవహరిస్తే, ఏపీ బిజెపికి మరింత నష్టాన్ని కలిగిరచడం ఖాయం.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: editpage@suryaa.com

బిసిల వెతలు తీరెదెప్పుడు?


- మేరుగ కులస్థుల బతుకులు మెరుగయ్యేనా?
- రెడీమేడ్ రాకతో అతలాకుతలమైన దర్జీలు
- ఉచిత శిక్షణలతో పెనం నుంచి పొయ్యిలో పడ్డ బడుగులు
- ప్రభుత్వ పథకాలే మేరుగ కులస్థుల పాలిట శాపాలు
- మేరుగ సమాఖ్య ఏర్పడ్డా నిధులు కేటాయింపులెక్కడ?



హరి అశోక్ కుమార్, టీబీసీ ఐకాసరాష్ట్ర అధ్యక్షుడు
హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పలు బీసీ కులాలవారు కులవృత్తులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కుమ్మరి, కమ్మరి, కంసాలి, మేదరి, వడ్రంగి, చాకలి, మంగలి, ఇలా ఎందరో తరతరాలుగా వస్తున్న కులవృత్తులతో జీవనం వెళ్ల దీస్తున్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో కార్పోరేట్ సంస్థలు కుల వృత్తుల పనులను హస్తగతం చేసుకుంటుండడం వలన అనేక కులవృత్తులు కనుమరుగవుతున్నాయి. ఇదే కోవలో కుట్టు పనులు ట్రైలరింగ్ వృత్తిగల దర్జీలు (మేరు) కులస్తులు చేసే స్త్రీ,పురుషుల,పిల్లల దుస్తుల కుట్టుపనులు కార్పోరేట్ సంస్థల రెడిమేడ్ దుస్తుల ఫ్యాక్టరీలు, షోరూంలు వెలవడంతో దర్జీలకు చేతినిండా పని లేకుండా పోయింది. జనం చవకగా దొరికే రెడిమేడ్ దుస్తులపై మక్కువచూపడంతో కుట్టు పనుల అవకాశాలు మృగ్యమవ్వడంతో అనివార్యంగా బతుకు తెరువు కోసం కంపెనీలల్లో, వస్త్రాల దుకాణాల్లో రోజుకూలీలుగా చాలీచాలని జీతం అందుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే తెలంగాణలోని దర్జీలలో ప్రతి ముగ్గురిలో ఒకరు వలసబాటపట్టణాలకు నగరాలకు చేరుతండగా మరికొందరు అరబ్‌కంట్రీలకు వెళ్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఎటుపోలేక ఉన్న ఊరిలోనే ఉంటూ కులవృత్తి చేసుకుంటున్న దర్జీమేరు కులస్తుల పాలిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలే శాపంగా మారాయి. అన్ని వర్గాల వారికి టైలరింగ్ శిక్షణ ఉచితంగా ఇప్పించడం వంటి ఉపాది శిక్షణను ఇవ్వడంతో వారు టైలరింగ్ వృత్తిలో ప్రవేశించి కుట్టుమిషన్లని పెట్టుకోవటంతో దర్జీనే వృత్తిగా బతికే మేరుగ కులస్తులకు ఉపాధి మృగ్యమై పోయింది. దర్జాగా బ్రతికే పరిస్థితులు కరువైపోతున్నాయి. 2004లో అప్పటి బీసీ కమిషన్ జనాభా ప్రాతిపదికన వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ పెంచి అమలు చేయాలని ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినా ఆచరించక పోవటంతో ఇంకా మేరు (దర్జీ) కులస్తులుబీసీ.డి గ్రూవులోనే ఉండిపోయారు. దీంతో వారు ఆర్థికంగా సామాజికంగా విద్యా, ఉద్యోగాలతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నారు. వీరికి ఆర్థిక సహాయం చేస్తామని మేరు సమాఖ్యను ప్రభుత్వం ఏర్పాటు చేసినా, అరకొర బడ్జెట్ కేటాయింపులు చేసి చేతులు దులుపుకుంది. తెలంగాణ ఏర్పాడితేనన్న తమ బతుకులు బాగు పడ తాయేమోనన్న తలంపుతో తెలంగాణా ఉద్యమంలో మేరు దర్జీ కులస్తులు పాల్గొన్నారు. ప్రత్యేకరాష్ట్రం కోసం 109 మంది మేరుకులస్తులు ఆత్మబలిదానం చేసి అమరులయ్యారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 19 అగస్టు 2014 న నిర్వహించిన ఇంటింటి సర్వేలో తమ ఆర్థిక ఇబ్బందులను, సమస్యలను మేరు (దర్జీ) కులస్తులు వివరించారు. తమవాస్తవ జీవన స్తితిగతులు,రిజర్వేషన్ అమలులో లోపాలు ప్రభుత్వం సరిదిద్దుతుందనే ఆశతో ఇటీవల బిసి కమిషన్ ఛైర్మన్ బి.ఎస్ రాములుకు టి.బి.సి.ఐకాస అద్వర్యంలో వినతి పత్రాలు అందించినా ఫలితం వెలుగు చూడలేదు. రాష్ట్రంలోని బిసిలలో నెలకొన్న అసంతృప్తి నిలువరించేందుకు జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్లను పెంచేందుకు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే తెలంగాణలోనే బిసి.ఎస్సీ,ఎస్టీ, మైనారిటి కులాలలకు అశలు రేవుతున్న ప్రభుత్వం మేరు కులస్తుల అభివృద్ధి వైపు దృష్టి సారించాల్సిన ఆవశ్యకతం ఉంది. బీసీ డి గ్రూప్‌లో నుంచి మేరు కులాన్ని తొలగించి బీసీ ఏ గ్రూప్‌లో చేర్చాలన్న న్యాయమైన డిమాండును పరిష్కరించాలి. మేరు కులస్తులకు చెందిన మేరు సమాఖ్య ద్వారా ప్రభుత్వం కుల జనాభా ప్రాతిపదికన ప్రతి ఆర్థిక సంవత్సరంలో సరిపడా బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం నిర్వహించే కుట్టుపనుల కాంట్రాక్టు పనులు, ఉద్యోగులకు, హాస్టల్ విద్యార్ధులకు, యూనిఫాంలు, ఇతర కుట్టుపనులు, కార్పొరేట్, సంస్థలకు ఇవ్వకుండా కేవలం మేరు కులస్తులకే కాంట్రాక్టు అప్పగించాలని, వృద్దులకు వితంతువులకు, పింఛన్లు, విధ్యార్ధులకు స్కాలర్‌షిప్పులు, యువతీ యువకులకు స్వయం ఉపాధి రుణాలు, మంజూరు చేయాలని, ఇండ్లు లేని తెలుపురేషన్ కార్డు దారులకు డబుల్ బెడ్గ్ రూం ఇండ్లు కేటాయించాలని, దర్జీలకు మేరు రాజకీయాల్లో రాణింపునకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు, ఇవన్నీ ప్రభుత్వం కల్పించి, బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఇండియాకు ముడి వజ్రాల సరఫరా తగ్గించిన డిబీర్స్

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన కుంభకోణం, ఇండియాలో వజ్రాల వ్యాపారంలో పేరున్న నీరవ్ మోదీ, మేహుల్ చౌక్సీ వంటి పేర్లతో పాటు ప్రముఖ వజ్రాభరణాల రిటైల్ సంస్థ గీతాంజల్సి జెమ్స్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రపంచంలోనే వజ్రాల వెలికితీతలో నంబర్ వన్ కంపెనీగా ఉన్న డిబీర్స్ కఠిన నిర్ణయం తీసుకుంది. ఇండియాకు పంపే ముడి వజ్రాల వాటాను తగ్గించినట్టు ప్రకటించింది. గత సంవత్సరం ఫిబ్రవరితో పోలిస్తే, ఈ సంవత్సరం ఇండియాకు ముడి వజ్రాలను 10 శాతం మేరకు తగ్గించినట్టు ప్రకటించింది.


ఇండియాలో వెలుగులోకి వస్తున్న కుంభకోణంతో తమ సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భావించిందని, ఆ కారణం చేతనే ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ ప్రకటించింది. అయితే, మరిన్ని వివరాలు ఇవ్వడానికి మాత్రం డిబీర్స్ గ్రూప్ మీడియా విభాగం నిరాకరించింది. వ్యక్తిగత వ్యాపారులు తాము చేస్తున్న బిజినెస్ లో చేసే తప్పులకు తమ సంస్థ బాధ్యత ఏంటని, అయితే, తాము ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించే వ్యాపారులకు, పూర్తి పారదర్శకతతో కూడిన వ్యాపారం చేసేవారికి మాత్రమే ముడి వజ్రాలను సరఫరా చేయాలని నిర్ణయించామని పేర్కొంది. ఇదే సమయంలో ఆర్థిక సంవత్సరం ముగిసే ఫిబ్రవరి, మార్చి నెలల్లో వజ్రాల వ్యాపారం సాధారణంగానే తక్కువగా ఉంటుందని కూడా డిబీర్స్ గుర్తు చేసింది.

బిజినెస్

1-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	34,258.74	ఆరంభం	10,479.95
గరిష్ఠం	34,265.22	గరిష్ఠం	10,523.55
కనిష్ఠం	33,032.46	కనిష్ఠం	10,451.55
ముగింపు	**34,046.94**	ముగింపు	**10458.35**
మార్పు (పా)	-137.10	మార్పు (పా)	-34.50
మార్పు (శా)	-0.40	మార్పు (శా)	-0.33

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,920.73	-38.79	-0.35
S&P BSE SENSEX Next 50	33,664.03	-227.07	-0.67
S&P BSE 100	10,821.14	-43.81	-0.40
S&P BSE Bharat 22 Index	3,581.08	-15.47	-0.43

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
INOXWIND	135.40	+11.80	+9.55
SWANENERGY	204.15	+16.65	+8.88
IDBI	80.30	+5.70	+7.64
IIFL	798.85	+43.90	+5.81
THERMAX	1210.65	+54.20	+4.69

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RAIN	362.00	-19.00	-4.99
VAKRANGEE	154.85	-8.10	-4.97
JUBILANT	834.05	-43.55	-4.96
RAJESHEXPO	799.00	-37.80	-4.52
VIJAYABANK	57.30	-2.50	-4.18

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
INFRATEL	342.60	281.73	8166034
VENKYS	4108.45	114.68	269160
CHOLAFIN	1452.05	114.37	780788
INDIGO	1330.05	113.77	855399
FORTIS	160.80	107.79	6684030

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యన్	60.0500	పౌండ్	89.5486

కార్తీ చిదంబరానికి ఐదు రోజుల సీబీఐ కస్టడీ

● ఒకరోజు కస్టడీలో నోరు విప్పలేదు ● కోర్టులో సీబీఐ వాదన ● కస్టడీని పొడిగించిన న్యాయమూర్తి ● హిందుస్థాన్ 'లీవర్స్'ను వదిలి, హిందుస్థాన్ 'రిటర్నర్స్'ను ఇబ్బందిపెడుతున్నారు!: కార్తీ చిదంబరం అరెస్టుపై అభిషేక్ సింఘ్వి ● యూరప్ లో ముడుపుల ఆధారాలు మాయం చేసే అవకాశం ఉందన్న సీబీఐ న్యాయవాది ● లండన్ పర్యటన రద్దు చేసుకున్న తండ్రి చిదంబరం



న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేంద్ర మాజీమంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరంకు న్యాయస్థానంలో చుక్కెదురు అయింది. ఆయనను అయిదు రోజులపాటు సీబీఐ కస్టడీకి ఢిల్లీ పటియాలా కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా కార్తీ చిదంబరాన్ని 14 రోజుల కస్టడీకి అనుమతించాలని సీబీఐ అధికారులు కోరినప్పటికీ ...న్యాయస్థానం మాత్రం మార్చి 6వ తేదీ వరకూ కస్టడీకి అనుమతించింది. ఐఎన్ఎక్స్ మీడియాలో విదేశీ పెట్టుబడులకు తన తండ్రి ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన సమయంలో అనుమతులు ఇప్పించారనే ఆరోపణలను కార్తీ చిదంబరం ఎదుర్కొంటున్నారు. ఇందుకు ప్రతిఫలంగా కార్తీ చిదంబరంకు భారీగా ముడుపులు ముట్టాయని సీబీఐ ఆరోపిస్తోంది. రిమాండ్ సమయంలో రోజుకు రెండు గంటలు న్యాయవాదిని కలుసుకునేందుకు కోర్టు అనుమతించింది. ప్రిస్క్రిప్షన్‌లోని మెడిసిన్స్ తీసుకోవచ్చని..అయితే ఇంటి నుంచి వచ్చే ఆహారాన్ని అనుమతించబోమని తెలిపింది.

అంతకుమందు కోర్టులో ఇరు వర్గాలు తమ వాదనలు వినిపించాయి. నిందితుడిని సహ నిందితుడు, ఇతర నిందితులు, అనుమానితులతో కలిసి విచారించేందుకు సమయం పడుతుందని..తాము సమీకరించిన ఆధారాలపై అతడిని ప్రశ్నించాల్సి ఉందని అంటూ కార్తీని కనీసం 14 రోజుల పాటు విచారించాలని అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు నివేదించారు. కార్తీ తల్లి, సీనియర్ అడ్వకేట్ నళినీ చిదంబరం కోర్టులో కుమారుడి పక్కనే కూర్చున్నారు.మరోవైపు తనపై రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఇదంతా చేస్తున్నారని కార్తీ పేర్కొంటున్నారు. సీబీఐ తనకు కనీసం సమన్లు ఇవ్వకుండా ఇప్పుడు విచారణకు సహకరించడం లేదని ఆరోపించడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. సీబీఐ పక్షపాతపూరితంగా వ్యవహరిస్తోందని కార్తీ తరవు న్యాయవాది, కాంగ్రెస్ నేత సింఘ్వీ అన్నారు. ఈ కేసులో కార్తీకి వ్యతిరేకంగా తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయని సీబీఐ చెబుతోంది. చిదంబరాన్ని కూడా ఈ కేసులో ప్రశ్నించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

కాగా, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరంను సీబీఐ అధికారులు చెన్నై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న సంగతి విదితమే. లండన్ లోని కళాశాలలో కుమార్తెను చేర్పించి వచ్చిన ఆయనను సీబీఐ అధికారులు విమానాశ్రయంలో అడ్డుకున్నారు. గంటసేపు అక్కడే ఆయనను విచారించారు. అనంతరం అరెస్టు చేస్తున్నట్టు చెప్పి, మరో విమానంలో నేరుగా ఢిల్లీ తీసుకెళ్లారు.

దాంతో, ఆయన కోసం విమానాశ్రయం బయట ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆయనను అరెస్టు చేసినట్టు వచ్చిన వార్తలు విని కన్నీటి పర్యంతమయ్యారు. ఢిల్లీకి చేరుకోగానే సీబీఐ కేంద్ర కార్యాలయానికి తరలించి, అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి పటియాలా హౌస్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానంలో కార్తీ చిదంబరం తరవున అభిషేక్ సింఘ్వి వాదించారు.

గత తొమ్మిది నెలలుగా సీబీఐ, ఈడీలు అడిగినప్పుడల్లా కార్తీ హాజరై విచారణకు సహకరిస్తున్నారని, ఆయన్ను అరెస్టు చేయాల్సిన అవసరమేంటని ఆయన సీబీఐని ప్రశ్నించారు. రాజకీయ బాస్ లను సంతృప్తిపరచేందుకు సీబీఐ ఆయనను అరెస్టు చేసిందని ఆయన ఆరోపించారు. హిందుస్థాన్ 'లీవర్స్'ను (దేశాన్ని వదిలి వెళ్లిన మాల్యా, నీరవ్ మోదీ) ఏమీ చేయలేకపోయిన సర్కారు.. హిందుస్థాన్ రిటర్నర్స్ ను (దేశానికి తిరిగి వచ్చిన కార్తీ చిదంబరం) ఇబ్బందుల పాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

ఆ సమయంలో సీబీఐ తరవు న్యాయవాది ఆయన వాదనకు అభ్యంతరం చెబుతూ, కోర్టు ఆదేశాలను అడ్డం పెట్టుకొని కార్తీ పదేపదే యూరప్ వెళ్లి వస్తున్నారని, అక్కడ ముడుపుల ఆధారాలను మాయం చేసే అవకాశం ఉందని వాదించారు. దీంతో సీబీఐ ఆయనను ఒకరోజు పోలీసు కస్టడీకి అనుమతించింది. కార్తీ తల్లి, న్యాయవాది నళిని ఆ సమయంలో కోర్టులోనే ఉన్నారు. లండన్ లోని ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించాల్సి ఉన్న తండ్రి చిదంబరం, లండన్ పర్యటనను రద్దు చేసుకొని కష్టకాలంలో తనయుడి దగ్గర ఉండేందుకు ఢిల్లీ పయనమయ్యారు.

చిదంబరాన్ని ఇరికించిన ఇంద్రాణి ముఖర్జీ

● కార్తీ వ్యాపారానికి సహకరించాలని చిదంబరం కోరారు ● ఈడీకి వాగ్మూలం ఇచ్చిన ఇంద్రాణి ● ప్రస్తుతం జైల్లో ఉన్న ఇంద్రాణి ● కార్తీ అరెస్ట్ విషయాన్ని రహస్యంగా ఉంచిన సీబీఐ ● విమానాశ్రయానికి వెళ్లే వరకు చాలామందికి తెలియని వైనం ● కార్తీకి ఉప్పందిస్తారన్న అనుమానంతోనే సీబీఐ సీక్రెట్ ఆపరేషన్



న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా కేసులో కేంద్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరాన్ని నిన్న చెన్నై విమానాశ్రయంలో సీబీఐ, ఈడీ అధికారులు అరెస్ట్ చేయగా, ఈ కేసులో చిదంబరానికి కూడా చిక్కులు తప్పేట్టు లేవు. మిలియన్ డాలర్ల (సుమారు రూ. 6.5 కోట్లు) ముడుపుల కేసులో ఆయన్ను ఈడీ విచారిస్తుండగా, ఈ కేసులో ఆదినుంచి నానుతున్న ఇంద్రాణి ముఖర్జియా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కు కీలక సమాచారాన్ని అందించినట్టు తెలుస్తోంది.

తన కుమార్తె షీనా బోరా హత్యకేసులో ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న ఆమెను ఇటీవల ఈడీ విచారించగా, తాను ఆర్థికమంత్రిగా పనిచేస్తున్న వేళ, చిదంబరమే తన కుమారుడి వ్యాపారానికి సహకరించాలని తనను స్వయంగా కోరినట్టు ఇంద్రాణి వెల్లడించిందని సమాచారం. ఆయన కోరిక మేరకే తాను కొంత సహకరించానని కూడా ఇంద్రాణి వాగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తోంది.

దీంతో ఈ కేసులో అతి త్వరలో చిదంబరాన్ని ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడిస్తుండగా, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే తమను ఎన్డీయే సర్కారు ఇబ్బందులు పెడుతోందని చిదంబరం ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

కాగా, కేసు విచారణను పక్కదారి పట్టించేందుకు ఐఎన్ఎక్స్ మీడియా నుంచి ముడుపులు తీసుకున్న ఆరోపణలపై కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరాన్ని బుధవారం సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఈ అరెస్ట్‌కు సంబంధించి మరో ఆసక్తికర విషయం వెలుగుచూసింది. కార్తీని అరెస్ట్ చేసే విషయాన్ని సీబీఐ చివరి వరకు అత్యంత రహస్యంగా ఉంచింది. ఎంత రహస్యంగా అంటే.. అరెస్ట్ చేసేందుకు వెళ్లే వరకు సీబీఐ బృందంలోని చాలామందికి ఆ విషయం తెలియదు. ఒకవేళ ఈ విషయం అందరికీ తెలిస్తే కార్తీకి ఎక్కడ ఉప్పందించేస్తారో అన్న అనుమానంతోనే అరెస్ట్ విషయాన్ని సీబీఐ టాప్ సీక్రెట్‌గా ఉంచిందట. విషయం కార్తీకి చేరితే ఆయన తప్పించుకోవడమో, కోర్టును ఆశ్రయించడమో చేస్తారన్న ఉద్దేశంతోనే ఇలా రహస్యంగా ఉంచినట్టు తెలుస్తోంది. చెన్నై విమానాశ్రయం నుంచి కార్తీని అదుపులోకి తీసుకుంటారన్న విషయం సీబీఐలోనే చాలామందికి తెలియదు. మొత్తం ఆపరేషన్ చాలా రహస్యంగా జరిగింది. ఇతర దర్యాప్తు సంస్థలకు కూడా ఈ విషయం తెలియనంత రహస్యంగా జరిగింది. అరెస్ట్ విషయం కార్తీకి చివరి వరకు తెలియకూడదనే ఉద్దేశంతోనే ఇలా చేశారు అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

నాగర్నార్ పవర్ లింకేజ్‌లో తొలి దశ పూర్తి: ఎన్ఎండీసీ



నాగర్నార్: నాగర్నార్‌లో తాము నిర్మించిన 220 కేవీ జీఐఎస్ విద్యుత్ ప్లాంట్ నిర్ణయాత్మక దశను దాటిందని, పవర్ లింకేజ్‌లో తొలి దశను పూర్తి చేశామని ప్రభుత్వ రంగ ఎన్ఎండీసీ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యుత్ సబ్ స్టేషన్లకు చేరిందని, ఈ కార్యక్రమాన్ని సంస్థ ఈడీ ప్రశాంత్ దాస్ దగ్గరుండి పర్యవేక్షించారని పేర్కొంది. ఎన్ఐఎస్‌పీ, మెకాన్ సీనియర్ అధికారులతో పాటు జీఈ ఇండియా అధికారులూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొంది. ఈ ప్లాంటు గ్రిడ్ నుంచి సీఎస్‌పీటీసీఎల్ ద్వారా 241 మెగావాట్ల విద్యుత్‌ను తరలిస్తున్నామని తెలిపింది.

వరుసగా మూడోరోజూ నష్టపోయిన మార్కెట్లు: ముంబై: వడ్డీ రేట్లను పెంచుతామంటూ అమెరికా ఫెడ్ సంకేతాలను ఇవ్వడంతో... ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో, వరుసగా మూడో రోజు కూడా మార్కెట్లు నష్టాల బాటలో పయనించాయి. ఈనాటి ట్రేడింగ్ లాభాలతోనే ఆరంభమయినప్పటికీ... ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గుచూపడంతో సూచీలు క్రమంగా రెడ్ మార్క్ లోకి జారుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 137 పాయింట్లు నష్టపోయి 34,047 వద్ద క్లోజ్ అయింది. నిఫ్టీ 35 పాయింట్లు కోల్పోయి 10,458 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా ఐనాక్స్ విండ్ లిమిటెడ్ (9.55%), ఐడీబీఐ బ్యాంక్ (7.64%), ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్ (5.81%), థర్మాక్స్ (4.69%), దాల్మియా భారత్ లిమిటెడ్ (4.68%) తదితర కంపెనీలు నిలువగా, రెయిన్ ఇండస్ట్రీస్ (-4.99%), వక్రాంగీ (-4.97%), జుబిలెంట్ లైఫ్ సైన్సెస్ (-4.96%), రాజేష్ ఎక్స్ పోర్ట్స్ (-4.70%), ఇండియన్ బ్యాంక్ (-4.15%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

అత్యున్నత సాంకేతికతతో మెరుగైన అనుభూతి

హైదరాబాద్: ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో కూడిన సాంకేతికతను అవలంభించడం ద్వారా కస్టమర్లకు మరింత మెరుగైన అనుభూతిని అందించనున్నామని కెనరా హెచ్ఎస్‌బీసీ, ఓబీసీ లైఫ్ ఇన్సూరెన్స్ వెల్లడించింది. కస్టమర్ల సేవల కోసం అద్భుతమైన సేవలను దగ్గర చేశామని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనుజ్ మాథుర్ వెల్లడించారు. వచ్చే మూడేళ్లలో సంస్థ అన్ని కార్యాలయాల డిజిటలైజేషన్ పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. కస్టమర్లకే తొలి ప్రాధాన్యత ఇచ్చేలా సేవా విభాగాన్ని పటిష్ఠం చేశామని, పారదర్శకతతో కూడిన సేవలను వారికి దగ్గర చేశామని తెలిపారు. సమీప భవిష్యత్తులో బ్రాండ్ ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నామని అన్నారు.

వింగ్స్ ఇండియా 2018లో రోల్స్‌రాయిస్



హైదరాబాద్: వింగ్స్ ఇండియా 2018లో రోల్స్ రాయిస్ ట్రెంట్ ఏరో ఇంజన్‌లయిన ట్రెంట్ 7000, ట్రెంట్ 1000, ట్రెంట్ ఎక్స్‌డబ్ల్యూబీ తదితరాలను ప్రదర్శించింది. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ వైస్ ప్రసిడెంట్ ఈవెన్ మెక్ డొనాల్డ్ మాట్లాడుతూ, ఇండియాలో పౌరవిమానయాన రంగం శరవేగంగా వృద్ధి చెందుతోందని, పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టుగా తమ ప్రొడక్టులను విడుదల చేస్తామని తెలిపారు. ఈ రంగంలో సాధ్యమైనంత ఎక్కువ మార్కెట్ వాటాను నమోదు చేయడమే లక్ష్యంగా విస్తరణ ప్రణాళికలను అమలు చేయనున్నట్టు పేర్కొన్నారు. మరింత ఇంధన ఆదాకు ఉపకరించే ఇంజన్ల తయారీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

5.1 శాతం పెరిగిన హ్యుందాయ్ అమ్మకాలు

న్యూఢిల్లీ: గడచిన ఫిబ్రవరి నెలలో ఇండియాలో కార్ల విక్రయంలో రెండో అతిపెద్ద సంస్థగా ఉన్న హ్యుందాయ్ 5.1 శాతం వాహన అమ్మకాల వృద్ధిని నమోదు చేసింది. ఈ నెల రోజుల వ్యవధిలో మొత్తం 44,505 యూనిట్లను ఇండియాలో విక్రయించామని, మరో 10,917 యూనిట్లను ఎగుమతి చేశామని సంస్థ సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ రాకేష్ శ్రీవాత్సవ వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే 5 శాతానికి మించిన వృద్ధి నమోదుకావడం తమకు ఆనందాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. న్యూ ఎలైట్ ఐ20, నెక్స్ట్ జెన్ వర్నా, క్రెటా అమ్మకాలు సంతృప్తికరంగా సాగుతున్నాయని తెలిపారు.

మరింతగా తగ్గిన బంగారం ధర

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారం ధరలు తగ్గుతూ ఉండటంతో ఆ ప్రభావం దేశవాళీ మార్కెట్ పైనా కనిపించింది. బుధవారం నాడు బులియన్ మార్కెట్ లో రూ. 460 తగ్గిన 10 గ్రాముల బంగారం గురువారం మరో రూ. 120కి పైగా తగ్గింది. అంతర్జాతీయ సంకేతాలతో స్థానిక వ్యాపారుల నుంచి డిమాండ్ తగ్గిందని, ఈ కారణంగానే ధరలు తగ్గుతున్నాయని బులియన్ పండితులు అభిప్రాయపడ్డారు. గడచిన నాలుగు సెషన్ లలో రూ. 500 వరకూ పెరిగిన బంగారం ధరలు, బుధవారం, గురువారాల్లో దిగివచ్చాయి. ఎంసీఎక్స్ (మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్)లో బంగారం ధర రూ. 30,255 వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర, నేడు మరో రూ. 240 తగ్గి రూ. 38,005 వద్ద కొనసాగుతోంది.

కేశ సమస్యల పరిష్కారానికి గ్లెన్‌మార్క్ ప్రొడక్టులు



హైదరాబాద్: ఇండియాలో 90 శాతం మంది మహిళలను బాధించే జుట్టు రాలే సమస్యకు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించేలా గ్లెన్‌మార్క్ సంస్థ సరికొత్త 'నౌర్‌క్రిన్' ప్రొడక్టును విడుదల చేసింది. కేశాల పెరుగుదలను సాధారణ స్థితికి ఇది చేరుస్తుందని ఈ సందర్భంగా సంస్థ భారత ప్రసిడెంట్ సుజేష్ వాసుదేవన్ వెల్లడించారు. ఇండియాలోని యువతులకు ఈ ప్రొడక్ట్ దగ్గరవుతుందని భావిస్తున్నామని, డర్మటాలజీ విభాగంలో నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవమున్న శాస్త్రవేత్తలు ఈ ఉత్పత్తిని తయారు చేశారని తెలిపారు. టాబ్లెట్ల రూపంలో నౌర్‌క్రిన్ లభిస్తుందని, శరీరంలో హార్మోనుల సమతుల్యతను సాధిస్తుందని వెల్లడించారు.

కబాడీ ట్యాలెంట్‌ను వెలికితీసే 'ఫ్యూచర్ కబాడీ హీరో'

ముంబై: తదుపరి బ్యాచ్ కబాడీ స్టార్ హీరో కోసం ఫ్యూచర్ కబాడీ, హీరోతో కలిసి భారత దేశమంతటా పర్యటించనున్నట్టు మషాల్ స్పోర్ట్స్ వెల్లడించింది. ఈ కార్యక్రమం ద్వారా 18 నగరాల్లో ప్రతిభావంతమైన ట్యాలెంట్‌ను గుర్తించడం జరుగుతుందని, ప్రో కబాడీ సీజనం 6 కోసం కొత్త యువ క్రీడాకారుల కేటగిరీలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 26న ముంబైలో ఈ కార్యక్రమం జరిగిందని తదుపరి చెన్నై, కోయంబత్తూర్, నాగ్పూర్, త్రిశూర్, చండీగడ్, బెంగుళూరు, న్యూఢిల్లీ, లక్నో, విశాఖపట్నం, పాట్నా, హైదరాబాద్, కోల్‌కతా, ఇండోర్, ఇంఫాల్, జైపూర్, భువనేశ్వర్, అహమదాబాద్‌లలో కబాడీ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైను ఎంపిక చేస్తామని వెల్లడించారు.


ఐపీఎల్ కోసం 'మీ నగరంలోనే గేమ్ ప్లాన్'



హైదరాబాద్: ఈ సంవత్సరం జరిగే ఐపీఎల్ సీజన్ 11 పోటీలకు క్రడాభిమానులను మరింతగా దగ్గర చేసే ఉద్దేశంతో 'మీ నగరంలోనే గేమ్ ప్లాన్' పేరిట కొత్త కార్యక్రమాన్ని స్టార్ స్పోర్ట్స్ ప్రకటించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి బయలుదేరే కారవాన్‌లో ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్ర, జతిన్ సాప్రూ తదితరులు హైదరాబాద్‌లోని క్రికెట్ అభిమానులను కలుస్తారని తెలిపారు. హైదరాబాద్ సన్‌రైజర్స్ సభ్యులైన దీపక్ హూడా, తన్మయ్ అగర్వాల్, మెహ్దా హసన్ తదితరు కూడా ఫ్యాన్స ను కలుస్తారని స్టార్ స్పోర్ట్ వెల్లడించింది.


రుణాలపై వడ్డీ రేటును పెంచిన ఎస్‌బీఐ

● ఎస్బీఐ నుంచి రుణాలు తీసుకున్న వారిపై భారం ● లెండింగ్ రేటును పెంచిన బ్యాంకు ● ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.15 శాతానికి చేరిక ● ఇప్పటి వరకు 7.95 శాతమే ● అరశాతం వరకు రుణాలపై వడ్డీ రేటు పెరిగే అవకాశం




న్యూఢిల్లీ: రిటైల్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచి డిపాజిట్ దారులను మురిపించిన ఎస్బీఐ ఒక్కరోజు తిరగకుండానే రుణగ్రహీతలపై భారం మోపింది. రుణాలకు సంబంధించి వడ్డీ రేట్లకు ప్రామాణికమైన ఎంసీఎల్ఆర్ ను పెంచుతూ ఈ రోజు నిర్ణయం ప్రకటించింది. ఈ రోజు నుంచే పెంచిన రేట్లు అమల్లోకి వస్తాయి. దీంతో ఇప్పటికే ఫ్లోటింగ్ వడ్డీ రేటుపై రుణాలు తీసుకున్న వారితోపాటు కొత్తగా రుణాలు తీసుకోబోయే వారు మరికాస్త అధికంగా ఈఎంఐ చెల్లించుకోవాల్సి ఉంటుంది. మార్జినల్ కాస్ట్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్) 2016 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రాగా, ఈ విధానంలో రుణాలపై వడ్డీ రేట్లను ఎస్ బీఐ పెంచడం ఇదే ప్రథమం. ఏడాది కాల వ్యవధి ఎంసీఎల్ఆర్ ను 7.95 శాతం నుంచి 8.15 శాతానికి పెంచింది. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు అరశాతం వరకు పెరిగే అవకాశం ఉంది.

కస్టమర్ల కోసం ఆడి సర్వీస్ ప్యాకేజ్



హైదరాబాద్: లగ్జరీ కార్ సెగ్మెంట్‌లో అతి తక్కువ ధరకు సర్వీస్ ప్యాకేజీని కస్టమర్ల కోసం దగ్గర చేసినట్టు ఆడి వెల్లడించింది. పూర్తి సర్వీస్, నిర్వహణ కోసం ఏ3 రేంజ్‌లోని కార్లకు కిలోమీటరుకు రూ. 2.25, ఆడీ 8 తదితర కార్లకు రూ. 4.34తో ఈ ప్యాకేజీ ఐదు సంవత్సరాలు లేదా లక్ష కిలోమీటర్లు వర్తిస్తుందని సంస్థ భారత హెడ్ రాహిల్ అన్సారీ వెల్లడించారు. అన్ని ఆడీ డీలర్‌షిప్ కేంద్రాల్లో సెలక్టెడ్ మోడల్స్‌పై ఈ ఆఫర్ ను అందుకోవచ్చని వెల్లడించారు.

మ్యాక్స్ ఫ్యాషన్స్ కొత్త కలెక్షన్స్



హైదరాబాద్: చలికాలం పోయి వేసవి వస్తున్న వేళ, వార్‌డరోబ్ మార్చాలని భావించే వారికోసం మ్యాక్స్ ఫ్యాషన్స్ సరికొత్త కలెక్షన్స్‌నను విడుదల చేసింది. అన్ని వయసుల వారికీ తగ్గట్టుగా కలర్, ప్రింట్ వస్త్రాలు ఈ కలెక్షన్స్‌లో భాగంగా లభిస్తాయని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. గిరిజనుల స్ఫూర్తితో రూపొందించిన వస్త్రాలతో పాటు పఫ్ స్లీవ్డ్ టర్ట్స్, స్పోర్టీ మెష్ సెపరేట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, ఆల్ టైమ్ క్లాసిక్స్, బ్లాక్, గ్రే, మిడ్‌నైట్, కోబాల్ట్ బ్లూ, పాపొరెడ్ తదితర రంగుల్లో ఇవి లభిస్తాయని వెల్లడించింది.

ఇకపై ఆఫ్‌లైన్‌లోనూ హానర్ 7ఎక్స్




హైదరాబాద్: స్మార్ట్‌ఫోన్ సంస్థ హానర్ అందిస్తున్న హానర్ 7ఎక్స్ ఇకపై ఆఫ్‌లైన్ స్టోర్లలోనూ అందుబాటులోకి వచ్చింది. 4 జీబీ ర్యామ్, 64 జీబీ మెమొరీ ఉన్న స్మార్ట్‌ఫోన్ ధర ఆన్‌లైన్‌లో రూ. 15,999కిగా, ఆఫ్ లైన్‌లోనూ అదే ధరకు అందిస్తున్నట్టు సంస్థ పేర్కొంది. 12 నెలల స్టాండర్డ్ వారంటీతో పాటు బ్యాటరీ చార్జర్, అడాప్టర్‌లపై 6 నెలలు, డేటా కేబుల్‌పై 3 నెలల వారంటీతో అందుబాటులో ఉందని వెల్లడించింది. ఈ ఫీచర్లతో ఇంత తక్కువ ధరలో లభించే ఫోన్ ఇదేనని సంస్థ వెల్లడించింది. 5.9 అంగుళాల డిస్‌ప్లే, 16, 2 ఎంపీ బ్యాక్ కెమెరాలు, ఫేజ్ డిటెక్షన్ ఆఫర్, 3340 ఎంఏహెచ్ బ్యాటరీ లభిస్తాయని తెలిపింది.

ముంబైలో 'డిస్నీ అలాదిన్' షో



హైదరాబాద్: ముంబైలోని నేషనల్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ వేదికగా వచ్చే నెలలో 'డిస్నీ అలాదిన్' ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్టు బుక్‌మైషో వెల్లడించింది. బ్రడ్‌వే స్టయిల్ మ్యూజికల్‌గా సాగే ఈ కార్యక్రమంలో డిస్నీ ప్రదర్శనలకు గతంలో మంచి ఆదరణ లభించిన సంగతి తెలిసిందే. అదే ప్రోత్సాహంతో ఈ సంవత్సరం కూడా ప్రత్యక్ష ప్రసార వినోద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని బుక్ మై షో సీఈఓ ఆశిష్ హేమరాజానీ వెల్లడించారు. భారత వేదికపై డిస్నీ అలాదిన్ వర్షన్ ను తీసుకురావడం తమకు గర్వకారణమని తెలిపారు.

వాసవీ కాలేజ్‌కి వాద్వానీ ఫౌండేషన్ అవార్డు



న్యూఢిల్లీ: వాద్వానీ ఫౌండేషన్ నిర్వహించే నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నెట్‌వర్క్ కార్యక్రమం ఈ-వీక్‌లో భాగంగా వాసవీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. ఈ-వీక్ స్టార్ అవార్డు వాసవీకి దక్కగా, మొదటి రన్నరప్‌గా ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అంట్ టెక్నాలజీ నిలిచింది. ఉత్సాహభరిత వాతావరణంలో 45 నగరాల్లోని 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతులను వాద్వానీ ఫౌండేషన్ చైర్మన్ రోమేష్ వాద్వానీ, నీతి అయోగ్ సీఈఓ అమితాబ్ కాంత్‌లు అందించారు.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించిన బీ2ఎక్స్

హైదరాబాద్: స్మార్ట్ మొబైల్స్, ఐఓటీ తదితర విభాగాల్లో కస్టమర్ కేర్ సేవలందిస్తున్న బీ2ఎక్స్ తాజాగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించింది. దక్షిణ భారత రీజియన్‌లో విస్తరణ ప్రణాళికల్లో భాగంగా తమ నెట్‌వర్క్‌ను 50 శాతం వరకూ పెంచుకోవాలని నిర్ణయించుకున్నామని, మల్టీ బ్రండ్, ఓఈఎం విధానంలో విస్తరణ కొనసాగుతుందని సంస్థ సీఈఓ దీప్ పంత్ వెల్లడించారు. కేవలం స్టోర్ల సంఖ్యను పెంచడమే కాకుండా, మానవ వనరుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.




రాష్ట్రపతి కోవింద్‌ను వెంటాడుతున్న గతం వ్యాఖ్యలు

- రాష్ట్రపతిని అడ్డుకుంటామంటున్న అలీగఢ్ యూనివర్సిటీ విద్యార్థులు
- ఇస్లాం పరాయి దేశానికి చెందిందని గతంలో వ్యాఖ్యలు
- క్షమాపణ చెప్పాలని పట్టుబట్టుతున్న విద్యార్థులు

అలీగఢ్ : రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌కు నిరసన సెగలు ఎదురవుతున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ విద్యార్థుల నుంచి ఆయనకు నిరసన ఎదురవుతోంది. ఈ నెల 7న యూనివర్సిటీలో స్నాతకోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి రానున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి విద్యార్థి సంఘం కోవింద్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనికి కారణం గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలే. 2010లో బీజేపీ అధికార ప్రతినిధిగా ఉన్న ఆయన రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికపై స్పందిస్తూ, ముస్లింలు, క్రిస్టియన్లను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కమిషన్ సిఫారసులు అమలు చేయడం సాధ్యం కాదని చెప్పారు. మరి సిక్కులకు ఈ కేటగరీలో స్థానాన్ని ఎలా కల్పించారని ప్రశ్నించగా సిక్కులు భారతీయులని, ఇస్లాం, క్రైస్తవ మతాలు మన దేశానికి పరాయివని అన్నారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలే దుమారం రేపుతున్నాయి. ఈ సందర్భంగా ఏఎంయూ విద్యార్థి సంఘం నేతలు మాట్లాడుతూ, గతంలో చేసిన వ్యాఖ్యలకు కోవింద్ క్షమాపణలు చెప్పాలని, లేకపోతే స్నాతకోత్సవానికి హాజరు కావడం మానుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రపతి వ్యాఖ్యల పట్ల విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా దానికి రాష్ట్రపతి, వైస్ చాన్సలర్ మాత్రమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

కేంద్రంతో ఫైట్‌కు తెలుగుచంద్రులు రె'ఢీ'?!

- విభజన హామీల అమలకు పట్టుబడుతున్న చంద్రబాబు
- ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలంటున్న కేసీఆర్
- మలి విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రంపై ఒత్తిడి సన్నాహాలు
- విభజన హామీల కోసం తొలి విడత సమావేశాల్లో టీడీపీ ఎంపీల ఆందోళనలు
- మలి విడతలోను కొనసాగించే అవకాశం
- వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ అమలుకు టీఆర్ఎస్ ఎంపీలు పట్టుబట్టే చాన్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రధాని మోదీ లక్ష్యంగా కేంద్రంపై పోరాటానికి తెలుగు చంద్రులిద్దరు రె'ఢీ' అవుతున్నారా? అంటే ప్రస్తుత రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే అవుననే వాదనలు వినిపిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో రిక్త హస్తం చూపించిన తరువాత విభజన హామీల అమలు కోసం ఆంధ్రప్రదేశ్‌లోని అధికార తెలుగుదేశం పార్టీ రాజకీయ స్నేహాన్ని పక్కనపెట్టి పోరాటం చేస్తోంది. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం బీజేపీ నాయకత్వంపై, ప్రధాని మోదీని టార్గెట్ చేసి విమర్శలు గుప్పించడం హాట్‌టాఫిక్‌గా మారింది. జాతీయ ఉపాధి హామీ పథకం అనేది రైతులకి మేలు చెయ్యడం లేదన్న కేసీఆర్, ఈ పథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై తాను వందల సార్లు కేంద్రాన్ని కోరినా పట్టించుకోలేదని మండిపడ్డారు. గతంలో ఎన్నడూలేనివిధంగా కేసీఆర్ కేంద్రంపై ఎదురుదాడి చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో మోదీ సర్కార్ తీసుకువచ్చిన నోట్లరద్దు, జీఎస్టీలను సమర్థించిన కేసీఆర్ తాజాగా కేంద్రమంటే ఒంటికాలితో లేస్తున్నారు. మార్చి ఐదవతేదీ నుంచి ప్రారంభం కానున్నా మలివిడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రైతుల పక్షాన పోరాడాలని తమ పార్టీ ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతూ, రైతుల చేత ఆయన ఏకగ్రీవ తీర్మానం చేయించారు. కేసీఆర్ వైఖరి చూస్తుంటే ఆయన కేంద్ర వ్యవహారశైలి పట్ల గుర్రుగా ఉన్నట్లు ఇట్టే తెలిపిపోతోంది. ఎన్నికల ముందు నువ్వు దొంగవంటే, నువ్వు దొంగవంటూ విమర్శలు చేసుకోవడం, ఆ బ్యాంక్‌ను వాడు ముంచిండు... ఈ బ్యాంకును వీడు ముంచిండని విమర్శలు చేయడమే తప్పితే, దేశంలో రైతులు, సామాన్యుల గురించి ఆలోచించే పరిస్థితి లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీ, విభజన హామీల అమలు, రైల్వే జోన్, మెట్రో నిధుల సాధనే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ నాయకత్వం కేంద్రంపై పోరాటానికి నడుం బిగించింది. విభజన హామీల అమలు కోసం ఎన్డీఏ భాగస్వామ్యపక్షపార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి 29 సార్లు వెళ్లినా కేంద్రం పెద్దగా పట్టించుకున్న దాఖలాల్లేవని ఆపార్టీ నేతలంటున్నారు. పునర్విభజనచట్టంలో ఇచ్చిన హామీల అమలుకు మలివిడత బడ్జెట్ సమావేశాల్లో పట్టుబడుతామని చెబుతున్నారు.

తొలివిడుత బడ్జెట్ సమావేశాల్లో విభజన హామీల అమలుకు పట్టుబడట్టడం ద్వారా తెలుగుదేశంపార్టీ ఎంపీలు భాగస్వామ్యపార్టీల మద్దతును కూడగట్టడంలో సక్సెసవడమే కాకుండా, దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. విభజన హామీల అమలే లక్ష్యంగా పార్లమెంట్ వేదికగా ఏపీ ఎంపీలు ఆందోళనలు, నిరసనలు కొనసాగించాలని నిర్ణయించగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా ఉపాధి కల్పన హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని టీఆర్ఎస్ ఎంపీలు పట్టుబట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఉభయ తెలుగు రాష్ట్రాల ఎంపీలతో పార్లమెంట్ దద్దరిల్లిపోయే అవకాశాలు లేకపోలేదు.

'స్వచ్ఛందంగా చేసే వ్యభిచారం చట్టబద్ధమూ కాదు నేరమూ కాదు'



న్యూఢిల్లీ : దేశ రాజధాని నగరంతో పాటు దేశంలో మరెక్కడైనా సరే చట్టవిరుద్ధమైన వ్యభిచారుల గురించి తనకు తెలియదని కేంద్ర మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ మంత్రి మేనకా గాంధీ వ్యాఖ్యానించారు. ఎవరైనా విధి లిఖితమనుకుని స్వచ్ఛందంగా, మనస్ఫూర్తిగా వ్యభిచార వృత్తిని ఎంచుకుంటే అది చట్టబద్ధమూ కాదు.. అలాగని నేరమూ కాదని 1956 నాటి మనుషుల అనైతిక అక్రమ రవాణా నిరోధక చట్టం (ఇమ్మోరల్ ట్రాఫిక్ ప్రివెన్షన్ యాక్ట్–ఐటీపీఏ) చెబుతోందని ఆమె తెలిపారు. వ్యభిచార సమస్య పరిష్కారానికి తమ శాఖ త్వరలో తీసుకువస్తున్న కొత్త చట్టం తప్పకుండా పరిష్కారం చూపగలదని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. మనుషుల అక్రమ రవాణా (నివారణ, సంరక్షణ, పునరావాసం) బిల్లు, 2018కి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసిందని ఆమె చెప్పారు. మనుషుల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ప్రపంచంలో అమలులో ఉన్న అత్యుత్తమ చట్టాల్లో ఈ బిల్లు ఒకట అని ఆమె అన్నారు. ఇది గత చట్టాల్లోని లొసుగులకు చెక్ పెడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. అంతేకాక చట్టవిరుద్ధ వ్యభిచారుల (బలవంతంగా ఈ మురికికూపంలోకి నెట్టబడిన వారిని ఉద్దేశించి)ను బాధిస్తున్న మనుషుల అక్రమ రవాణా వ్యవస్థను కూడా ఇది అడ్డుకోగలదని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త బిల్లు ప్రకారం, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) యాంటీ ట్రాఫికింగ్ బ్యూరో (ఏటీబీ)గా వ్యవహరిస్తుందని, దీని కోసమే ఎన్ఐఏ చట్టానికి ప్రత్యేకించి సవరణలు చేస్తున్నామని ఆమె చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

బృందావనంలోకి జయేంద్ర సరస్వతి



ప్రక్రియ ప్రారంభిం చారు. బృందావన ప్రవేశంగా పిలిచే ఈ అంతిమ సంస్కారాల ప్రక్రియ అభిషేకంతో ప్రారంభించారు. కంచి కామ కోటి పీఠంలోని ప్రధాన మందిరంలోని అభిషేకం పీఠం వద్దకు జయేంద్ర సరస్వతి పార్థివ దేహాన్ని తీసుకువచ్చిన అనంతరం పాలు, తేనె మొదలైన ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.

కంచి స్వామి జయేంద్ర సరస్వతి బృందావన ప్రవేశ క్రతువు సాగింది ఇలా : మహాసమాధికి ముందు, జగద్గురువును తన ఆసనంపై కూర్చున్న భంగిమలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిశంకరాచార్యుల తరువాత కైలాస మానస సరోవరానికి వెళ్లిన ఏకైక శంకరాచార్యగా నిలిచిన జయేంద్ర సరస్వతి పార్థివదేహాన్ని వెదురు బుట్టలో ఉంచి లాంఛనంగా కపాలమోక్షం కార్యక్రమాన్ని పూజారులు జరిపించారు. జయేంద్ర సరస్వతి శివైక్యంపై కన్నీరు మున్నీరవుతున్న భక్తులు అశ్రునయనాల మధ్యే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంచి పీఠం గురు పరంపరలో ఎంతో మంది శిష్యులను తయారు చేసుకున్న జయేంద్ర సరస్వతి మహాసమాధి క్రతువును తదుపరి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి దగ్గర ఉండి నిర్వహించారు. ఆయనకు శాశ్వత బ్రహ్మలోక ప్రాప్తి కలగాలంటూ ప్రత్యేక మంత్రాలు చదివారు. నమక, చమక, శ్రీసూక్త, పురుష సూక్తాలను పఠించారు. పుణ్యాహవాచనం, అభిషేకం అనంతరం ఆయన పార్థివదేహాన్ని మహాసమాధిలోకి పంపే ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ క్రతువు దాదాపు 4 గంటలకు పైగా సాగింది.

త్వరలోనే శంకర విజయేంద్ర సరస్వతి పట్టాభిషేకం : కంచి కామకోటి పీఠం 69వ అధిపతిగా ఉన్న జయేంద్ర సరస్వతి శివైక్యం చెందడంతో, ఆయన వారసుడిగా, 70వ పీఠాధిపతిగా శంకర విజయేంద్ర సరస్వతికి పట్టాభిషేకం చేసే ఏర్పాట్లు మొదలయ్యాయి. శంకర విజయేంద్ర సరస్వతి అసలు పేరు శంకర నారాయణన్. కాగా, ఆయన 1969 మార్చి 18న తమిళనాడు తిరువళ్లూరు జిల్లా ఆరణి సమీపంలోని పెరియపాళయం అనే గ్రామంలో జన్మించి, తన 14వ ఏట 1983 మే 29న సన్యాసం స్వీకరించారు. అప్పటి నుంచి జయేంద్ర సరస్వతి వెంటే నడిచారు. ఆయన చుట్టూ వివాదాలు కమ్ముకున్న వేళ, జైలుకు వెళ్లిన వేళ తోడుగా నిలిచారు. దేశమంతా పర్యటించి ఆధ్యాత్మిక బోధనలు చేశారు. యువతను సన్మార్గంలో నడిపించడం, ఉన్నత విద్యా ప్రమాణాలు, భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడం తన లక్ష్యాలని వెల్లడించే శంకర విజయేంద్ర సరస్వతి విదేశీ భక్తుల కోసం పలు ప్రచురణలు తీసుకువచ్చారు. గతంలోనే జయేంద్ర సరస్వతి తన వారసుడిగా శంకర విజయేంద్ర సరస్వతి పేరును ప్రకటించిన నేపథ్యంలో, అతి త్వరలో ఆయనకు పట్టాభిషేకం జరిపి, కంచి మఠం పూర్తి బాధ్యతలను అప్పగించే ఏర్పాట్లు సాగుతున్నాయి.

నోయిడాలో మరీ ఇంత దారుణంగా తాగుతారా?



నోయిడా : నోయిడా వాసులను చూసి ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు. మద్యంపై వారికి ఉన్న ప్రీతి ఏపాటిదో తెలిసి ముక్కున వేలేసుకుంటున్నారు. కేవలం పది నెలల్లో ఏకంగా రూ. 775 కోట్లు విలువ చేసే మద్యాన్ని తాగేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ఇలాగే కొనసాగితే నోయిడాలోని గౌతమ్‌బుద్ధ్ నగర్‌లో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అమ్మకాలు రూ. 930 కోట్లకు చేరుకుంటాయని సూచిస్తున్నారు. తాజా అమ్మకాలు గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి 31 మధ్య జరిగినవి కావడం గమనార్హం. హై ఎండ్ మద్యాన్ని తాగేవారు పెరగడంతో పాటు మద్యం తాగే మహిళల సంఖ్య కూడా పెరగడమే ఇందుకు కారణమని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 2017– 18 ఆర్థిక సంవత్సరంలో ఈ ఏడాది జనవరి చివరి వరకు మొత్తం 66.71 లక్షల లీటర్ల మద్యాన్ని నోయిడా వాసులు గొంతులో పోసుకున్నారు. అమ్ముడుపోయిన వాటిలో 46.22 లక్షల బాటిళ్లు (750 ఎంఎల్) ఐఎంఎఫ్ఎల్ మద్యం కాగా, 123 లక్షల బీరు (650 ఎంఎల్) బాటిళ్లు అమ్ముడుపోయినట్టు ఎక్సైజ్ శాఖ తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే మద్యం విక్రయాలు 11.3 శాతం పెరిగినట్టు అధికారులు తెలిపారు.

ఉగ్రవాదం, మతం ఒక్కటి కాదు




పోరాటానికి శంఖం పూరించిన సందర్భంలో అబ్దుల్లా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'ఉగ్రవాదంపై పోరాటం ఏ మతంపైనా కాదు. అంతకంటే ముస్లింలపైనా కాదు. విద్వేషం, హింస వంటి అంశాలపైనే ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు యుద్ధం జరుగుతోంది. ఈ విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. కొన్ని వర్గాలు కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ మనల్ని తప్పు దారి పట్టిస్తున్నాయి' అని అబ్దుల్లా అన్నారు.

ఈ పోరాటాన్ని ఇస్లాంకు వ్యతిరేకంగా చేస్తున్నట్టు భావించరాదు: నరేంద్ర మోడీ...

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని ఇస్లాంకు కానీ, మరే ఇతర మతానికి కానీ వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా భావించరాదని ప్రధాని నరేంద్ర మోడీ, జోర్డాన్ రాజు అబ్దుల్లా అన్నారు. అమాయక యువతను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చేస్తున్న పోరాటం ఇది అని తెలిపారు. ప్రపంచంలో శాంతిని నెలకొల్పేందుకు భారత్, జోర్డాన్ కలిసి పని చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ, ఇస్లాం మతం బోధిస్తున్నటువంటి మానవత్వాన్ని యువత అర్థం చేసుకోవాలని కోరారు. ప్రతి మతం కూడా మానవ విలువలను బోధిస్తుందని చెప్పారు. ప్రపంచంలోని అన్ని మతాలకు భారత్ ఒక ఊయల వంటిదని ఈ సందర్భంగా మోడీ అన్నారు. 'ఇస్లామిక్ హెరిటేజ్: ప్రమోటింగ్ అండర్ స్టాండింగ్ అండ్ మోడరేషన్' సదస్సు సందర్భంగా మాట్లాడుతూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కాన్ఫరెన్స్‌కు కింగ్ అబ్దుల్లా కూడా హాజరయ్యారు. కింగ్ అబ్దుల్లా మాట్లాడుతూ, రోజూ మనం వింటున్న వార్తలు, మన చుట్టూ జరుగుతున్న విషయాలను చూస్తుంటే మతం పేరుతో మనుషులను వేరు చేస్తున్నట్టు అర్థమవుతోందని అన్నారు. వర్గ వైషమ్యాలను రెచ్చగొడుతున్న వారికి ఇతరుల గురించి ఏమీ తెలియదని మండిపడ్డారు. దేవుడి పేరుతో జనాన్ని విడగొట్టాలనుకోవడం దారుణమని అన్నారు. టెర్రరిజంపై పోరు అనేది మతాల మధ్య పోరాటం కాదని చెప్పారు. ఇస్లాం అంటే రాడికల్ భావజాలం కాదని అన్నారు. మానవత్వం అన్ని మతాలను ఒకటి చేస్తుందని చెప్పారు. భారత్, జోర్డాన్ మధ్య బంధాలు మరింత బలపడతాయని తెలిపారు. రెండోసారి భారత్‌కు రావడాన్ని తాను ఎంతో గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు.

ఇక్కడ మగవారు లేరు...వెళ్లిపో మోహినీ!



బ్యాంకాక్ : ఈశాన్య థాయిలాండ్‌లోని ఓ మారుమూల గ్రామంలో విచిత్ర పరిస్థితి చోటు చేసుకుంది. కొద్ది వారాలుగా ఐదుగురు పురుషులు ఆ గ్రామంలో ఒకే రీతిలో అనుమానాస్పద స్థితిలో మరణించారు. చనిపోయిన ఓ మహిళ దెయ్యంగా మారి తమ ఊరిలోని మగ వారిని తన సుఖం కోసం చంపేస్తోందని ఇందుకు కారణంగా స్థానికులు చెబు తున్నారు. మగవారు నిద్రించేటప్పుడు మోహినీ వారి శరీరాల్లోకి ప్రవేశించి నిద్రలోనే వారికి ఊపిరి సలపకుండా చేసి చంపేస్తోందని వారు ఆరోపిస్తు న్నారు. చంపిన తరువాత వారి ఆత్మలను దెయ్యం తన సుఖాల కోసం తనతో పాటే పై లోకాలకు తీసుకువెళ్లిపోతోందని వారు చెబుతున్నారు. అందువల్ల దెయ్యం నుంచి తమ భర్తలను కాపాడుకునేందుకు ఆ ఊరిలోని భార్యలు పలు మార్గాలను అనుసరిస్తున్నారు. ప్రతి ఇంటి ముందు దిష్టిబొమ్మలను ఉంచుతు న్నారు. అంతే కాక రాత్రి పూట పడుకునే ముందు పురుషులకు ఆడవాళ్ల మాదిరిగా చీరలు కడుతున్నారు. అంటే, చూడడానికి అచ్చం ఆడవారి మాదిరిగా వారిని తయారు చేస్తున్నారు. మరో వైపు తమ ఇళ్ల ముందు ఇక్కడ మగవారు లేరంటూ కొన్ని లేబుళ్లను కూడా అంటిస్తున్నారు. తమ పసువు కుంకుమలను నిలుపుకోవాలనేది భార్యల ఆశ. వారి ఆశ, ప్రయత్నం ఎట్టకేలకు ఫలించినట్లే ఉంది. ఎందుకంటే, దిష్టిబొమ్మలను ఏర్పాటు చేసిన తరువాత ఆ ఊరిలో ఒక్క మగాడు కూడా మరణించలేదట. ఇప్పటి వరకు ఐదుగురు యువకులు ఒకే రీతిలోనే అంటే స్నానం చేసుకుని బెడ్‌పైకి వెళ్లి పడుకుని నిద్రలోకి జారుకోగానే మరణించారని 'డైలీ మెయిల్' పత్రికకు 68 ఏళ్ల నోంగ్ అయూ చెప్పుకొచ్చారు. మగవారిపై మోహినీ దెయ్యం ప్రతీకారం తీర్చుకుంటోందని భయపడిన 90 మంది జనాభా ఉన్న నఖోన్ ఫనోమ్ గ్రామంలోని మహిళలు ఈ రకంగా తమ భర్తలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, హేతువాదులు మాత్రం ఈ భయాలను కొట్టిపారేస్తున్నారు. దెయ్యాలు వంటివి లేవని, ఇదంతా ఒట్టిదేనని చెబుతూ, ప్రజల్లో విశ్వాసాన్ని పాదుకొల్పే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

అప్పుచేసి పారిపోతే ఆస్తుల స్వాధీనమే



మరో బిల్లును కూడా రూపొందిస్తుందని తెలిపారు. జీడీపీ వృద్ధిలో చైనాను దాటేసిన భారత్: గడచిన అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికంలో 7.2 శాతం స్థూల జాతీయోత్పత్తి వృాఎద్ధి రేటును సాధించడం ద్వారా, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ తన తొలి స్థానాన్ని మరోసారి సాధించింది. బుధవారం నాడు విడుదలైన కేంద్ర గణాంకాల ప్రకారం, 2016–17 జూలై – సెప్టెంబర్ తరువాత, ఈ స్థాయిలో వృాఎద్ధి రేటు నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ త్రైమాసికంలో భారత్ 6.9 శాతం వృాఎద్ధిని నమోదు చేయవచ్చని 35 మంది ఆర్థిక వేత్తల అంచనాలను తారుమారు చేస్తూ, చైనాను మించిన వృాఎద్ధిని భారత్ నమోదు చేసింది. ఇదే మూడు నెలల కాలంలో చైనా 6.8 శాతం వృాఎద్ధికే పరిమితమైంది.

కాగా, అంతకుముందు ఏప్రిల్ – జూన్ మధ్యకాలంలో భారత జీడీపీ మూడేళ్ల కనిష్ఠ స్థాయిలో 5.7 శాతానికి పరిమితమైన సంగతి తెలిసిందే. నోట్ల రద్దుతో పాటు, జీఎస్టీ అమలుతో వృద్ధి రేటు మందగించింది. అయితే, ఆ తరువాతి కాలంలో జీఎస్టీ ఫలాలు అందడంతో జూలై – సెప్టెంబర్ త్రైమాసికంలో వృాఎద్ధి రేటు 6.5 శాతానికి మెరుగుపడింది. ఇదే సమయంలో మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృాఎద్ధి తొలుత ప్రకటించిన 6.6 శాతం నుంచి 6.5 శాతానికి సవరిస్తున్నట్టు కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించింది.

ఇక డిసెంబర్ త్రైమాసికంలో ఉత్పత్తి రంగం 8.9 శాతం వృాఎద్ధి రేటును నమోదు చేయగా, వ్యవసాయ రంగం 4.1 శాతం, నిర్మాణ రంగం 6.8 శాతం, ఆర్థిక సేవల విభాగం 6.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. మౌలిక రంగం 6.7 శాతం వృాఎద్ధిని సాధించగా, బొగ్గు, క్రూడాయిల్ ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తి తదితర విభాగాలు గణనీయమైన ప్రగతిని సాధించాయి.ట

పెట్టుబడుల వేటలో రెండోస్థానం

ఉత్తరప్రదేశ్ (ఫిబ్రవరి 21–22)లలో సదస్సులు జరిగాయి. వీటిల్లో మొత్తం రూ.23.67 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 6240 ఒప్పందాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నీ తానై వ్యవహరించారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ భాగస్వామిగా ఉన్నందున ఆ శాఖ మంత్రి సురేష్ ప్రభు, కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు పాల్గొనగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అస్సాం, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. పలువురు కేంద్ర మంత్రులూ పాల్గొన్నారు. పశ్చిమ బంగలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే సదస్సుని ప్రారంభించారు. ఏపీ మినహా మిగతా నాలుగు చోట్లా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ పాల్గొన్నారు. అంతకుముందే ఆయన అమరావతికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో ముఖాముఖి సమావేశమవడంతో ఏపీ సదస్సుకు హాజరవలేదు. ఆ సంస్థ తరవున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ హాజరయ్యారు. ఐదు రాష్ట్రాల్లోను రిలయెన్స్ ఇండస్ట్రీస్ సంస్థ తమ పెట్టుబడుల ప్రణాళికలు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో నేరుగా రూ.15 వేల కోట్లు, బ్రిటిష్ పెట్రోలియం సంస్థతో కలసి మరో రూ.40 వేలకోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలుచేసుకుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకు నిర్వహించిన మూడు సదస్సుల్లో మొత్తం రూ.15,49,960 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 1615 ఒప్పందాలు జరిగాయి. ఉత్తరప్రదేశ్ సదస్సులో వరల్డ్ బెస్టెక్ సంస్థ విద్యుత్ ప్లాంట్‌లు, ఆహారశుద్ధి పరిశ్రమలకు సంబంధించి అత్యధికంగా రూ.90 వేల కోట్లతో, మహారాష్ట్రలో నరెడ్కో సంస్థ స్థిరాస్తి రంగంలో రూ.90 వేల కోట్లతో, పశ్చిమ బంగలో తయారీ, మౌలిక వసతుల రంగాల్లో 1.56 లక్షల కోట్లతో ఒప్పందాలు జరిగాయి. అస్సాంలో భూటాన్ ప్రధాని డాషో త్సెరింగ్ టాబ్‌గే పాల్గొనగా చమురు, సహజవాయు రంగాల్లో ఎక్కువగా పెట్టుబడులు వచ్చాయి.

కేంద్రాని చూసి కాదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నాయకత్వం పై నమ్మకంతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ కంపెనీలు చొరవ చూపుతున్నాయని పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథరెడ్డి తెలిపారు. చిత్తూరులోని టిడిపి పార్టీ కార్యాలయంలో మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు సార్లు భాగస్వామ్య ఒప్పంద సదస్సులు జరిగితే అందులో ఆరు సార్లు చంద్రబాబు హయాం లోనే జరిగాయన్నారు. ఈసారి జరిగిన విశాఖ సమ్మిట్ లో 715 ఒప్పందాలతో రాష్ట్రానికి 4.60 లక్షల వేల కోట్లరూపాయల పెట్టుబడులు వచ్చాయని, 11 లక్షల మందికి ఉపాది అవకాశాలు దక్కుతున్నట్లు వెల్లడించారు. కొంతమంది నాయకులు ఎంఒయుల ప్రకటన ప్రజలను మభ్యపెట్టే లెక్కలుగా ఆరోపిస్తున్నారు. భారతదేశం లోని మిగతా రాష్ట్రాల్లో ఎంఓయూల అమలు శాతం 7 నుంచి 10 మాత్రమే ఉంటే ఆంధ్ర ప్రదేశ్ లో 38 శాతం నుంచి 40 శాతం వరకు ఉందనేది వారు తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రత్యేకంగా పరిశ్రమల రంగంలో ఎంఒయుల అమలు శాతం 55, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 65 శాతం ఉందన్నారు. గత ప్రభుత్వం దెబ్బకు వోక్స్ వాగన్ సంస్ద ఆంధ్రా ప్రభుత్వం తో మాట్లాడడానికి కూడా భయపడుతున్నదని అన్నారు. రాష్ట్రానికొస్తున్న పెట్టుబడులు చంద్రబాబునాయుడు నాయకత్వంపై ఉన్న నమ్మకం తోనే వచ్చాయని, కేంద్రం ప్రభుత్వాన్ని చూసు రాలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ దిగ్గజాల్లో ఐదవ ఆటోమొబైల్ కంపెనీ కియా కోసం భారత దేశం మొత్తం పోటీ పడినా ఏపీకే రావడం చంద్రబాబు విశ్వసనీయతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు చెల్లించిన రూ3.500 కోట్ల ఇన్సెంటివ్స్ ను రాష్ట్ర బడ్జెట్ నుంచే ఇచ్చాన్నామన్నారు. కేంద్రం హోదా ద్వారా గానీ, ప్యాకేజీ ద్వారా గానీ రాష్ట్రానికి ఇన్సెంటివ్స్ ఇస్తే రాష్ట్ర పరిశ్రమలకు చెల్లించిన బడ్జెట్ ను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తామన్నారు. భాగస్వామ్య ఒప్పందం సదస్సులో వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి కాబట్టి ఏపి హోదా అవసరం లేదంటే అది వారి అవివేకం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు నీరు అందించడం వల్లే ఆ ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయన్నారు.

మాకూ హోదా ఇవ్వాల్సిందే...

రాష్ట్ర విభజన సమయంలో ఏపికి ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని నేరవేర్చాలని మంత్రి అమరనాథ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వమని నీతి అయొగ్ చెప్పడంతో నే ప్యాకేజీకి ఒప్పుకున్నామని, అయితే ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు హోదా ఇస్తున్నందున మాకూ ఇవ్వాల్సిందేనన్నారు. భాగస్వామ్య ఒప్పందం సదస్సులో ఎక్కువ పెట్టుబడులు వస్తున్నందున ఏపకి హోదా అవసరం లేదని మిత్ర పక్షం బిజెపి నాయకులు మాట్లాడడం సరైంది కాదన్నారు. ఇక మంత్రి ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్నిరంగాలలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుంటే జగన్ పుల్లలు పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రి పదవికోసం తాపత్రయపడుతున్నాడని తల్లి, చెల్లి, బావ, భార్య అతను అందరూ దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు కావాలని అత్యాశ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నాని ఎమ్మెల్సీ దొరబాబు జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో దారుణం : మంత్రగాళ్ల చేతిలో మహిళ మృతి

జైపూర్ : రాజస్థాన్‌లో దారుణం చోటు చేసుకుంది. అనారోగ్యం పాలైన ఓ 35 ఏళ్ల మహిళను మంత్రాలతో, శాంతి పూజలతో బాగు చేస్తామని నమ్మబలికి చివరకి ఆమె ప్రాణాలు తీశారు ఐదుగురు మంత్రగాళ్లు. వారు అంతటితో ఆగలేదు. ఆమెను తిరిగి బతికిస్తామంటూ 45 రోజుల పాటు ఆమెను గదిలోనే ఉంచి తాళం వేశారు. చివరికి ఆమె సోదరుడు చేసిన ఫిర్యాదుతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. నిందిత మంత్రగాళ్లు ఇప్పుడు ఊచలు లెక్కిస్తున్నారు. పరారీలో ఉన్న వారి నాయకుడిని పట్టుకోవడానికి పోలీసులు వేట ప్రారంభించారు. రాజస్థాన్‌లోని సవాయి మాధోపూర్ జిల్లాలో ఉన్న గంగాపూర్ పట్టణంలో వెలుగు చూసిన ఈ ఘటన వివరాల్లోకి వెళితే, మంత్రగాళ్ల తప్పుడు ప్రయోగాలకు తనువు చాలించిన 35 ఏళ్ల అనిత జనవరిలో అనారోగ్యం పాలైంది. దీంతో తల్లిదండ్రులు ఆమెను మంత్రగాళ్ల వద్దకు తీసుకువెళ్లారు. ఆమెను దుష్ట ఆత్మలు ఆవరించాయని, తాము మాత్రమే ఆమెను తిరిగి మామూలు మనిషిని చేయగలమని మంత్రగాళ్లు నమ్మబలికారు. ఆమెను డాక్టర్ వద్దకు తీసుకువెళ్లకుండా ఆమె కుటుంబాన్ని వారు నిరోధించారు. కానీ, అదే నెల 14న స్పృహ కోల్పోయిన ఆమెను తన రూమ్‌లోనే ఉంచి తాళం వేశారు. అదే సమయంలో ఆమె చనిపోయినట్లు మంత్రగాళ్లకు తెలిసినప్పటికీ, ఆమె త్వరలోనే తిరిగి లేస్తుందని వారు నమ్మకంగా చెప్పారు. వారు అనిత ఇంటిలోనే ఉంటూ ఆమె శరీరం నుంచి సువాసనలు వస్తున్నట్లుగా ఆమె కుటుంబానికి భ్రమ కలిగే రీతిలో ఆ ఇంటిలో ఏవేవో సుగంధ పరిమళాలను వెదజల్లారు. కానీ మంత్రగాళ్ల మాయాజాలంపై అనుమానం వచ్చిన అనిత సోదరీమణుల్లో ఒకరు పక్క ఊరిలో ఉండే తమ సోదరుడికి మొత్తం విషయాన్ని పూసగుచ్చినట్లు వివరించారు. అదే నెల 27న అతని ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

నేటి నుంచి 5 రాష్ట్రాల్లో సినిమాలు బంద్



ఏలూరు, మేజర్‌న్యూస్ : నేటి నుండి దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లోని థియేటర్లలో సినిమాల ప్రదర్శన నిలిపివేయ బడుతుందని ఎపిఎఫ్‌డిసి చైర్మన్ అంబికా కృష్ణ చెప్పారు. ఈ మేరకు దక్షిణ చిత్ర పరిశ్రమ జాయింట్ యా క్షన్ కమిటీ పిలువు ఇచ్చిందన్నారు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు (డీఎస్‌పీ) అధిక మొత్తంలో ధరల వాత వేయడంతో నిర్మా తలు, పంపిణీదారులపై పెద్ద మొత్తం లో ఆర్థిక భారం పడుతున్నదన్నారు. డీఎస్ పీలు థియేటర్లను గుప్పిట్లో పెట్టు కుని కాంట్రాక్టుల పేరుతో భారీ మొత్తాల్ని గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే పలుమార్లు డీఎస్‌పీ యాజమాన్యంతో దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమ జాయింట్ యాక్షన్ కమిటీ చర్చలు జరిపినా ఫలించలేదన్నారు. దీంతో దక్షిణాదిన సినిమా థియేటర్లలో ప్రదర్శనలు నిలిపివేతకు నిర్ణయం తీసు కున్నట్లు అంబికా కృష్ణ చెప్పారు. రెండు నెలల నుంచి డిజిటల్ ధరలు భయంక రంగా పెంచేశారని ఆయన అన్నారు. దీనికి ముందు ఆరు సంవత్సరాల నుంచి పోరాటం చేసినా డిజిటల్ యాజమాన్యాలు దిగిరాలేదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లోనే జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల యాజమాన్యాలతో పలు అంశాలపై చర్చలు జరిపినా అవి విఫలమయ్యాయన్నారు. బంద్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న అన్ని థియేటర్ల యాజమాన్యాలు పూర్తిగా మద్దతు ఇచ్చా యని ఆయన చెప్పారు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, పంపిణీ దారులు అంతా ఒకే తాటిపైకి వచ్చి పోరాటం చేయడానికి సిద్ధమయ్యా రని ఆయన అన్నారు. సినిమా థియేటర్లలో బంద్ ఎన్ని రోజులు కొనసాగు తుందో చెప్పలేమన్నారు. వి.పి.ఎఫ్ రుసుములు కట్టేదిలేదని, సిని మా ప్రకటనలు తమకే ఇవ్వాలని, కమర్షియల్ ప్రకటనలు 8 నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉండకూడదనే నిబంధనలను అమలుచే యాలని పేర్కొన్నారు. ఈ బంద్‌కు దక్షిణాది చిత్రపరిశ్రమలోని అన్ని చలన చిత్ర పరిశ్రమల నుంచి పూర్తిగా మద్దుతు లభించిం దని అంబికా కృష్ణ అన్నా రు. ప్రేక్షకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్టు చెప్పారు.

ఇల్లెందులో కనకయ్యకు ఇబ్బందులేనా?

- పార్టీ మార్పుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందా?
- తన చుట్టూ తిరుగుతున్న వాళ్లవల్లేనే తిప్పలా?
- బయ్యారం ఉక్కు ఏమైంది?
- తులారాం వాగ్దానాలకే పరిమితమా?
- పోడు భూములపై గిరిజన హక్కుల చట్టం చట్టుబండలేనా?



ఖమ్మం-సూర్యప్రతినిధి : ఇల్లెంద్ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోట. ప్రధానంగా న్యూడెమోక్రసీ కేంద్రం. ఇతర పార్టీలకు గెలవటం వల్ల కాక ఆ నియోజకరక వర్గాన్ని దాదాపు వదిలేశాయి. అయినా ఓట్ల లెక్కల కోసం పోటిచేస్తునే వస్తున్నాయి. చాలా కాలం తరువాత కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిచేసిన కోరం కనకయ్య విజయం సాధించారు. అయితే నియోజక వర్గాల పునర్విభజనతో అంతకు ముందు న్యూడెమోక్రసీకి పట్టున్న ప్రాంతాలు వేరే నియోజకవర్గాల్లో కలవటంతోపాటు పార్టీలో చీలికతో పట్టు తప్పింది. దీంతో న్యూడెమోక్రసీ తిరిగి ఈ నియోజకవర్గంపై పట్టు సాధించటం కల్ల అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే కనకయ్య అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిచేసి గెలిచారు. ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్నారు. అధికార టిఆర్‌యస్ అభ్యర్థిగా పోటీచేసి తిరిగి గెలుస్తాడా? అంటే చెప్పలేని పరిస్థితి. వ్యక్తిగా మంచి వాడనే పేరుంది. ఎదో చేయాలనే తాపత్రయం ఉన్న వ్యక్తి కాని ఆచరణ సూన్యం అనే విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీతరుపున పోటిచేసి గెలిచి అధికార టిఆర్‌ఎస్‌లోకి పిరాయించాడనే ఆపవాదును మూట గట్టుకున్నాడు. ఎందుకు పార్టీ మారుతున్నావంటే నియోజకవర్గ అభివృద్ధికోసం అని అందరు చెప్పినట్లుగానే చెప్పారు. కానీ చేసింది లేదనే విమర్శలు ఉన్నా యి. ఒక పార్టీ ద్వారా గెలుపొంది ఆ పదవిని అంతే అట్టిపెట్టుకుని వేరే పార్టీలోకి చేరడం అనైతికం అనేది తెలిసికూడా చేరటం, అధికార పార్టీకూడా దాన్ని పోత్సహించటం అప్రజాస్వామికం అనే అభిప్రాయాలు ఉన్నాయి. ప్రజల్లో కనకయ్య పార్టీ మార్పుపై చర్చ జరుగుతుంది. 2009లో కూడా కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటి చేసి ఓడిపోయారు. కానీ 2014లో తిరిగి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వటంతో విజయం సాధించారు. వ్యక్తిగా కష్టపడే మనస్తత్వం. ప్రజల సమస్యలపై స్పందించేగుణం. కాని ఆయన చుట్టూ ఉండే వాళ్ల వల్లనే ఇబ్బందులు ఏర్పడవచ్చుననే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గ పరిధిలో టేకులపల్లి,కామేపల్లి, ఇల్లెంద్, గార్ల, బయ్యారం, మండలాలు ఉన్నాయి. జిల్లాల పునర్విభజనలో భాగంగా గార్ల, బయ్యారం మండలాలు మహబూబాబాద్ జిల్లాలో కలిశాయి. కామేపల్లి ఖమ్మంజిల్లాలో ఉండగా, టేకులపల్లి,ఇల్లెంద్, మండలాలు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా పరిధిలోకి వెళ్ళాయి. దీంతో ఇల్లెంద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉంది. ఆయా మండలాల్లో సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధి పనుల కోసం మూడు జిల్లాల అధికారులను ఆయన కలవాల్సి ఉంటుంది. ఖమ్మం జిల్లా నుంచి గార్ల, బయ్యారం మహబూబాబాద్ జిల్లాలో కలపటాన్ని ఆ మండలాల ప్రజలు ఇప్పటికి జీర్ణించుకోలేక పోతున్నారు. ఎమ్మెల్యే మాత్రం పనులకోసం మూడు జిల్లా అధికారుల చూట్టు తిరగక తప్పటం లేదు. నియోజకవర్గంలో ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్నా ఎందుకో అసంతృప్తి ఉంది. సింగరేణి కాలరీస్ ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు జరుగటంలేదనే విమర్శలు ఉన్నాయి. ఇల్లెంద్ మునిసిపాలిటీ పెద్దగా అభివృద్ధి చెందలేదు. బొగ్గు గనులు తగ్గిపోతున్నాయి. గతంతో ఇక్కడకు ప్యాసింజర్ రైలు నడిపారు. ప్రస్తుతం అధిగతచరిత్రగానే మిగిలిపోయిఉంది. దాన్ని పునరిద్ధరించాలనే ఇల్లెంద్ ప్రజల కోరిక నేరవేరటంలేదు. ఎన్నికలకు ముందు బయ్యారం ఉక్కు పరిశ్రమ నెలకొల్పుతామని వాగ్దానం చేశారు. మన నాయకులు సరిగా శ్రద్ధ పెట్టడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. బయ్యారంలో బి.ఎన్ గుప్తా తులారాం ప్రాజెక్టు అమలు కు నోచుకోలేదు. ఆ ప్రాజెక్టు నిర్మిస్తామని ఎమ్మెల్యేలు, ఎంపిలు ఎన్నికల్లో వాగ్దానం చేయటం తప్ప ఒరిగిందేమిలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రాజెక్టు కాకుండా 5.80కోట్లతో చెక్ డ్యామ్ నిర్మించటంపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. బయ్యారం పెద్దచెరువు కాలువలు సరిగా లేవు. వాటి దృష్టిపెట్టడంలేదని రైతులు ఆగ్రహంగా ఉన్నారు. గత 50సంవత్సరాలుగా పోడు భూములు చేసు కుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు భూములపై హక్కులు కల్పించేందుకు 2005లో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం తెచ్చింది. ఆ చట్ట ఉన్నా హరితహారం పేరుతో అటవీ భూముల నుంచి గిరిజనులను తన్నితరిమే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టటంపై గిరిజనులు రగిలిపోతున్నారు. నియోజకవర్గంలో 465 కోట్లతో అభివృద్ధి పనులు చేయించానని ఎమ్మెల్యే కోరం కనకయ్య చెబుతున్నారు. అయితే దాంట్లో పర్సంటేజ్ లు ఎన్ని అని విపక్షాలు అడుగుతున్నాయి. వెంట తిరిగేవారు చెడగొడుతున్నారనే ప్రచారం ఉంది. కాంగ్రెస్ నుంచి అరడజను మంది పేర్లు వినిపిస్తున్నా అందులో ఏవరిని హైకమాండ్ నిర్ణయిస్తుందో చెప్పలేని పరిస్థితి. ప్రధాంగా కోయ, లంబాడా, బిసీలు అధికంగా ఉన్న నియోజకవర్గం. లంబాడీలు గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికి వారు గెలి చిన దాఖలాలు లేవు. అధిక సార్లు నూడెమొక్రసీనే గెలిచి రికార్డు సృష్టించింది. ఈ సారి కనకయ్యకు రాచబాట మాత్రం కాదు. ప్రభుత్వ వ్యతిరేకత ఉంటే ఇబ్బందులు తప్పవు అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.


ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీపై సిఎస్ సమీక్ష



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీపై విషయమై గురువారం అమరావతి సచివాలయంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉన్నతా ధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకై వచ్చిన ధరఖాస్తులన్నిటినీ పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి స్థలాల లభ్యతను బట్టి ఇళ్ల స్థలాలు లేదా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మీకోసం పోర్టల్ లో వచ్చిన ధరఖాస్తులన్నిటినీ జిల్లా కలక్టర్లకు పంపి తహసిల్ దార్ల ద్వారా వాటిని పూర్తిగా పరిశీలించి అర్హులైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి ఆప్రకారం ఇళ్ల స్థలాలు లేదా ఇళ్లు నిర్మించి ఇచ్చేదుంకు చర్యలు తీసుకో వాలని సిఎస్ రెవెన్యూ అధికారులకు చెప్పారు. ముఖ్యంగా పట్టణాలు, నగరాలు, మండల కేంద్రాలు లేదా మేజర్ పంచాయితీల్లో స్థలాలు లభ్యత తక్కువగా ఉంటుంది కావున అక్కడ ఇళ్ల స్థలాలకు బదులుగా జిప్లస్ టు ఆపై తరహాలో ఇళ్ల నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సిసిఎల్ఏ అనిల్ చంద్ర వునీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ మీకోసం పోర్టల్ లో ఇళ్ల స్థలాల కోసం 18లక్షల 78వేల,970 ధరఖాస్తులు రాగా ఇప్పటి వరకూ 14వేల 900 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని చెప్పారు. మిగతా ధరఖాస్తులన్నీ పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్ మెహన్ సింగ్, మున్సిపల్ మరియు పట్టణాభివ ద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్,సిసిఎల్ఎ కార్యదర్శులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈనామ్ భూములు రైతులకు అందజేత

ఎపి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్



విజయవాడ, సూర్య బ్యూరో : గడచిన 60 ఏళ్ళగా ఉన్న సుదీర్ఘంగా ఉన్న సమస్యను పరిష్కరించి 655 ఎకరాల ఈనామ్ భూములను 180 మంది రైతులకు అందజేయడం చాల సంతోషంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. మంత్రి డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం సీతనపల్లి గ్రామంలో రైతులకు ఇపాస్ వుస్తకాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి సమస్యను కేంద్రరాష్ట్ర అధికారులతో చర్చించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలనే మహా సంకల్పంతో రైతులు చేస్తున్న ఈనామం భూములకు వారి పేరునే పట్టాలను అందిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా కార్యక్రమంలో ఎస్.సిలు 12, బిసీలు,98, ఓసీలకు 70 మందికి మొత్తం 180 మంది రైతులకు 655 ఎకరాలను పంపిణీ చేసి రైతులకు ఇ.. పాస్ వుస్తకాలను అందజేసామని మంత్రి అన్నారు. సుమారు ఈ భూమి విలువ 200 కోట్లు ఉంటుందని, ఒక్కొఎకరం 25 లక్షల ఖరీదు చేసే ఆస్థిగా రైతులకు అందుతుందని మంత్రి తెలిపారు. ఒక వైపు పర్యావరణాన్ని కాపాడుకునే విధముగా ఫెలికాన్ ఫెస్టివల్ ను నిర్వహించుకున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న 673 మండలాల్లో అత్యంత తలసరి ఆదాయంగా కలిదిండి, కైకలూరు మండలాలు ప్రగతని సాధించాయన్నారు.

ఈ ప్రాంత రైతులు చెరువులు త్రవ్వుకునేందుకు ఎటువంటి పర్మిషన్లు అవసరం లేదని అన్నారు. కోరుకొల్లు నుండి పెదలంక వరకు నీటిని అందించాలనే లక్ష్యంతో కొండంగిలో 11 కోట్లతో ఉప్పుటేరుపై ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా తాడినాడ నుండి వింజరం వరకు, సీతనపల్లి నుండి రామయ్య కాలువ వరకు లిఫ్టులను ఏర్పాటు చేసి నీటిని రైతులకు అందజేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. కైకలూరు నియోజకవర్గ ప్రజలకు లోవోల్టేజి సమస్య లేకుండా నిరంతరం నాణ్యమైన త్రీ పేస్ విద్యుత్ ను సరఫరా చేసేందుకు1400 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసామని మంత్రి తెలిపారు. చిగురుకోటలో 16 కోట్ల విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో రైతులు కరెంటు నిమిత్తం 57 కోట్లు నెలకు డీజల్‌కు ఖర్చు చేసేవారని, నాణ్య.మైన విద్యుత్ సరఫరా వలన 15 కోట్లు మాత్రమే చెల్లిస్తున్నారని 37 కోట్లు రైతులకు ఆదా అయ్యిందన్నారు. కైకలూరులో మరో సబ్ స్టేషన్ మంజూరు అయ్యిందని త్వరలో నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు.

కేసీఆర్‌కు రైతుల వాత తప్పదు

- 4 ఏళ్లలో 4 వేల రైతు ఆత్మహత్యలు
- ఎన్నికలొస్తున్నాయని రైతులపై కపట ప్రేమ
- నకిలీ విత్తనాలతో రైతుల ఆత్మహత్యలు
- అత్యంత విలాసవంతంమైన సీఎంగా కేసీఆర్ కుటుంబం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూ॥ 2 లక్షల రుణ మాఫీ
- అన్ని పంటలకూ మద్దతు ధర చెల్లిస్తాం
- అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం
- ఇంటికో ఉద్యోగం ఏమైంది?
- నిరుద్యోగులకు రూ॥ 3 వేల భృతి అందిస్తాం
- నారాయణఖేడ్ ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్ కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సంగారెడ్డి, మేజర్‌న్యూస్ ప్రతినిధి : సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాచైతన్య బస్సు యాత్ర భారీ బహిరంగ సభ బుధవారం రాత్రి నారాయణఖేడ్‌లోని తహసీల్ మైదానంలో జరిగింది. ఈసభలో టీపీసీసీ చీఫ్ కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళలో సీఎం కేసీఆర్ రైతుల పట్ల కపట ప్రేమ నటిస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగేళ్ళలో నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారిలో ఏ ఒక్కరినైనా సీఎం కేసీఆర్ పరామర్శించారా అని సూటిగా ప్రశ్నించారు. రుణమాఫీ చేస్తానని చెప్పి రైతుల ఓట్లు వేయించుకొని ఆ తరువాత గద్దెనెక్కాక నాలుగు ఏళ్ళుగా రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతూ తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. తాము కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రూ॥ 2 లక్షల వరకు రుణమాఫీని వెంటనే చేస్తామని స్పష్టం చేశారు. డిసెంబరులో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలోనే కేసీఆర్ ఎకరానికి రూ॥ 4 వేలను ఇస్తానని ప్రగల్భాలు పలికి మరోసారి మోసం చేస్తాడని వివరించారు.

ప్రస్తుతం పంటలకు గిట్టుబాటు ధర లేక నకిలీ విత్తనాల బారిన పడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వచ్చే ప్రభుత్వంలో నకిలీ విత్తనాలు లేకుండా చేసి, రైతులకు అన్ని పంటలకు మద్దతు ధర అందించేందుకు అధ్యయనం చేస్తున్నామని ఆయన తెలిపారు.



అర్హులందరికీ ఫించన్ ఇస్తాం

ప్రస్తుతం ఇంటికి ఒక్కరికే ఫించన్ ఇస్తూ ఇళ్ళల్లో గొడవ పెడుతున్నా రన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్ధాప్య ఫించన్ వయస్సును 65 నుండి సడలించి అర్హులందరికీ రూ॥ 1000లను పింఛన్‌గా అంది స్తామన్నారు.

ఇంటికో ఉద్యోగం ఏమైంది?

తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని నిరుద్యోగులను, యువతను నమ్మించిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఊరికొక ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. యువత, నిరుద్యోగులు సరైన సమయంలో కేసీఆర్‌కు గుణ పాఠం చెబుతారన్నారు. నిరుద్యోగులకు రూ॥ 3వేల భృతిని అందిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్‌కు యువత, రైతులు , మహిళలు తగిన బుద్ధి చెబుతారని తన ప్రసంగాన్ని ముగించారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను ఇక్కడి నుండి పంపించండి

నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే, ఎంపీ పదవులు విజయం సాధించేలా అత్యధిక మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ చీఫ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విపక్షనేత షబ్బీర్ అలీ, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ, నేతలు వీహెచ్, సర్వే సత్య నారాయణ, అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ పి.సంజీవరెడ్డిలు ఉన్నారు.



జాతీయ స్థాయి పెయింటింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



విజయవాడ, సూర్య బ్యూరో : మార్చి 2018లో జాతీయ స్థాయిలో జరిగే భూగర్భ జలాలు పరిరక్షణ మరియు కాలుష్య నివారణ పెయింటింగ్ పోటీలకు ఏపీ నుంచి ముగ్గురు పిల్లలు ఎంపిక అయ్యారని జాతీయ భూగర్భ జలాలు శాఖ ఆంధ్ర రీజనల్ సంచాలకులు డి.సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని6.7.8 తరగతులు చదువుతున్న 812 పాఠశాలలుకు చెందిన 1 లక్ష 22,000 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతి పాఠశాల నుంచి 3 చొప్పున విద్యార్థులును ఎంపిక చేసి, వారిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన 50 మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశామన్నారు. ఎంపిక చేసిన ఉత్తమ పెయింటింగ్ విభాగంలో 27 ప్రభుత్వ పాఠశాలలు ఉండడం గర్వకారణం నిలుస్తున్నారని సుబ్బారావు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న 50 మందిలో ముగ్గురు జాతీయ స్థాయిలో జరుగు పోటీలకు పంపడం జరుగుతుందని సుబ్బారావు తెలిపారు. మొదటి స్థానములో విజయవాడలోని ఎన్ఎస్టీ మ్యాథుస్ పబ్లిక్ స్కూల్ కు చెందిన ఆర్.లాష్య శ్రీ, ద్వితీయ బహుమతి చైతన్య పబ్లిక్ స్కూల్, విశాఖ కు చెందిన పైలా మోహిత్, తతీయ బహుమతి తూర్పు గోదావరి జిల్లా ఎర్రపాలెం జెడ్పీ హై స్కూలుకు చెందిన పాలుమాటి సోహంత్‌లు నిలిచారన్నారు. ఇటువంటి పోటీలలో పాల్గొనేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూడా జల సంరక్షణ పట్ల ఎంతో క షి చేస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు.

విజయవాడను సుందర నగరంగా తీర్చిదిద్దండి




అధికారులకు సీఎస్ దినేష్ కుమార్ ఆదేశం

అమరావతి, సూర్య బ్యూరో : విజయవాడకు అన్ని హంగులు సమకూర్చి సుందర నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సచివాలయం 1వ బ్లాక్ మొదటి అంతస్తులోని సీఎస్ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ (వీఎంసీ) అభివద్ధి పనులను సమీక్షించారు. ఈ సంద ర్భంగా సీఎస్ మాట్లాడుతూ విజయవాడను కొంతకాలం రాజధాని నగరంగా భావించి మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని అభివద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించమని చెప్పారు. వచ్చే వర్షాకాలం నాటికి నగరంలో వరద నీరు నిలబడకుండా పారుదల అయ్యే విధంగా కాలువలను ఆధునీకరించాలని ఆదేశించారు. మురుగు కాలువలు, రోడ్లు, ఫుట్ పాత్, త్రాగునీరు, చెత్త తర లింపు, సుందరీకరణ పనులను వేగవంతం చేయాల న్నారు. వచ్చే నెల సమీక్ష నాటికి అన్ని పనుల్లో ప్రగతి కనిపించాలని చెప్పారు. ప్లాస్టిక్ వేస్టేజీని రీసైక్లింగ్, రీ ప్రాసెసింగ్ చేయించాలని సీఎస్ సూచించారు. వరదనీటి పారుదల కాలువల అభివద్ధి పనులు, జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రిన్యూవల్ మిషన్ (ఎఎన్ఎన్ యుఆర్ఎం), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అందరికీ ఇళ్లు(పీఎంఏవై-హెచ్ ఎఫ్ ఏ) పథకాల కింద గహ నిర్మాణాలు, అమత ప్రాజెక్టు, డంప్ యార్డ్, ప్లాస్టిక్ వేస్టేజీ, మెట్రో పనుల గురించి అధికారులు వివరించారు.

నాలుగు జోన్లుగా విభజనకు ప్రతిపాదన

విజయవాడ నగరం సుందరీకరణలో భాగంగా పరిపాలనా సౌలభ్యం కోసం నాలుగు జోన్లుగా విభజించాలని విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ జె.నివాస్ ప్రతిపాదించారు. వీఎంసీ బడ్జెట్‌ను కూడా వివరించారు. నగరం అభివ ద్ధికి అదనపు నిధులు కావాలని కమిషనర్ కోరారు. జోనల్ అధికారుల నియామకం, 51 గ్రామాలు వీఎంసీలో విలీనం, వుష్కరాల పనులు, మోడల్ మున్సిపాలిటీలు తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో మునిసిపల్ పరిపాలన, పట్టణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కె. కరికాల వలవన్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ కె.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పునెం సింగన్న దొర మృతి



పోలవరం, మేజర్‌న్యూస్ : పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం మాజీ ఎమ్మెల్యే వునెం సింగన్న దొర (75) కన్ను మూశారు. ఆయనకు గురువారం అక స్మాత్తుగా గుండెపోటు రావడం తో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపలే సింగన్న దొర మతి చెందారు. 1994-99 మధ్య కాలంలో ఆయన తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. సింగన్న మరణ వార్త తెలుసుకున్న పలువురు నేతలు సంతాపం తెలిపారు. పోలవరం మండలం కొండ్రుకోట గ్రామానికి చెంది న ఈయన 1943లో జన్మించారు. 1994లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా గెలుపొందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈయన మృతికి సంతాప సూచకంగా పోలవరంలో దుకాణాలు మూసి వేశారు. పోలవరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వూనేం సింగన్న దొర హఠాన్మరణం బాధాకరమని ఏలూరు పార్లమెంట్ సభ్యులు మాగంటి బాబు అన్నారు. పోలవరం నియోజకవర్గ అభివ ద్ధికి, పార్టికి అయన చేసిన సేవలు మరువ లేనివన్నారు. అయన ఆత్మకు శాంతి కల గాలని కోరుకుంటూ కుటుంభసభ్యులకు మాగంటి బాబు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం



విజయవాడ, సూర్య బ్యూరో : పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాల్లో ఎల్‌ఈడి లైట్ల ఏర్పాటు పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఈఎస్ఎల్ ద్వారా తూర్పుగోదావరి, చిత్తూరు,అనంతవురం, కడప, విజయ నగరం జిల్లాలోని గ్రామాల్లో ఎల్‌ఈడి లైట్ల ఏర్పాటు చేయనున్నారన్నారు. 5237 గ్రామాల్లో ఎల్‌ఈడి లైట్లను ఈఈఎస్ఎల్ ఏర్పాటు చేయనున్నారన్నారు. ఇప్పటి వరకూ 2,39,105 ఎల్‌ఈడి లైట్లను ఈఈఎస్ఎల్అమర్చారన్నారు. 535 గ్రామ పంచాయతీల్లో నూటికి నూరు శాతం ఎల్‌ఈడి లైట్ల పూర్తి చేశారన్నారు. 2,39,105 ఎల్‌ఈడి లైట్లను 2068 సిసిఎమ్ఎస్ బాక్సుల ద్వారా అనుసంధానం ఈఈఎస్ఎల్ చేసిందన్నారు. ఇప్పటివరకూ 1,13,912 ఎల్‌ఈడి లైట్లను నెడ్ క్యాప్ అమర్చిందన్నారు. ఇప్పటి వరకూ ఏర్పాటు చేసిన ఎల్‌ఈడి బుల్బులను అలర్ట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ విధానానికి అనుసంధానం చెయ్యాలన్నారు. దీని వలన బుల్బులు పనిచెయ్యక పోతే రియల్ టైంలో అలర్ట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారం అందుతుందన్నారు.

సమస్య పరిష్కరించిన తరువాత యాప్ ద్వారా తిరిగి సమాచారం డ్యాష్ బోర్డ్ కి వచ్చేలా అనుసంధానం చెయ్యాలన్నారు. మార్చ్ నెలాఖరు లోవు ఈఈఎస్ఎల్.నెడ్ క్యాప్ కలిపి 7 లక్షల బుల్బులు అమర్చే టార్గెట్ పూర్తి చేయాలన్నారు. 2018 నవంబర్ నాటికి ఈఈఎస్ఎల్ 10 లక్షల ఎల్‌ఈడి లైట్ల ఏర్పాటు పూర్తి చెయ్యాలన్నారు. ఎల్‌ఈడి లైట్ల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యాప్ తయారు చేయనున్నట్లు తెలిపారు మంత్రి నారా లోకేష్.


ఉపాధిహామీ పథకంపై చర్చ...

ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ సంవత్సరం 24 కోట్ల పనిదినాలు పూర్తి చెయ్యాలి అని టార్గెట్ గా పెట్టుకున్నామన్నారు. 19 కోట్ల 8 లక్షల పని దినాలు ఇప్పటి వరకూ పూర్తి చేసామన్నారు. ఇంకా 4 కోట్ల 92 లక్షల పనిదినాలు ఉపాధి కల్పించాలన్నారు. ఈ సంవత్సరానికి 24 రోజులు మ్త్రామే మిగిలాయన్నారు. ఈ 24 రోజుల్లో ప్రతి రోజు 20 లక్షల పని దినాలు టార్గెట్‌గా పెట్టుకొని పని చేయాలన్నారు. ఫీల్డ్ అస్సిటెంట్ల నియామకం వేగవంతం అయ్యింది. మిగిలిన ఫీల్డ్ అస్సిటెంట్ల నియామకం వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. గిరిజనులు ఎక్కువుగా ఉన్న ప్రాంతాల్లో కుటుంబాలు ఉపాధిహామీ పథకం పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల వలన కేవలం 100 రోజుల పనిదినాలు మ్త్రామే కల్పించగలుగుతున్నామన్నారు. గిరిజనులు ఎక్కువుగా ఉన్న ప్రాంతాల్లో 150 రోజుల ఉపాధి కల్పించాలి అనే డిమాండ్గ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనికి అంగీకరించాలి అని,నిబంధన సడలించాలి అని త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి అని నిర్ణయించామన్నారు. 80 కరువు మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో 50 రోజులు అదనంగా పనిదినాలు కల్పించాలి అని జిఓ జారీ చేసామన్నారు. ఈ 80 మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ వేతనదారులకి 150 రోజుల పనిదినాలు వర్తిస్తాయి. అదనంగా 50 రోజుల పనిదినాలు అందరికి కల్పించాలన్నారు మంత్రి నారా లోకేష్. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ రామాంజ నేయులు, నరేగా జాయింట్ కమిషనర్ బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

నేడు టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం

ఎంపీలతో చంద్రబాబు కీలక భేటీ

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాలు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న తరుణంలో శుక్రవారం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. ఉదయం 11గంటలకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం గ్రీవెన్స్‌హాల్‌లో టీడీపీ పార్లమెంటరీ సమావేశం జరగనుంది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై టీడీపీ కేంద్రప్రభుత్వంపై పోరాట బాట పట్టింది. పార్లమెంట్ సమావేశాలలో టీడీపీ అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించనున్నారు. విభజన హామీల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు పార్లమెంట్ బయట, లోపల ఆందోళన చేసిన విషయం తెలిసిందే. అయితే బడ్జెట్ సమావే శాలు వాయిదా పడినందున ఆ పోరాటానికి తాత్కాలికంగా విరామం వచ్చింది. అయితే మళ్లీ ఈనెల 5 నుంచి సమావేశాలు జరగనున్నందున విభజన హామీలతోపాటు రాష్ట్రానికి ప్రకటించిన హామీలన్నింటినీ సాధించేందుకు కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలని, రాష్ట్ర హక్కుల సాధన, వివిధ పార్టీలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీ కేంద్రంపై అవిశ్వాసం పెడతామని ప్రకటించ దంతో ఆ అంశంపైన కూడా చర్చించే అవకాశం ఉంది. వీటన్నింటి నేపథ్యంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం.



కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు

కందులు కొనుగోలు చేయండి

- **మద్ధతు ధరవల్ల రైతులకు 140 కోట్లు అదనపు ఆదాయం**
- **కంది పండించిన రైతులందరికీ ప్రత్యేకంగా కూపన్లు జారీ**
- **ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్**

అమరావతి, సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కందుల క్వింటాల్ కు 5వేల 450రూ.ల మద్ధత్తు ధర ప్రకారం రైతుల నుండి కందులను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలో కందులు కొనుగోలు విషయమై అధికారులతో సమీక్షిస్తూ రైతులు పండించిన కందులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతుల నుండి కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల ద్వారా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రస్తుతం మార్కెట్లో కందులు క్వింటాల్ ధర 4వేల 200 రూ.లుగా ఉండగా కేంద్రం క్వింటాల్ కు 5వేల 450రూ.లుగా మద్ధత్తు ధరను నిర్ణయించినందున మార్కెట్ ధరకంటే 1000రూ.లు పైగా అధికంగా మద్ధతు ధర ఉన్నందున రైతులు వారు పండించిన కంది పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకునేందుకు కృషి చేయాలని సిఎస్ సూచించారు.కందిని పండించిన రైతులు అందరూ వారి పంటను సక్రమంగా మద్ధత్తు ధరకు విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆయన ఆదేశించారు.రైతుల నుండి మద్ధత్తు ధరకు కొనుగోలు చేసిన కందిని ఫౌర సరఫరాలు, సంక్షేమ శాఖలు, విద్యా శాఖలు నిర్దేశిత అక్విజిషన్ ధరల ప్రకారం తీసుకుని మిల్లింగ్ చేయించి కంది పప్పుగా వినియోగించు కునేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. కేంద్రం ప్రకటిచిన మద్ధత్తు ధరవల్ల సుమారు లక్ష మంది రైతులకు 140 కోట్ల రూ.లు అదనంగా ఆదాయం సమకూరుతుందని సిఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. కేంద్రం మరింత కందిని మద్ధత్తు ధరకు కొనుగోలు చేసేలా అనుమతి ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తరువున లేఖ వ్రాయా లని తాను సంబంధిత శాఖ కార్యదర్శితో మాట్లాడతానని చెప్పారు. సమా వేశంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ ఎండి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2017-18 ఖరీఫ్‌లో 2 లక్షల 64వేల హెక్టార్లలో కంది సాగు చేయగా 2లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని వివరించారు. లక్ష మెట్రిక్ టన్నుల కందిని మద్ధత్తు ధరకు కొనుగోలు చేయాల్సిందిగా కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా కేంద్రం 45వేల 200 మెట్రిక్ టన్నులకు అనుమతి వ్వడం జరిగిందని తెలిపారు. ఆ ప్రకారం రాష్ట్రంలో 7జిల్లాల్లో గల 78 కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్ధత్తు ధరకు రైతుల నుండి కందిని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరిం చారు.




ఇందుకు సంబంధించి కంది పండించిన రైతులందరికీ ప్రత్యేకంగా కూపన్లు జారీచేయడం జరిగిందని ఆకూపన్లను చూపి ఆయా కేంద్రాల్లో వారి కంది పంటను మద్ధతు ధరకు విక్రయించు కోవచ్చని చెప్పారు.అదనంగా మరో 55 వేల మెట్రిక్ టన్నుల కందిని మద్ధత్తు ధరకు కొనుగోలు చేయాలని కేంద్రానికి మరలా ప్రతిపాదనలు పంపామని దానిలో కనీసం మరో 25వేల టన్నులకు అనుమతించే అవకాశం ఉంటుందని బావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈసమావేశంలో సిసిఎల్ఏ,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్ మెహన్ సింగ్,మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కరికల వలవన్,ఆర్ధికశాఖ కార్య దర్శి యం.రవిచంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో ముగిసిన తెప్పోత్సవాలు



తిరుపతి, మేజర్‌న్యూస్ : తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలలో చివరి రోజైన గురు వారం స్వామివారి పుష్కరిణిలో శ్రీమలయప్ప స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా సర్వాలం కారభూషితుడై వివిధ రకాల పుష్పాలతో పాటు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఊరేగుతూ భక్తులకు కను విందు చేశారు. కాగా సాయంత్రం 7 గంట లకు ప్రారంభమైన ఈ తెప్పోత్సవంలో స్వామివారు ఉభయ దేవేరులతో కూడి ఏడుమార్లు తెప్పపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. గురువారంనాడు పాల్గుణ పౌర్ణమి కావడంతో స్వామివారి తెప్పోత్సవ వైభవం చంద్రుని దేదీప్య వెలుగులలో దిగుణీకృతమై భక్తులను తన్మయులను చేసింది. చివరిరోజు తెప్పో త్సవాలలో టిటిడి అధికారులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తెప్పో త్సవాలను పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిత సేవ లైన, శ్రీవారి ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. అదే విధంగా గురువారం సాయంత్రం నిర్వహిం చాల్సిన మాస పౌర్ణమి గరుడసేవను కూడ టిటిడి రద్దు చేసింది.

సీఎం చంద్రబాబు వసంతోత్సవ శుభాకాంక్షలు



అమరావతి, సూర్య బ్యూరో : అందరి జీవితం వర్ణమయం కావాలని ఆకాంక్షతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వసం తోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దుష్టశక్తులకు పరాభవం తప్పదన్న సందేశమే హోలీ. దుష్టశక్తు లకు ఓటమి తప్పదని, చెడుపై అంతిమంగా మంచి గెలుస్తుందన్న సందేశాన్నిచ్చే పండుగల్లో హోలీ ఒక ప్రధాన పండుగ అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లోని తెలుగువారికి ఆయన హోలీ, వసంతో త్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రహ్లాదుణ్ణి అంతం చేయాలని భావించిన హోలిక తానే అగ్నిలో అంతమైందన్న పౌరాణిక గాధ ప్రాచుర్యంలో ఉందని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలన్నదే హోలీ పండుగ ఉద్దేశమని ఆయన వివరించారు. కుల, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఐక్యతా భావంతో కలసి ఆడుకునే వసంతోత్సవం హోలీ అని చంద్రబాబు అభివర్ణిం చారు. హోలీ ప్రకతితో అనుసంధానమైన పండుగ అని, ఈ వేడుకల్లో చెట్లు, పువ్వులు, బెరడుతో చేసిన రంగులనే వినియోగించాలని ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు పిలువునిచ్చారు.

ప్రత్యేక హోదా కోసం రాజీలేని పోరాటం

- **ఓటుకు నోటు కేసులో బాబు హెూదాను తాకట్టు పెట్టారు**
- **రాష్ట్ర ప్రజల కోసం వైఎస్ జగన్ నిరంతర పోరు**
- **కలెక్టర్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్‌సిపి భారీ ధర్నా**

ఏలూరు, సూర్యబ్యూరో : రాష్ట్రానికి ప్రత్యేక దా కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల్లు, శాసనమండలి సభ్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక దా కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలువు మేరకు గురువారం స్ధానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అంతకుముందు స్ధానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని రాజ శేఖర రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన భారీ ధర్నాలో ఆళ్ళ నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసమర్ధత వలనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కలేదన్నారు. ప్రత్యేక దా కోసం తమ పార్టీ అధినేత వైయస్






జగన్‌మోహన్‌రెడ్డి గత మూడు ఏళ్లుగా అలుపెరగాని పోరాటం చేస్తున్నా రని, జిల్లాల్లో యువ భేరి సదస్సులు, ఢిల్లీ, గుంటూరులో దీక్షలు చేసారని అన్నారు. పార్టీ ముఖ్యనాయకులు,యంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ నెల 3వ తేదిన రాత్రి ప్రత్యేక రైలులో ఢిల్లీ బయలదేరి వెళతారని, జగన్ పచ్చజెండా ఊపి ధర్నాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని, 5న ఢిల్లిలో మహ ధర్నా నిర్వహిస్తామని ఆళ్ల నాని అన్నారు. చంద్రబాబు ఓటు కు నోటుకు కేసులో ఇరుక్కొని, పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికి పారి పోయి వచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ, రోజుకో మాట మాట్లాడుతూ ప్రత్యేక హోదా సంజివని కాదని, ప్యాకేజీ మంచిదని అన్నారని, ఇప్పుడు కేంద్రం ఏమీ ఇవ్వడంలేదని అంటున్నారని ధ్వజమెత్తారు. జగన్ అడుగులో అడుగు వేస్తామని పోరాటనికి వెనకఅడుగు వేసేదిలేదని నాని స్పష్టం చేశారు. తణుకు మాజీ ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లా డుతూ ప్రత్యేక హోదా వస్తే రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరుగుతుందని ప్యాకేజీ వస్తే కేవలం చంద్రబాబుకి మాత్రమే మేలు జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సంజీవని వంటిదని తొలుత నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి చెబుతూనే ఉన్నారన్నారు. చివరకు అదే నిజమైందన్నారు. ఏలూరు శాసన సభ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ మధ్యాహ్నావు ఈశ్వరీ బలరామ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీ వలనే మేలు జరుగుతుందని ఆనాడు చెప్పారని ఇవ్వుడు మాట మార్చి ప్రత్యేక దా అంటూ కొత్త రాగం అందుకున్నారన్నారు. ఈ ధర్నాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ముదునూరి ప్రసాదరాజు, కొయ్యె మోషేన్ రాజు, ఘంటా మురళీ రామకృష్ణ, తానేటి వనిత, కమ్మ శివరామకృష్ణ, కొఠారు రామచంద్రరావు, కొఠారు అబ్బయ్య చౌదరి, తలారి వెంకట్రావు, గుణ్ణం నాగబాబు, మేకా శేషా బాబు, పాతపటి సర్రాజు, పివిఎల్. నరిశింహరాజు, కవురు శ్రీనివాస్, కొట్టు సత్యనారాయణ, మహ్మద్ ఖైజర్, బొద్దాని శ్రీనివాస్, పైడి భీమేశ్వరరావు, మధ్యా హ్నావు బలరామ్, బండారు కిరణ్‌కుమార్, పుప్పాల వాసుబాబు, బోడా కిరణ్, కిలాడి దుర్గారావు, మోటమర్రు సదానందకుమార్, చెలికాని రాజబాబు, గుడి దేశి శ్రీనివాసరావు, శిరిపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

3న ఇరిగేషన్ దినోత్సవం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీరామకృష్ణయ్య జయంతి రోజైన మార్చి 3న ప్రతి సంవత్సరం ఇరిగేషన్ దినో త్సవంగా గత మూడు సంవత్సరాలుగా జరుపుకోవ టం జరుగును. ఈ సంవత్సరం మార్చి 3వ తేదీ శనివారం ఉదయం పది గంటలకు ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో శ్రీరామకృష్ణయ్య 92 వ జయంతి దినోత్సవాన్ని 16వ ఇరిగేషన్ దినోత్సవంగా జరపటానికి జల వనరుల శాఖ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిధిగా హాజరౌతారు. రామ కృష్ణయ్య రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు కట్టడంలో ముందు చూపుతో వ్యవహ రించిన విధానాన్ని మంత్రి వివరిస్తారు. శ్రీరామకృష్ణయ్య 92 వ జయంతి దినోత్సవానికి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, జల వనరుల శాఖ అధికారులు, రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యులు, నీటి సంఘాల సభ్యులు తదితరులు హాజరవుతారని జలవనరుల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పశుసంపద అభివృద్ధికి ప్రోత్సాహకాలు



మంత్రి కామినేని శ్రీనివాస్

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి అనేక లబ్దిదారులకు ప్రోత్సహిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు మండలం శీతనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభిం చారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయంతో పాటు పశుసంపదను అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రతి లబ్దిదారుడిని ప్రోత్సహిస్తూ పాడి పశువులకు, గొర్రె లకు, ఇతర పశుగణాలకు సబ్సిడితోపాటు ఇన్సూరెన్స్ కూడ కల్పిస్తుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పశువులకు వ్యాధినివారణ టీకాలను అందిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావు, స్వచ్ఛభారత్ వైస్ చైర్మన్ సిఎల్ వెంకట్రావు, ఎఎమ్‌సి చైర్మన్ సామర్ల శివకృష్ణ, జెడ్‌పిటిసి సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, సీతారామరాజు, ఆర్డీవో. యం. చక్రపాణి, కైకలూరు తాహసిల్ధారు శ్రీను నాయక్, స్ధానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

టీడీపీ నేత వై. సుబ్రహ్మణ్యం కుమారుడి

వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కష్ణాలో అనంతపురం జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు వై.సుబ్రహ్మణ్యం కుమారుని వివాహానికి హాజరై వధూవరులను సి.ఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

కొత్తపల్లి సుబ్బారాయుడిని పరామర్శించిన సీఎం



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : అపోలో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మాజీమంత్రి, టిడిపి నేత కొత్తపల్లి సుబ్బారాయుడిని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.

వివాహ వేడుకలకు హాజరైన శిద్ధా రాఘవరావు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవ రావు గురువారం పలు వివాహ వేడుకల్లో పాల్గొ న్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప కుమారుడి వివాహానికి, రాష్ట్ర అటవీ శాఖ లో సీసీఎఫ్‌గా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ కుమారుడి వివాహంలో మంత్రి హాజరైయ్యారు. వధూవరులను రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు ఆశీర్వదించారు.

రైతుల కోసం కోటి 20 లక్షలతో మార్కెట్ యార్డ్


వైద్య ఆరోగ్య శాఖమంత్రి కామినేని శ్రీనివాస్



విజయవాడ, సూర్య బ్యూరో : రైతులు పండించిన ధాన్యాన్ని, ఇతర పంటలను నిలువచేసేందుకు కోటి 20 లక్షలతో కైకలూరు మార్కెట్ యార్డులో గొడౌన్ నిర్మిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. మంత్రి డా. కామినేని శ్రీనివాస్ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న గోదాంను మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావుతో కలసి పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండువేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ చేసే సామర్థ్యం గల ఈ గోదామును ఆరుమాసాల్లో పూర్తి చేస్తా మని మంత్రి అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర వచ్చేంతవరకు గోదాములో భద్రపర్చుకోనేందుకు సౌకర్యంగా ఉంటుందన్నా రు. మార్కెట్ యార్డు చైర్మన్ సామర్ల శివకృష్ణ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో 11 లక్షలతో రెండు ఫిష్ ప్యాకింగ్ షెడ్లను, రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ఒక కళ్యాణమండపాన్ని నిర్మించామని మార్చినెలాఖరున మంత్రి కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ పండు బుజ్జి, ముదునూరి సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదు

- **తండ్రిలాంటి వారిపై విమర్శలు తగవు**
- **నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు**
- **సీఎం కుర్చీ కోసమే జగన్ స్వార్ధ రాజకీయాలు**
- **ఆర్ధిక లోటులోనూ నవ్యాంధ్ర ప్రగతి పథం**
- **రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు**



సూర్య ప్రధానప్రతినిధి, అమరావతి : దేశంలోనే సీనియర్ రాజకీయ నాయ కుడు, తండ్రి వయస్సు ఉన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును ఉద్దే శించి జగన్ వాడుతున్న భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉందని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. తన వయస్సును, ఆరోగ్యాన్ని లెక్క చేయ కుండా రాష్ట్రాభివృద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రిని కఠిన పదజాలంతోత దూషిస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజా కోర్టులో పరాభవం తప్పదని మంత్రి హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదవి కోసం అర్రులు చాస్తున్న జగన్‌కు అది అందని ద్రాక్ష అని అర్థమయ్యే సరికి మతి భ్రమించి ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రం, దేశంలోనే ప్రథమస్థానంలో ఉంటే అవేవీ జగన్‌కు కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు తగిలావు, పట్టిసీమను వ్యతిరేకించావు, పోలవరానికి నిధులు రాకుండా అడ్డుకున్నావు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశాల్లో ప్రచారం చేయించావు, కోర్టుల్లో కేసులు వేయించావు నీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రతి తెలుగోడు తలెత్తుకుని తిరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించి, రాజధాని అమరా వతిని నిర్మించి తీరుతారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఏ విధంగా ఉందో అభివృద్ధి ఫలాలను అందుకున్న నీ పార్టీ కార్యకర్తలను, నాయకులను అడిగో తెలుసుకోవల్సిందిగా మంత్రి హిత బోధ చేశారు. తాను అధికారంలోకి రావడం కోసం అడ్డగోలుగా అలవికాని హామీలు ఇస్తున్న జగన్‌ను ప్రజలు పిట్టల దొరతో పోలుస్తున్నారన్నారు. అవినీతి, అక్రమార్జనే లక్ష్యంగా నీ తండ్రి హయాంలో నీవు సాగించిన అవినీతి క్రీడకు ఎందరో ఉన్నతాధికారులు, వ్యాపారస్తులు బలయ్యారని విమర్శించారు. అసలు 100 రోజుల పాదయాత్ర లో నీవు సాధించేదేమిటి అని మంత్రి శిద్ధా రాఘవరావు జగన్‌ను ప్రశ్నిం చారు. 20 బ్రేకులు, 20 హైదరాబాద్ పర్యటనలతో 100 రోజులు పాదయాత్ర పూర్తయిందని, ప్రజలు తమ సమస్యలను చెబితే పరిష్కార మార్గా లను చూపించాల్సింది పోయి నేను ముఖ్య మంత్రి అయ్యాక పరిష్కరిస్తాను, నేను సీఎం అయ్యాక పరిష్కరి స్తాననడంతో ప్రజలు భిన్నులవుతున్నారని అన్నారు. జగన్ చేస్తున్న పాదయాత్ర ప్రజలు సమస్యల మీద చేస్తున్న పాద యాత్ర కాదు సీఎం కుర్చీయే అజెండాగా జగన్ చేస్తున్న ప్రజావంచన యాత్ర అని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాదయాత్ర చేసినప్పుడు ఆయన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను అప్పటి ప్రభుత్వం దృష్టికి తెచ్చి బాధ్యతాయుత ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారన్నారు. నాలుగు జిల్లాల్లో పాదయాత్ర చేసి మీరు సాధించేదేమిటి? మీ వల్ల ప్రజలకు ఒరిగిందేమిటీ అని మంత్రి ప్రశ్నించారు. బాధ్యతాయుత ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్రానికి రావల్సిన ప్రయోజనాల గురించి మీరు ఎన్ని సార్లు కేంద్రాన్ని నిలదీశారు, ఎన్ని సార్లు మోడీ పేరెత్తారు, ఎన్ని సార్లు రాష్ట్ర సమస్యల గురించి మీరు పాదయాత్రలో మాట్లాడారు అని మంత్రి ప్రశ్నించారు. తన వ్యక్తిగత రాజకీయ లబ్ధికోసం , తన మీద ఉన్న కేసుల మాఫీ కోసం జగన్ ప్రజా వంచన యాత్ర చేస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజల మీద ఉన్న ప్రేమతో కాదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడంలో రాజీ పడబోమని, దీని కోసం ఎన్ని త్యాగాలైన చేస్తామని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.

అసభ్యకరమైన షోలను నిరోధించాలని కోరుతూ సంతకాల సేకరణ




విజయవాడ, సూర్య బ్యూరో : టివి షోలు, సామాజిక మాద్యమాలలో రోజురోజుకు పెరిగిపోతున్న అసభ్యకర షోలను, అశ్లీల వెబ్‌సైట్లను నియంత్రిం చాలని కోరుతూ ఎ.పి.మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ), ఐద్వా సంఘాల ఆధ్వర్యాన గురువారం నగరంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు పెద్దఎత్తున పాల్గొని సంతాకాలు చేయడం ద్వారా తమ నిరసన తెలియజేశారు. అనంతరం మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ జబర్తస్, పటాస్ వంటి పలు షోలలో మహిళలను కించపరిచే విధంగా స్కిట్లు రూపొందిస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల రామ్‌గోపాల్ వర్మ తీసిన జిఎస్‌టి చిత్రాన్ని మహిళా లోకం తీవ్రంగా వ్యతిరేకిం చిన నేపథ్యంలో అతని పై కేసు నమోదు చేసినా కఠిన చర్యలు తీసుకోలే దన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, నాయ కులు తమ్మిన దుర్గ, డి. సీతారావమ్మ, దుర్గాసి రమణమ్మ, ఆర్. అనసూర్య, ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన గుమ్మళ్ల శ్వేత



చింతలపూడి, మేజర్‌న్యూస్ : చింతలపూడి పట్టణా నికి చెందిన గుమ్మళ్ల శ్వేత గ్రూప్-2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. ఈమె ప్రస్తుతం లింగ పాలెం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసి స్టెంట్‌గా పనిచేస్తున్నారు. గతంలో గుమ్మళ్ల శ్వేత సి.ఆర్.రెడ్డి కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశారు. గుమ్మళ్ల శ్వేత ఏస్సీ మహిళ విభాగానికి చెందినప్పటికీ ఓపెన్ క్యాటగిరిలో జోన్2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైయ్యారు. గ్రూప్-2లో లింగపాలెం మండలం భోగోలు గ్రామానికి చెందిన గద్దే శ్రీధర్ డిప్యూటీ తహసీల్దార్‌గా, కలరాయనగూడెం గ్రామానికి చెందిన ఎస్‌కె అహ్మద్ ఏసీటీవోగా ఎంపికైనట్లు చెప్పారు.



మానవీయతకు నెలవు
కంచి జయేంద్ర సరస్వతి



దేశంలోనే విఖ్యాత ఆధ్యాత్మిక వేత్తల్లో ఒకరు జయేంద్ర సరస్వతి. హిందూధర్మ ప్రచారంలో కొన్ని దశాబ్దాల పాటు నిష్కాగరిష్టమైన జీవితాన్ని గడిపిన జయేంద్ర సరస్వతిని నడిచేదేవుడిగా పేరున్న కంచి పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతి తదుపరి **1954** మార్చి **22**లో కంచి పీఠాధిపతిగా ప్రకటించారు. చంద్రశేఖరేంద్ర సరస్వతి అనంతరం పీఠాన్ని అందుకున్న జయేంద్ర పారభౌతికమైన ఆధ్యాత్మవేత్తగా ఎదిగారు. దేవుడి సేవల అంటే సామాజిక సేవ చేయటమేనని భావించి, అందుకు అనుగనుంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, సామాజిక అంశాలపైనా ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. కంచి పీఠం ఆధ్వర్యంలో పలు పాఠశాలలు, ఆసుపత్రులు ప్రారంభించారు. వీటిలో శంకర నేత్రాలయ, పిల్లల ఆసుప్రతి, హిందూ మిషన్ ఆస్పత్రి ఉన్నాయి. మానవ సేవ మాధవ సేవ అని భావించారు కనుకనే ఆయన హయంలో కంచి బలమైన పీఠంగా ఎదిగింది. అయితే గతంలో కంచి పీఠాధిపతులపై ఎన్నడూ లేనివిధంగా జయేంద్ర సరస్వతి చుట్టూ అనేక వివాదాలు కూడా ముసురుకున్నాయి. పెద్ద ఎత్తున ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. నిందలు శిక్షలు అన్నీ పీఠంలోకి ప్రవేశించాయి. పలు కేసులలో కోర్టులు జయేంద్రని నిర్దోషిగా ప్రకటించాయి.



ప్రధాని మోదీతో..



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో



మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మతో



స్వామి ఆశీస్సులందుకుంటున్న జగన్



స్వామితో తమిళ సీఎం పళని సామి

జయేంద్ర సరస్వతి ఈ పేరు వింటేనే ఓ ఆధ్యాత్మిక పరిమళం. అంతకు మించిన సామాజిక దృక్పథం, ఆధ్యాతిక తత్వం కల బోతగా కనిపించే రూపం. వివాదాలెన్ని వచ్చినా చెక్కు చెదరని ధీర త్వం ఆయన స్వంతం. ఈ దేశంలోజగద్గురు ఆది శంకరా చార్యు లు ఐదు హిందూ ధర్మ పీఠాలను స్థాపించారు. వాటిలో గుజరాత్ ద్వార కలోని పశ్చిమాన్వయ మఠం, ఉత్తరాఖండ్‌లోని ఉత్తరాన్మ యు మఠం, కర్ణాటక శృంగేరి మఠం, ఒడిశా పూరీ లోని పూర్వా న్మయ మఠం కాగా ఐదోది కంచి కామకోటి పీఠం అయితే ఈ దేశంలో మిగిలిన ఆ నాలుగు మఠాలకన్నా కంచి కామకోటి పీఠం సుప్రసి ద్ధమై విశ్వ వ్యాప్తంగా కంచి పీఠం పేరును మారు మోగించిన ఆధ్యాత్మిక గురువుగా ఎనలేని పేరు ప్రఖ్యాతులు తెచ్చినది జయేంద్ర సరస్వతి కావటం విశేషం.

1935 జులై 18న తమిళనాడు తంజావురు జిల్లాలో మన్నార్ గుడి సమీపంలోని ఇరులినిక్కీ గ్రామంలో జన్మించారు. జయేంద్ర సరస్వతి అసలు పేరు సుబ్రహ్మణ్యం మహాదేవ అయ్యర్. జగద్గు రువు ఆది శంకరాచార్యులు స్థాపించి, నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కంచి పీఠానికి ఎంతో విశిష్టత ఉంది. ఆ పరంపరలో మనందరినీ తరింప చేసిన. నడచే దేవుడిగా పేరున్న పరమా చార్య చంద్రశేఖరేంద్ర సరస్వతి 1954 మార్చి 24 నుంచి న జయేంద్రను తదుపరి 69వ పీఠాధిపతిగా ప్రకటించారు. చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాభినిష్క్రమణం పీఠాధి పతిగా బాధ్యతలు స్వీకరించి తన పేరును జయేంద్ర సరస్వతిగా పేరు మార్చుకున్నారు.

హైందవ జాతి పరిరక్షణ, ఆది శంకరాచార్య ప్రబోధాలపై ప్రజలను చైతన్య పరచడమే పరమావధిగా ఎంచుకున్న జయేంద్ర సరస్వతి హిందూ మతంపై అపారమైన జ్ఞాన సంపన్నుడిగా పేరున్న వ్యక్తి, ఆతని ప్రసంగాలు అమూల్యాలుగా నిలచాయి. విదేశాల నుంచి భక్తులు వేలాదిగా కంచి మఠానికి వచ్చేవారు. ఆయన అధ్వ ర్యంలొా కంచి పీఠం మరింత ఎత్తుకు ఎదిగిందనే చెప్పాలి. . జయేంద్ర సరస్వతి హయాంలో మఠం తీరుతెన్నులు మారిపో యాయి. తనకున్న ఆధునిక భావాలతో మఠాన్ని కేవలం మతపరైమెనదిగానే కాకుండా ఎన్నో ధార్మిక కార్యక్రమాలతో పాటు మఠం ఆర్థికపుష్ఠికి ఎంతో కృషిచేశారు.

హిందూ పరమ గురువుల నేతృత్వంలో తను నేర్చుకున్న అనేక అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తూ, అందరికీ మార్గదర్శకులయ్యా రు. ఆయన మతపర కార్యక్రమాలే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వర్తించారు. దళితవాడల్లో పర్యటించా రు. ఎన్నో విపత్తులను, అపవాదులను సహనంతో తట్టుకొని, దైవశక్తితో నిష్కళంకులై నిలిచిన మహనీయుడు జయేంద్ర సర స్వతి. ఆది శంకరులు ప్రపంచానికి అందించిన ధర్మపథం, అద్వైత సిద్ధాంత ఆచరణ తరతరాలుగా కంచి పీఠం ద్వారానే జయేంద్ర సరస్వతి ఆ పరంపరను కొనసాగించారు. కంచి పీఠం సారధ్యంలో దేశ వ్యాప్తంగా పాఠశాలలు, కంటి ఆస్ప త్రులు నడుస్తున్నాయి. శంకర పేరుతో పలు రాష్ట్రాల్లో ఆయన శంకర నేత్ర చికిత్సాలయాలను ప్రారంభించారు.

రాజకీయాలతో మమేకమై...

హిందూ మతం అభివృద్ధికి చిహ్నంగా నిలచిన జయేంద్ర సరస్వతి అనేక ఆధునిక భావాలు వ్యక్తం చేసేవారు. అవి ఆయన్ని ఒక్కోసారి రాజకీయ నాయకుడి పాత్రలోకి మార్చేసేవి. నిత్యం పలు పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, అధికార ప్రముఖులు ఆయన వెంట తిరగటం వల్ల ఒక దశలో రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలూ ఎదుర్కొనాల్సి వచ్చింది.

తమిళనాడులో పర్యటించే ఏ జాతీయ నాయకుడైనా చివరకు ప్రధాని, రాష్ట్రపతి, మరెవ్వైరెనా కంచిపీఠాన్ని దర్శించకుండా తిరిగి వెళ్లేవారు కాదు. కంచిపీఠం అంత శక్తిమంతైమెన పీఠం కావడంతో సహజంగానే హిందూ అభిమానులకు అదొాక పుణ్యస్థలంగా మారిపోయింది.

అయోధ్య సమస్య పరిష్కారం వైపు

ఇప్పటికీ దేశానికి సమస్యలా మారిన రామజన్మభూమి – బాబ్రీమసీదు సమస్య పరిష్కారానికి మధ్యవర్తిగా వ్యవహ రించాలని భావించిన జయేంద్ర ఈ విషయమై పలు వర్గా లతో సంప్రదింపులు చేసారు. అటల్ బీహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న 1998–2004 సమయంలో ఆయన అయోధ్య సమస్య పరిష్కారానికి రెండు వర్గాలతో ను చర్చలు జరిపారు. భారతీయ సమాజంలోని అంతర్వై రుధ్య పరిస్థితులను చక్కదిద్దేందుకు కీలకభావజాల భూమి కను ఏర్పరచడమే కాక సమాజంలో శాంతి యుత వాతా వరణ పరిస్థితులు ఏర్పడేందుకు రాజకీయఐక్యతను సాధిం చేందుకు కీలకంగా వ్యవహరించారు జయేంద్ర. అయితే మతం ఉద్వేగాలకు, విద్వేషాలకు లోనవకుండా, తాత్వికత పరిధులు దాటకుండా చూసుకోవలసిన బాధ్యత మఠాలకు ఉందన్న భావన మేరకే మఠాధిపతి నడుచుకున్నారాయన.

ఆరోపణలూ అనేకం

చంద్రశేఖరేంద్ర సరస్వతి హయాంలో ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధికెక్కిన మఠం జయేంద్ర సరస్వతి నేతృత్వంలో సాగుతున్న సామాజిక అభివృద్ధి క్రమంలో ఆయన ఎన్నో ఆరోపణలను ఎదుర్కొనాల్సి వచ్చింది. దీని ప్రభావం కంచి మఠంపై పడి, మఠం పేరు ప్రఖ్యాతులను మసకబారేలా చేసింది.



ఓ హత్య కేసులో నిందితుడిగా జయేంద్ర సరస్వతిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేసిన దృశ్యం (ఫైలు ఫోటో)

ఆయనపై ఒక మహిళ తన పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ చేసిన ఆరోపణలు అప్పట్లో సంచలన మైంది. అలాగే 2004లో కంచిలోని వరదరాజస్వామి దేవాలయ మేనేజర్ శంకరరామన్ హత్యకేసులో నిందితుడిగా ఉండడంతో అప్పటి జయలలితప్రభుత్వం అరెస్టుచేసి జైలుకు పంపింది. కంచిమఠం ఆస్తుల వ్యవహారాలపై వివాదంతో పాటు మెడికల్ కళాశాల విషయంలో అప్పటి తమిళ నాడు ముఖ్య మంత్రికి విభేదాలు వచ్చాయని, తామే స్వయంగా కళాశాల ఏర్పాటుకు సిద్దమైనా సిఎం జయలలితనిరాకరిస్తున్నట్లుజయేంద్ర సరస్వతి ప్రక టించడం మరింత వివాదానికి దారి తీసింది. దీనికి తోడు ఆలయ మేనే జర్ హత్య ఆరోపణలు పెనుదుమారాన్ని రేపాయి. మఠంతో సంబంధం లేని ఆలయ మేనజర్ హత్యకు ఏకంగా 40 లక్షలు సుపారీ ఇచ్చినట్లు జయేంద్రపై వచ్చిన ఆరోపణలు చివరకి ఆతని అరెస్టుకు దారి తీసాయి. సిఎం జయలలిత దీనిని తనకు అను కూలంగా మార్చుకుని ఆయన్ని జైలుకు పంపార ని అప్పట్లో వుకార్లు వచ్చాయి. జయేంద్ర సరస్వతి, విజయేంద్ర సరస్వతితో సహా మరో 21 మందిపై చార్జిషీటు దాఖలు కాగా, దీనిపై విచారణ ప్రారం భించిన పాండిచ్చేరి ప్రత్యేక న్యాయస్థానం 2013 లో అందరినీ నిర్దోషులుగా ప్రకటించడం విశేషం.

మహా సమాధిలోకి...

గత కొంత కాలంగా శ్వాస సంబంధ వ్యాధితో గత కొం తకాలం గా ఆయన బాధపడుతున్న ఆయనని శిష్యబృందం కంచిలోని శంకర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించింది. అయి తే వైద్యానికి శరీరం సహకరించక పోవటంతో చికిత్స పొందు తూ పరిస్థితి విషమించి మహానీర్యాణం చెందారు. హేవిలంబి నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుద్ధ త్రయో దశి నాడు పరమదించినట్లు కంచి పీఠం ధృవీకరించింది. జయేంద్ర సరస్వతి స్వామి శివైక్యం చెందారన్న వార్త కోట్లాది మందికి శరాఘాతమైంది. ఆధ్యాత్మిక పరివ్రాజక సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రజల సందర్శనార్థం జయేంద్ర సరస్వతి పార్థివ దేహాన్ని మఠంలోనే ఉంచారు. కడసారి వీడ్కోలు పలకడా నికి వచ్చిన భక్తులతో కాంచీవురం పోటెత్తింది. పలువురు ప్రము ఖులు నివాళులర్పించారు జయేంద్ర సరస్వతి పార్థివ శరీరా నికి మఠ నియ మాల ప్రకారం ఖననం మాత్రం జరిగాయి. గురు వారం ఉదయం సుమారు 9.50 గంటలకు జయేంద్ర సరస్వతి మహాసమాధిలోకి వెళ్ళిపోయారు. పరమాచార్య చంద్ర శేఖర సరస్వతి మహాసమాధి పక్కనే జయేంద్ర సరస్వతికి మహాస మాధి చేశారు.



నాటి రాష్ట్రపతి కలాంతో



నాటి ప్రధాని వాజ్‌పేయితో

ప్రముఖుల సంతాపం

జయేంద్ర సరస్వతికి జగద్గురు జయేంద్ర సరస్వతి శివైక్యం చెందారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని రాష్టపత్రి రాంనాథ్ కోవింద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక గొప్ప ఆధ్యాత్మిక గురువును దేశం కోల్పో యిందని అన్నారు. కంచి కామకోటి పీఠాధిపతిగా ఆయన ఎంతో మందికి మార్గదర్శకం చేయడంతోపాటు, ఎన్నో సంస్కర ణలకు కారకులయ్యారని ప్రశంసించారు.

జయేంద్ర సరస్వతి భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచే ఉంటా రని ఆయన సేవలు, ప్రజలకు చేసిన మార్గదర్శకాలు కలకాలం నిలిచే ఉంటాయని ప్రధాని మోడీ అన్నారు.

కోట్లాది మందికి ఆయన ఆధ్యాత్మిక మార్గాన్ని చూపారని, హైందవ జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పారని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

స్వామి పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని, ఇలాంటి ఆధ్యాత్మిక గురువును, సంఘ సంస్కర్తను అరుదుగా చూస్తామని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు.

విజయేంద్ర సరస్వతికి పగ్గాలు

జయేంద్ర సరస్వతి మహాభినిష్క్రమణంతో విజయేంద్ర సరస్వతి మఠం పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించారు.

– సత్యగోపాల్, హైదరాబాద్




ఆశీస్సులందుకుంటున్న అమిత్ షా



జయలలితను ఆశీర్వదిస్తూ..



మహా సమాధిలోకి...



తిరుమలలో...

సూర్య సినిమా



చిట్టిబాబు నాట్యస్థలం

2017లో రామ్‌చరణ్ సినిమా ఏదీ విడుదల కాలేదు. 2018లో కూడా అప్పుడే రెండు నెలలు గడిచిపోయాయి. ఇంకా నెల రోజులాగితే కానీ 'రంగస్థలం' విడుదల కాదు. అందుకే ఈలోపు 'రంగస్థలం'కి సంబంధించి ప్రతి డెవలప్‌మెంట్‌ని, అప్‌డేట్‌నీ మెగా ఫ్యాన్స్ ఎంతో శ్రద్ధగా ఆస్వాదిస్తున్నారు. 'ఎంత సక్కగున్నావే' పాటకు పది మిలియన్స్ వ్యూస్ రావడానికి కారణం అదే.

ఈ చిత్రం షూటింగ్ ఇంకా జరుగుతూనే ఉంది' అనే వార్తలు మెగాభిమానులను ఒకింత కలవరానికి లోను చేస్తున్నా.. సుకుమార్ తీసుకుంటున్న ఆ శ్రద్ధంతా క్వాలిటీ కోసమేనని సంబరపడిపోతున్నారు.

దేవిశ్రీప్రసాద్ సంగీత సారథ్యంలో 'రంగస్థలం' ఆడియో అద్భుతంగా రూపొందిందని తెలుస్తుండడం మెగా ఫ్యాన్స్‌కు మరింత సంతోషాన్ని పంచుతోంది. మరో వారం రోజుల్లో ఈ చిత్రంలోని అన్ని పాటలూ విడుదల కానున్నాయి. సమంతా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే ఐటం సాంగ్ చేస్తుండగా, అనసూయ స్పెషల్ క్యారెక్టర్ చేస్తోంది. మార్చి 30న ఈ చిత్రం విడుదల కానుంది!!



మల్కాపురం శివకుమార్ గులేబకావళి కథ



ప్రముఖ నటుడు, దర్శకుడు, నృత్య దర్శకుడు ప్రభుదేవా హీరోగా, హన్సిక హీరోయిన్‌గా, ప్రముఖ నటి రేవతి ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటించిన తమిళ చిత్రం గులేబకావళి. కల్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం కోలీవుడ్‌లో సంక్రాంతికి విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఇప్పుడు ఈ చిత్రాన్ని అదే పేరుతో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై ప్రముఖ నిర్మాత మల్కాపురం శివకుమార్ తెలుగులోకి అనువదిస్తున్నారు. మార్చి 16న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం విశేషాలను ఆయన తెలియజేస్తూ.. 'గులేబకావళి అనే గ్రామంలో నిక్షిప్తమైన నిధి కోసం జరిగే అన్వేషణ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా వుంటుంది. ఇండియాన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవా నృత్యాలు, నటన ప్రధాన హైలైట్‌గా వుంటుంది. మార్చి 16న చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని తెలిపారు.

ప్రభుదేవా, హన్సిక, రేవతి, మన్సూర్ అలీఖాన్, మధు, ఆనంద్‌రాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్టంట్స్: పీటర్ హెయిన్స్, సంగీతం: వివేక్ మెర్విన్, కెమెరా: ఆర్‌ఎస్ ఆనంద్‌కుమార్, ఆర్ట్: కదీర్, పాటలు: సామ్రాట్!!

అదంతా శ్రీదేవి బయోపిక్ కోసమా?



ఒక సినిమాగా తీయడానికి శ్రీదేవి జీవితాన్ని మించిన మంచి కథ ఎక్కడ దొరుకుతుంది? శ్రీదేవి జీవితంలో ఉన్నన్ని మలుపులు.. ఏ సూపర్ హిట్ సినిమాలో ఉంటాయి.

నాలుగేళ్లకే సినీరంగ ప్రవేశం చేసి, టీనేజ్ వచ్చేసరికి దక్షిణాదిలోని నాలుగు భాషల్లోనూ నటించి, పద్నాలుగేళ్ల ప్రాయంలోనే పదహారేళ్ల వయసు సినిమా చేసి, మన వరాలిగా నటించిన ఎన్టీఆర్‌తోనే 'ఆకు చాటు పిందె తడిసె' అంటూ సందడి చేసి, అప్పటి కుర్రాళ్ల గుండెల్లోనే కాదు.. ఈతరం కుర్రాళ్ల గుండెల్లోనూ అలజడి రేపి, దక్షిణాదిలోనే ఉత్తరాదిలో కూడా సూపర్ హీరోయిన్ అనిపించుకొని.. ఫస్ట్ లేడీ సూపర్‌స్టార్ ఆఫ్ ఇండియన్ సినిమా' అనిపించుకొన్న శ్రీదేవిపై సరైన రీతిలో సినిమా తీస్తే అది సూపర్‌డూపర్ హిట్ అవ్వకుండా ఎలా ఉంటుంది?

అందుకే అప్పుడే శ్రీదేవి బయోపిక్‌పై చర్చలు మొదలైపోయాయి. శ్రీదేవి అంత్యక్రియలను దాదాపు వంద కెమెరాలతో చిత్రీకరించడం ఇప్పుడు చర్చనీయాంశమైపోయింది. శ్రీదేవి బయోపిక్ క్లయిమాక్స్ సీన్‌లో ఉపయోగించుకోవడం కోసమే.. ఆ ఘట్టాన్ని వివిధ భంగిమల్లో చిత్రీకించి భద్రపరిచి ఉంటారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

అమితాబ్, షారుక్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, రజనీకాంత్, చిరంజీవి, కమల్‌హాసన్, వెంకటేష్, హేమమాలిని, రేఖ, ఐశ్వర్యరాయ్, సుస్మితాసేన్, కాజోల్, మాధురి దీక్షిత్, దీపిక పదుకొనె వంటి సూపర్‌స్టార్స్ శ్రీదేవి అంతిమ సంస్కారానికి హాజరయ్యారు. దేశం నలుమూలల నుంచి అభిమానులు తండోపతండాలుగా వచ్చారు. ఈ విజువల్స్‌ను మీడియాకు లభ్యం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొన్నారు. ఇవన్నీ నిశితంగా గమనిస్తున్నవాళ్లు వచ్చే శ్రీదేవి వర్ధంతి నాటికి శ్రీదేవి బయోపిక్ రెడీ అయినా ఆశ్చర్యం లేదంటున్నారు!!

క్రేజ్‌కి సాక్ష్యం



శ్రీవాస్-బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా తెరకెక్కుతున్న 'సాక్ష్యం' తాజా షెడ్యూల్ ప్రస్తుతం రామోజీ ఫిలిమ్ సిటీలో జరుగుతోంది. బెల్లంకొండ శ్రీనివాస్ సరసన సెన్సేషనల్ బ్యూటీ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. ఈ డిఫరెంట్ యాక్షన్ ఎంటర్ టైనర్‌ను మే 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తుండగా.. ఈ చిత్రం శాటిలైట్ హక్కులు (తెలుగు, హిందీ) 13.5 కోట్ల రూపాయలకు అమ్ముడవ్వడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. జీ సంస్థ 'సాక్ష్యం' తెలుగు శాటిలైట్ హక్కుల్ని తెలుగు-5.5 కోట్లు, హిందీ-8 కోట్ల రూపాయలకు కొనడం విశేషం!!

కణం నా కెరీర్‌లో కడు ప్రత్యేకం!

-స్పెషల్ ఇంటర్వ్యూలో సాయిపల్లవి




ఛలోతో సూపర్‌హిట్ కొట్టిన నాగశౌర్య, 'ఫిదా', 'ఎంసిఎ' వంటి సూపర్‌హిట్స్ ఇచ్చిన సాయిపల్లవి కలిసి నటించిన చిత్రం 'కణం'. ఎన్.వి.ఆర్.సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. షూటింగ్ పూర్తయిన 'కణం' చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ మార్చి 5న హైదరాబాద్‌లో జరగనుంది. ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని ఎన్‌విఆర్ సినిమా అధినేత చెప్పారు. ఈ సందర్భంగా సాయిపల్లవి మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించింది.

'ఫిదా', 'ఎంసిఎ' చిత్రాల్ని అపూర్వంగా ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. 'కణం' చిత్రం తల్లి, కూతురికి మధ్య ఉండే భావోద్వేగాల ఆధారంగా ఉంటుంది. నేను ఏదైనా సినిమా చేస్తున్నప్పుడు అందులో నా పాత్రకి ఎలా న్యాయం చేయగలను అనేది చూసుకుంటాను. విజయ్‌గారు ఈ కథ చెప్పి, ఇందులో నేను తల్లి పాత్ర చేయాలి అని అడిగినప్పుడు ఈ పాత్ర తాలూకు ఎమోషన్స్‌ని పండించగలనా అనుకున్నాను. ఎందుకంటే ఇలాంటి పాత్ర ఇది వరకు నేను చేయలేదు. విజయ్ గారు, నేను సినిమా గురించి చాలా చర్చించుకున్నాం. ఇందులో నా కూతురిగా కనిపించే వెరోనికాతో చాలా సమయం గడిపాను. తాను నేను నిజంగానే తల్లి, కూతుర్లలాగ కలిసిపోయాం. అందువల్ల సినిమాలో కనిపించే ఎమోషన్స్ చాలా సహజంగా ఉంటాయి.

దర్శకుడు విజయ్‌గారు ఎంతో సహకారం అందించారు. తనకి ఏమి కావాలో స్పష్టంగా తెలిసిన దర్శకుడు ఉన్నప్పుడు మన పని సులువు అయిపోతుంది. విజయ్‌గారికి ఏ సీన్‌కి ఎలాంటి ఎమోషన్ ఉంటే బావుంటుందో బాగా తెలుసు. తల్లి-కూతురు మధ్య సన్నివేశాలు కొంచెం లౌడ్‌గా ఉంటే బాగా పండుతాయి అని అనుకునేదాన్ని. కానీ విజయ్‌గారు సహజంగా ఉండాలనేవారు.

ఈ విషయంలో విజయ్‌గారితో 'నన్ను మీరు యాక్ట్ చేయనివ్వట్లేదు' అని కూడా అనేదాన్ని (నవ్వుతూ). కానీ డబ్బింగ్ సమయంలో సినిమా చూస్తున్నప్పుడు అర్థమైంది.. ఆయన ఎందుకలా అనేవారో. నటిగా ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైంది. ఎంతో ఇష్టపడి చేసాను!!

సూర్యతో పెట్టుకుంటే అంతే




స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, అను ఇమ్మాన్యుయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయం అవుతూ తెరకెక్కుతున్న చిత్రం 'నా పేరు సూర్య-నా ఇల్లు ఇండియా'. కె.నాగబాబు సమర్పణలో.. రామలక్ష్మి సినీ క్రియేషన్స్ బ్యానర్లో శిరీష శ్రీధర్ నిర్మాతగా, బన్నీ వాసు సహ నిర్మాతగా ఈ చిత్రం రూపొందుతోంది.

ఇందులో యాక్షన్ కింగ్ అర్జున్, శరత్ కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో అల్లు అర్జున్‌తోపాటు ముఖ్య తారాగణం పాల్గొంటున్నారు. 14 వ తేదీ వరకు ఈ షెడ్యూల్ జరుగుతుంది. హోళి సందర్భంగా పోస్టర్ ఇంపాక్ట్ రిలీజ్ చేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి... ప్రపంచవ్యాప్తంగా మే 4న విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు. బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్-శేఖర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు!!

డిజటల్ సర్వీస్ ప్రొవైడర్స్ దిగొచ్చేవరకు థియేటర్స్ బంద్

-జెఏసీ చైర్మన్ డి.సురేష్‌బాబు



డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరును నిరసిస్తూ నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల బంద్ పాటించాలని దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళలో థియేటర్లను బంద్ చేస్తున్నట్టు జెఏసీ చైర్మన్ డి.సురేష్‌బాబు తెలిపారు. ఐదు రాష్ట్రాల నిర్మాతల మండలి సంయుక్తంగా ఈ జెఏసీ ఏర్పాటుచేసుకున్నామని ఆయన చెప్పారు. ఆంగ్ల సినిమాలకు వర్చువల్ ప్రింట్ ఫీజు వసూలు చేయడం లేదని, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రాంతీయ చిత్రాలకు మాత్రం వీపీఎఫ్ తగ్గించట్లేదన్నారు. వాటిని తగ్గించే వరకు థియేటర్ల బంద్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఐదు రాష్ట్రాల్లోని నిర్మాతలు, పంపిణీదారులు కూడా మద్దతు ఇచ్చారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ...'కేవలం వీపీఎఫ్ ధరలు ఎక్కువగా ఉండటమే కాదు. చాలా ఇబ్బందులు ఉన్నాయి. కొన్నిసార్లు సినిమా థియేటర్లలో 20 నిమిషాల పాటు ప్రకటనలు వేస్తున్నారు. దీనివల్ల ప్రేక్షకుడు తీవ్ర అసహనానికి గురవుతున్నాడు. సినిమాకు రావడమే ఇబ్బంది అనుకునే పరిస్థితుల్లో జనాలు అడ్వర్టైజ్‌మెంట్‌లను ఇష్టపడటం లేదు. ఇక జనాలకు ఇష్టమైన సినిమా ట్రైలర్‌లను వేయడానికి ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఇలా పలు అంశాల విషయమై చర్చలు మొదలు పెట్టాం. ట్రైలర్లకు తక్కువ తీసుకునేందుకు వాళ్లు ఒప్పుకున్నారు. రేట్లు తగ్గించే విషయంతో సహా, పలు అంశాల విషయంలో ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల్లో నేటి నుంచి థియేటర్లు బంద్ చేస్తాం. తదుపరి జరిగే చర్చలను బట్టి ముందుకు వెళ్తాం. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు ఏర్పాటు చేసిన కొన్నాళ్ల తర్వాత వర్చువల్ ప్రింట్ ఫీజు(వీపీఎఫ్)ను తీసేయాలి. అమెరికాలో అలాగే చేశారు. కానీ, ఇక్కడ ఇప్పటికీ వసూలు చేస్తున్నారు. అయితే దానిని ఎప్పుడు సున్నాకు తీసుకువస్తారని అడుగుతున్నాం. దానికీ వారి వద్ద నుంచి సమాధానం లేదు. ఇప్పటికైతే కొంత తగ్గించారు. ఇంకా తగ్గాల్సి ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో వీపీఎఫ్ రేటు అంతా ఒకటే ఉంది. ఉత్తరాదిలో కొన్ని చోట్ల ఎక్కువ ఉంది. మరికొన్ని చోట్ల తక్కువగా ఉంది. ఇంతకు ముందు మమూలు సౌండ్ టెక్నాలజీ ఉండేది. ఆ తర్వాత డీటీఎస్ వచ్చింది. దాన్ని ఎగ్జిబిటరే పెట్టుకున్నాడు. ఇప్పుడు 'అట్మాస్' అని వస్తోంది. అది కూడా ఎగ్జిబిటరే పెట్టుకున్నాడు. దానికి ప్రత్యేక ఛార్జీ వసూలు చేయలేదు. ప్రొజెక్షన్ సిస్టమ్ మాత్రం వేరెవరో కొత్త వాళ్లు వచ్చి, అది పెట్టేసి వాళ్లు డబ్బులు వసూలు చేయడం మొదలు పెట్టారు. ఒక థియేటర్లో సౌండ్, సినిమా ప్రొజెక్షన్, సీట్లు అన్ని థియేటర్ ఇవ్వాలి. అయితే ఇక్కడ ప్రొజెక్షన్‌ను విభజించి దానికి ప్రత్యేక ఛార్జీ వసూలు చేస్తున్నారు.

'యూఎఫ్‌వో, క్యూబ్ వీళ్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రసాద్‌గారిది పీఎక్స్‌డీ అని ఉంది. ఇండస్ట్రీ ఏమంటే తాను దానికి కట్టుబడి ఉంటానని ఆయన మాకు మాట ఇచ్చారు. ఇవి కాకుండా రాక్స్, అల్ట్రా, ప్రొవిజ్ వంటి చిన్న చిన్నవాళ్లు కూడా ఉన్నారు. అయితే, యూఎఫ్‌వో, క్యూబ్‌లకు 90శాతం వాటా ఉండటంతో వీళ్లతోనే ప్రధానంగా చర్చించాల్సి వస్తోంది.

మేము ఎవరినీ ఎంకరేజ్ చేయలేదు. కొత్తగా పోటీకి ఎవరైనా వస్తామంటే మాత్రం తప్పకుండా ప్రోత్సహిస్తాం."

సినిమాలను ఆపేయాలని మాకు ఎలాంటి దురుద్దేశం లేదు. సినిమా అనేది ఆపకుండా ఉండాలనేదే మా తపన. రేవు ఎవరైనా మాకు వెయ్యి ప్రొజెక్టర్లు, వెయ్యి సర్వర్లు ఇస్తే వెంటనే పెట్టేస్తాం. మాది సమ్మె కాదు. మంచి పరిస్థితుల్లో పనిచేయాలని అనుకుంటున్నాం. అందరికీ న్యాయం జరుగుతుంది. బంద్ చేయటం వల్ల కోల్పోయే నష్టం కన్నా, భవిష్యత్‌లో వచ్చే లాభమే ఎక్కువ. ప్రస్తుతం తెలుగు సినిమా వరకూ బంద్ ఉంటుంది. హిందీ, ఇంగ్లిష్ సినిమాల వాళ్లతో మాట్లాడతాం.

వాళ్లు ఒక వ్యాపారం మొదలు పెట్టారు. లాభాలు రావాలనే ప్రయత్నిస్తారు. మనం కూడా సినిమా తీస్తున్నాం. లాభం రావాలనే చూస్తాం. అది రెండు వైపులా ఉంటుంది. ఇంగ్లిష్ సినిమాకు లేని వీపీఎఫ్ తెలుగు సినిమాకు ఎందుకని మేము ప్రశ్నిస్తున్నాం. చిన్న సినిమాకు పెద్ద లాభం వచ్చేలా కూడా మాట్లాడుతున్నాం.

అగ్రిమెంట్ చేసుకున్నారుగా అనొచ్చు. అప్పుడేం జరిగిందంటే.. కొందరు ఎగ్జిబిటర్లు చూసీ చూడకుండా సంతకాలు చేసేశారు. ప్రొగ్రామింగ్ చేయడం వేరు.. పరికరాలు అమర్చడం వేరు. చాలా మంది ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా, ఎగ్జిబిటర్‌గా, స్టూడియో యజమానులుగా ఇలా పలు పాత్రలు పోషిస్తున్నారు. కేవలం నిర్మాతగా ఉండేవాళ్లు చాలా తక్కువ. డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్‌కు ఇలా ఎవరికి వారికి థియేటర్లు ఉన్నాయి. మనం న్యాయంగా ఉండాలి. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ కేవలం ప్రాసెసింగ్ ఫీజు మాత్రమే చెల్లిస్తారు. ఎగ్జిబిటర్స్ కూడా మావాళ్లే.. వేరే పార్టీలా వచ్చి వేరే రేట్లు తీసుకుంటున్నారు. దాన్ని తీసేయమని కోరుతున్నాం.

మేమంతా చిత్ర పరిశ్రమలో భాగంగానే మాట్లాడతాం. చివరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. గెలుపోటములనే సమస్య ఇక్కడ లేదు. అందరం కలిసి ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లాలి' అని ముగించారు.

ఈ సమావేశంలో జెఏసీ కన్వీనర్ పి.కిరణ్, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ ముత్యాల రామదాసు, డిజిటల్ కమిటీ చైర్మన్ దామోదర్ ప్రసాద్, సి.కల్యాణ్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరువున కె.మురళీ మోహన్, ఏషియన్ ఫిల్మ్స్ సునీల్ నారంగ్, ఆర్కే తదితరులు పాల్గొన్నారు!!



దండుపాళ్యం-4లో మేము నటించడం లేదు

దండుపాళ్యంలో పూజా గాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవి కాలే, రవి శంకర్ మరియు సంజన ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రం విజయవంతం కావటంతో దర్శకుడు శ్రీనివాస్‌రాజు దండుపాళ్యం 2, 3 చిత్రాలు రూపొందించారు. దండుపాళ్యం 3 విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ మూడు చిత్రాలలో పూజా గాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవి కాలే, రవి శంకర్ మరియు సంజన నటించి ప్రేక్షక ప్రశంసలు పొందారు. ఇప్పుడు నిర్మాత వెంకట్ దండుపాళ్యం-4 చిత్రాన్ని నిర్మిస్తున్నాను అని ప్రకటించాడు. ప్రచార చిత్రాన్ని కుడా విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రాలో 1,2,3 చిత్రాల్లో నటించిన పూజా గాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవి కాలే, రవి శంకర్ ముఖ చిత్రాలను విడుదల చేశారు. కానీ పూజా గాంధీ, మకరంద్ మరియు రవి కాలే మేము దండుపాళ్యం 4 చేయటం లేదు అని ప్రకటించడమే కాకుండా.. వీడియోను కూడా విడుదల చేశారు. పూజాగాంధీ మాట్లాడుతూ "నేను దండుపాళ్యం 4 సినిమా చేయటం లేదు. దండుపాళ్యం 4 చిత్రం ఫస్ట్ లుక్‌లో నా అనుమతి లేకుండా నా ఫొటోస్ వాడారు. అలా ఎలా వాడతారు అని పూజ గాంధీ ప్రశ్నిస్తున్నారు. అలాగే మకరంద్ దేశ్‌పాండే, మరియు రవి కాలే కూడా దండుపాళ్యం 4 సినిమా చేయటం లేదు అంటూ వీడియో రిలీజ్ చేశారు!!



నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరిట నామినేషన్?

- 2018 నోబెల్ శాంతి బహుమతికి నామినేషన్
- పేరు చెప్పేందుకు ఇష్టపడని వ్యక్తి ప్రతిపాదన
- మొత్తం 329 నామినేషన్లు

ఓస్లో : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరిట నోబెల్ శాంతి బహుమతికి మోసపూరిత నామినేషన్ వచ్చిందని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని నార్వేజియన్ నోబెల్ కమిటీ తెలిపింది. దీనిపై ఇతర వివరాలు పోలీసు విచారణలో తేలుతాయని కమిటీ స్పష్టం చేసింది. ఏటా నోబెల్ బహుమతికి సంబంధించిన నామినేషన్లు జనవరి 31 లోగా ముగుస్తాయి. వాటికి అభ్యర్థులను నార్వే ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యులు, నోబెల్ గ్రహీతలు, విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రతిపాదించవచ్చు. నామినేట్ అయిన వారి పేర్లను నోబెల్ కమిటీ 50 సంవత్సరాల వరకు రహస్యంగా ఉంచుతుంది. అయితే, నామినేట్ అయినవారు మాత్రం ఆ విషయాన్ని బట్టబయలు చేయవచ్చు. ఇతరులు దానిపై బయటకు చెప్పడం నేరం. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేశారట. పేరు చెప్పేందుకు ఇష్టపడని వ్యక్తి ద్వారా ఈ నామినేషన్ దాఖలైనట్టు తెలుస్తోంది. కాగా, 2018 శాంతి బహుమతి కోసం 329 నామినేషన్లు వచ్చాయని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ బహుమతి గెలుచుకున్న వారి పేర్లను అక్టోబర్ మొదటి వారంలో వెల్లడిస్తారు.

ఈ ఏడాది భానుడి ప్రకోపాన్ని చవిచూడాల్సిందే

- హెచ్చరించిన వాతావరణ శాఖ
- రికార్డు స్థాయికి పెరగనున్న ఉష్ణోగ్రత
- ప్రజలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి
- ఉత్తరాదిన మరింత పెరగనున్న ఉష్ణోగ్రత
- తెలుగు రాష్ట్రాల్లో ఒక డిగ్రీ వరకూ పెరిగే సగటు వేడిమి
- శీతాకాలంలో చాలా తక్కువ వర్షాలు
- సాధారణం కంటే 67 శాతం తక్కువ
- వేసవిలో నీటి ఎద్దడి ప్రమాదం

న్యూఢిల్లీ : ఈ సంవత్సరం వేసవిలో భానుడి భగభగలు ఎన్నడూ లేనంత రికార్డు స్థాయికి చేరనున్నాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ శాఖ సూచిస్తూ, ప్రజలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. సాధారణ ఉష్ణో గ్రతలతో పోలిస్తే దేశవ్యాప్తంగా కనీసం ఒక డిగ్రీ వరకూ వేడి పెరుగుతుందని పేర్కొంది. ఇప్పటికే ఉత్తరాది ప్రాంతాలైన ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతతో పోలిస్తే 1.5 డిగ్రీల వరకూ వేడి పెరిగిందని, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో సగటు ఉష్ణోగ్రతలతో పోలిస్తే 2.3 డిగ్రీల అధిక వేడి నమోదవుతోందని అధికారులు తెలిపారు. దేశంలోని 52 శాతం ప్రాంతంలో ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ముఖ్యంగా మార్చి నుంచి మే మధ్య ఉష్ణోగ్రత రికార్డు స్థాయికి చేరుతుందని, ఈ సమయంలో ప్రమాదకరమైన వేడి గాలులు వీస్తాయని హెచ్చరించారు. కాగా, వాతావరణ శాఖ అధికారుల అంచనా మేరకు ఈ సంవత్సరం ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, ఝార్ఖండ్ పశ్చిమ బెంగాల్, ఒడిశా, తెలంగాణ, మరాఠ్వాడా, విదర్భ, మధ్య మహారాష్ట్ర, కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లో అధిక వేడిమి నమోదు కానున్నది. ఇక తమిళనాడు, దక్షిణ కర్నాటక, కేరళ, రాయలసీమ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నామమాత్రంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో గతంలో నమోదైన వేడిమితో పోలిస్తే ఒక డిగ్రీ వరకూ కోస్తా ఆంధ్రలో 0.6 డిగ్రీల వరకూ వేడిమి పెరగనున్నది. మిగతా ప్రాంతాల్లో సగటు ఉష్ణోగ్రతతో పోలిస్తే సున్నా నుంచి అర శాతం మేరకు మాత్రమే అధిక వేడిమి నమోదు కానున్నది. ఈశాన్య రుతుపవనాలు ఈ సారి చిన్న చూపు చూశాయి. దేశంలో ఈశాన్య రుతుపవన కాలంలో సాధారణ వర్షపాతంలో కురిసింది కేవలం 33 శాతమే. 67 శాతం మేర లోటు వర్షపాతం నమోదైనట్టు భారత వాతావరణ శాఖ గురువారం తెలిపింది. ముఖ్యంగా ఈ ఏడాది మొదటి రెండు నెలల్లో వర్షాలే లేవు. దీనితో రానున్న వేసవిలో తీవ్ర నీటి కరవు



రానున్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు, హిమపాతంలోనూ లోటు నెలకొనడం వాతావరణ నిపుణులను కలవరపరుస్తోంది. శీతాకాలంలో వర్షాలు తక్కువగా ఉండడం, మరీ ముఖ్యంగా ఉత్తర భారత్‌లో ఈ పరిస్థితికి వెస్టర్న్ డిస్టర్‌బెన్సెస్ కారణమని నిపుణులు పేర్కొంటున్నారు.

డోక్లామ్ మళ్లీ హాట్ జోన్ కానుందా?



న్యూఢిల్లీ : వేసవి రాకతో మరోసారి ఇండో- చైనా సరిహద్దు వెంబడి వివాదాస్పద డోక్లామ్ ఉద్రిక్తతలకు కేంద్రం కానున్నదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇరు దేశాలకు చెందిన దళాల కదలికలు మళ్లీ అలజడులు రేపవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితి సున్నితంగా ఉంటుందని, పెట్రోలింగ్, దళాల కదలికలు పెచ్చుమీరతాయని రక్షణ శాఖ సహాయ మంత్రి సుభాష్ భమ్రే హెచ్చరించారు. ఈ వేసవిలో భారత్, చైనాల మధ్య డోక్లామ్‌పై సందిగ్ధత నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా, చైనా, భూటాన్ ఉమ్మడి సరిహద్దు ప్రాంతంలో డోక్లామ్ వద్ద గత ఏడాది భారత్, చైనా మధ్య 73 రోజుల పాటు ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే. డోక్లామ్ వద్ద చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని భారత సేనలు అడ్డగించడం వివాదానికి కేంద్ర బిందువైంది. సరిహద్దుల్లో చైనా సేనలు మోహరించడం ఉద్రిక్తతలకు దారి తీసింది. కాగా, దౌత్యపరమైన సంప్రదింపుల ద్వారా వివాదానికి తాత్కాలికంగా తెర పడింది.

హోలీ సంబరాల్లో బిఎస్ఎఫ్ జవాన్లు



జమ్ము : దేశ భద్రతను కాంక్షిస్తూ నిత్యం సరిహద్దుల్లో పహారా కాసే సరిహద్దు భద్రతా దళ జవాన్లు గురువారం హోలీ సంబరాల్లో మునిగితేలారు. దేశాన్ని కాపాడేందుకు అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ దీటుగా సేవలు అందించే జవాన్లు కొద్దిసేపు సేద తీరారు. జమ్ములోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి బిఎస్ఎఫ్ జవాన్లు ఆటపాటలతో హోలీని సెలబ్రేట్ చేసుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సరిహద్దులో సందడి చేశారు. మిఠాయిలు పంచుకుని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. మరో వైపు దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందంగా రంగుల పండుగ జరుపుకున్నారు.

ప్రధాని ఆహ్వానాన్ని తిరస్కరించిన మల్లికార్జున ఖర్గే

- ఇది ప్రతిపక్షాన్ని తప్పించే ఎత్తుగడగా ఆరోపణ
- నాలుగేళ్ల పాటు ఆలస్యమెందుకని సూటి ప్రశ్న
- సమావేశానికి ప్రధానితో పాటు సీజేఐ, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు

న్యూఢిల్లీ : లోక్‌పాల్ ఎంపిక, నియామకంపై మార్చి 1న ఏర్పాటు చేసిన సమావేశానికి 'ప్రత్యేక ఆహ్వానితుడు'గా హాజరు కావాలంటూ ప్రధాని నరేంద్ర మోడీ పంపిన ఆహ్వానాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే తిరస్కరించారు. ఇందుకు కారణాలను ఆయన ఓ లేఖ ద్వారా ప్రధానికి తెలిపారు. లోక్‌పాల్ నియామకానికి ఉద్దేశించి నిర్వహించే సమావేశానికి తాను హాజరు కాలేనని అందులో పేర్కొన్నారు. లోక్‌పాల్ ఎంపిక ప్రక్రియ నుంచి ప్రతిపక్షాన్ని మినహాయించే ఎత్తుగడ అయినందు వల్ల ఈ సమావేశానికి తాను



హాజరు కానని ఆయన తేల్చి చెప్పారు. 'ప్రత్యేక ఆహ్వానితుడుగా రావాలంటూ పంపిన ఆహ్వానం చూస్తుంటే మొత్తంగా లోక్‌పాల్ ఎంపిక ప్రక్రియ నుంచి ప్రతిపక్షం స్వేచ్ఛా గొంతుకను మినహాయించడానికి తీసుకున్న ఓ సంఘటిత ప్రయత్నంగా అనిపిస్తోంది' అని ఖర్గే అభిప్రాయపడ్డారు. మరో వైపు మోడీ నేతృత్వంలోని ఎన్‌డీయే సర్కార్‌పై కూడా ఆయన విరుచుకుపడ్డారు. లోక్‌పాల్ నియామకాన్ని నాలుగేళ్ల పాటు ఎందుకు ఆలస్యం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో లోక్‌పాల్ చట్టాన్ని ఆమోదించింది. దానిని 2014 జనవరి 16 నుంచి అమలుచేసింది. అవినీతిపై పోరాటం అగదని పదే పదే ప్రకటనలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం దాదాపు నాలుగేళ్లుగా లోక్‌పాల్‌ను నియమించరాదని భావించింది అని ఖర్గే తన లేఖలో మోడీ సర్కార్‌పై మండిపడ్డారు. ఈ సమావేశానికి ప్రధాని సహా భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా హాజరవుతారు.

కమలహాసన్ పార్టీకి సభ్యత్వాల వెల్లువ



చెన్నై : తమిళ నటుడు కమలహాసన్ స్థాపించిన 'మక్కళ్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం)' పార్టీకి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. పార్టీ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన 48 గంటల్లోనే సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభించింది. ఆన్‌లైన్‌లో దాదాపు రెండు లక్షల మందికి పైగా పార్టీలో చేరారని పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ వివరాలను ఆయన బుధవారం వెల్లడించారు. భారత్‌తో పాటు అమెరికా, యూఏఈ, సింగపూర్, యూకే, మలేసియా, సౌదీ అరేబియా, కెనడా వంటి దేశాల నుంచి కూడా పార్టీ వెబ్‌సైట్ ద్వారా పార్టీలో సభ్యత్వం తీసుకున్నారని ఆయన చెప్పారు. కాగా, ఈ నెల 21న మదురైలో కమల్ తన రాజకీయ పార్టీని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. అదే రోజు రాత్రి 7.27 గంటలకు ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అయితే, తాజాగా సభ్యత్వం తీసుకున్న వారిలో తమిళనాడు రాష్ట్రంలో ఓటు హక్కు ఎంత మందికి ఉందన్నది మాత్రం తెలియడం లేదు.

'మా దేశంలో భారత ఉగ్రవాదులు' అంటూ ఐదుగురిని అప్పగించిన యూఏఈ

- మూడు నెలల క్రితం అరెస్ట్
- క్షుణ్ణంగా విచారించిన అరబ్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజన్సీ
- ఐఎస్ మాడ్యూల్స్ గురించి వారికేమీ తెలియదు
- రిక్రూట్‌మెంట్, దాడుల ప్రణాళికలు రచించారు
- వెల్లడించిన యూఏఈ అధికారులు

దుబాయి : భారతీయులుగా ఉండి, తమ దేశానికి వచ్చి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అనుమానంతో ఐదుగురిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం భారత్‌కు తిప్పిపంపింది. అంతకుముందు వారిని అదుపులోకి తీసుకున్న సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజన్సీలు వారిని విచారించిన అనంతరం అబూ ధాబి విమానాశ్రయానికి చేర్చి వారిని భారత్‌కు పంపించి, ఆ విషయాన్ని ఇక్కడి అధికారులకు తెలిపారు. వారిలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రేహాన్ అబీదితో పాటు ముంబయికి చెందిన ఇద్దరు, చెన్నైకి చెందిన ఇద్దరు ఉన్నారని, అందరూ 25 ఏళ్ల లోపు వయసు వారేనని, ఒకరితో ఒకరికి




పరిచయాలు ఉన్నాయని యూఏఈ నిఘా విభాగం వెల్లడించింది. ఇండియాకు వ్యతిరేకంగా పవిత్ర యుద్ధం చేసేందుకు మరింత మందిని చేర్చుకోవాలని వారు ప్రణాళికలు రూపొందించారని, వీలైనన్ని ఎక్కువ దాడులు చేయాలని కూడా ప్లాన్లు వేశారని ఓ అధికారి తెలిపారు. వీరంతా తమ 18, 19 ఏళ్లలోనే హజ్ యాత్ర చేశారని, ప్రతి ఒక్కరికీ ముస్లిం మత నమ్మకాలపై అపార విశ్వాసం ఉందని తెలిపారు. కాగా, ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల యూఏఈ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆపై యూఏఈ, ఇండియా మధ్య జరిగిన ఐఎస్ అనుమానితుల తిరిగి పంపే ఒప్పంద కార్యక్రమంలో ఒకేసారి ఐదుగురిని డిపోర్ట్ చేయడం ఇదే తొలిసారి. గత సంవత్సరం కేరళ, తమిళనాడుకు చెందిన అనుమానిత ఉగ్రవాదులు కొంత మందిని దుబాయి, అబూ దాబి, టర్కీ నుంచి తిప్పి పంపిన సంగతి తెలిసిందే. వారంతా పలు కేసుల్లో నిందితులుగా ఉండడంతో, ఇండియాలో కాలు పెట్టగానే పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. 'రేహాన్ అబిదీ, అతని స్నేహితులను ఉగ్రవాద కార్యకలాపాలపై విచారించాం. ఇండియాలోని ఐఎస్ మాడ్యూల్ గురించిన సమాచారం వారి వద్ద లభించలేదు. అయితే, కొత్త ఉగ్రవాదుల రిక్రూట్‌మెంట్ దాడుల ప్రణాళికలపై వారు చర్చించారని నిర్ధారించాం. మూడు నెలల క్రితం వారిని అరెస్ట్ చేశాం. ఆపై క్షుణ్ణంగా విచారించి, ఇప్పుడు భారత్‌కు అప్పగిస్తున్నాం' అని యూఏఈ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

అయోధ్య వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకుంటేనే మేలు



లక్నో : అయోధ్య వివాదం న్యాయస్థానాల్లో తేలేది కాదని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు పండిట్ రవిశంకర్ అన్నారు. అయోధ్య వివాదానికి దూరంగా ఉండాలని రవిశంకర్‌ను బాబ్రీ యాక్షన్ కమిటీ కోరిన నేపథ్యంలో ఆయన స్పందిస్తూ, అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని ముస్లింలు పెద్దగా వ్యతిరేకించడం లేదని అన్నారు. అయోధ్య వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకుంటే మేలని ఆయన అభిప్రాయపడ్డారు. లేని పక్షంలో కోర్టులో కేసును ఓడిపోయిన వారు తొలుత తీర్పును అంగీకరించినా, భవిష్యత్ లో దీనిపై గందరగోళం సృష్టించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. బాబ్రీ మసీదు- రామ జన్మభూమి కేసులో తుది విచారణను గత డిసెంబర్ 5న సుప్రీం కోర్టు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ప్రతీకారం తీర్చుకున్న భారత సైనికులు



జమ్ము : అనునిత్యం కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడవడం, సరిహద్దుల్లో కల్లోలం సృష్టించడం, భారత సైనికులను కిరాతకంగా హతమార్చడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న పాక్ ఆర్మీపై భారత జవాన్లు ప్రతీకారం తీర్చుకున్నారు. జమ్ము కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద మన సైనికులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు పాక్ రేంజర్లు హతమయ్యారు. ఇరు వైపుల నుంచి ఎదురెదురు కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మరో వైపు, బందిపొరాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాదిని సైనికులు మట్టుబెట్టారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు సమాచారం అందడంతో అక్కడకు వెళ్లిన సైనికులు ఈ ముష్కరుడిని కాల్చి చంపారు. మిగిలిన ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు.

కుర్చీలో కూర్చునే క్రికెట్ ఆడిన కరుణానిధి

- తెగ వైరల్ అవుతున్న వీడియో
- మునిమనవడితో క్రికెట్ ఆడిన కరుణానిధి
- చక్రాల కుర్చీలో కూర్చునే బౌలింగ్
- ఫీల్డింగ్ చేసిన బంధువులు



చెన్నై : తమిళనాట డీఎంకే అధినేత, భారత రాజకీయాల్లో కురువృద్ధుడి వంటి కరుణానిధి ఏం చేసినా సంచలనమే. తాజాగా ఆయన తన మనవడితో క్రికెట్ ఆడిన వీడియో ఒకటి నెట్టింట తెగ వైరల్ అవుతోంది. క్రికెట్ ఆడేందుకు ఆయన ఏ మైదానానికో వెళ్లలేదు సుమండీ. తన ఇంటిలోనే, తన చక్రాల కుర్చీలో కూర్చునే ఆయన ఆడారు. తన మునిమనవడు బ్యాటు పట్టుకుని ఆడుతుంటే, సరదాగా బౌలింగ్ చేశారు. ఇంటిలోని ఆయన బంధువుల్లోని ఇద్దరు మహిళలు ఫీల్డింగ్ చేస్తూ, బాల్‌ను కరుణానిధికి అందించారు. కరుణానిధి ఆరోగ్యం క్షీణించిందని వస్తున్న వదంతులకు ఈ వీడియో చెక్ చెప్పగా, డీఎంకే అభిమానులు తమ నేత బాగానే ఉన్నారని ఊరట చెందుతున్నారు.

మోడీ, మాల్యాలా పారిపోలేక ఆత్మహత్య చేసుకున్న గుజరాత్ యువ వ్యాపారి

- గుజరాత్‌లో వస్త్ర వ్యాపారం చేస్తున్న విజయ్ కుటుంబం
- నష్టాలు రావడంతో అప్పులు చేసిన విజయ్
- తీర్చే దారి కనిపించక భార్యా, బిడ్డతో కలసి ఆత్మహత్య

సూరత్ : లలిత్ మోడీ, విజయ్ మాల్యా, నీరవ్ మోడీ... వీరందరి మధ్య ఉన్న సంబంధం ఏమిటో తెలుసుగా? ఇండియాలో నేరాలకు పాల్పడి, బ్యాంకులను మోసం చేసి విదేశాలకు చెక్కేసి దర్జాగా బతుకుతున్న వారు. ఇక ఇండియాలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న వారు ఎందరో ఉన్నారని, వారందరినీ బయటకు తీయాలన్న డిమాండ్ పెరుగుతున్న వేళ, గుజరాత్‌కు చెందిన ఓ యువ వ్యాపారి తన భార్య, నాలుగేళ్ల కుమారుడితో కలసి ఓ అపార్ట్‌మెంట్ 12వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన సూరత్‌లో తీవ్ర కలకలం రేపింది. వస్త్ర వ్యాపారంలో రాణించలేకపోయిన విజయ్ వాఘాసియా (35) తన భార్య రేఖ (30), కుమారుడు వీర్ (4)లతో కలసి ఈ పనికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. యోగి చౌక్‌లోని మెజిస్టిక్



అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న ఆయన వ్యాపారంలో విజయం సాధించడంలో విఫలం అయ్యారని, చేసిన అప్పులు తీరే దారి తెలియక ఇంత దారుణానికి పాల్పడ్డారని వెల్లడించారు. ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ, లేఖను రాసుకుని తన జేబులో పెట్టుకున్న విజయ్ తన కుటుంబం మరణానికి ఎవరూ కారణం కాదని, తన ఆర్థిక సమస్యలు తీరే దారి తెలియకే ఈ పని చేశానని, తన తరువాత తన సోదరుడికి వ్యాపార బాధ్యతలు అప్పగిస్తున్నానని చెప్పాడు. పారిపోయి పరువు పోగొట్టుకోవడం ఇష్టం లేకే ఆయన ఈ పని చేశారని గుజరాత్ మీడియాలో ప్రత్యేక కథనాలు ప్రసారం అవుతున్నాయి.

ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేసి రాజీనామా చేసిన వైట్ హౌస్ డైరెక్టర్ మిస్ హోప్ హిక్స్




వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన విమర్శలు చేస్తూ, వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మిస్ హోప్ హిక్స్ తన పదవికి రాజీనామా చేశారు. ఎక్కువ కాలం ట్రంప్ సహాయకురాలిగా ఉన్న 29 ఏళ్ల హోప్ హిక్స్ మాజీ మోడల్ కాగా, ఆమెను ట్రంప్ ఏరికోరి నియమించుకున్నారు. గడచిన ఏడాది వ్యవధిలో శ్వేత సౌధంలోని కమ్యూనికేషన్స్ విభాగానికి నలుగురు డైరెక్టర్లు మారిన సంగతి తెలిసిందే. రాజీనామాకు ముందు హోప్ హిక్స్ తన సన్నిహితులతో మాట్లాడుతూ, ట్రంప్ కోసం రోజూ శుద్ధ అబద్ధాలు ఆడలేక పోతున్నానని, అందువల్లే రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు. కాగా, వైట్ హౌస్ నుంచి నిత్యమూ పత్రికా ప్రకటనల విడుదల, మీడియా సమావేశాల నిర్వహణ, వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో వచ్చే వార్తల సమీకరణ వంటి కీలకమైన బాధ్యతలను కమ్యూనికేషన్స్ విభాగం చూసుకుంటుంది.

ఖుష్బుకు ఊహించని పరాభవం

చెన్నై : ప్రముఖ సినీ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ ఊహించని పరాభవాన్ని ఎదుర్కొన్నారు. ఆమె ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు కోడిగుడ్లు, టమోటాలతో దాడి చేశారు. వివరాల్లోకి వెళితే, 2015లో స్త్రీల మానం గురించి ఆమె కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమెపై కేసులు నమోదయ్యాయి. కేసు విచారణకు గాను ఆమె తమిళనాడులోని మేటూర్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కారుపై దాడి జరిగింది. విచారణ సమయంలో ఖుష్బూను మేజిస్ట్రేట్ కొన్ని ప్రశ్నలు వేశారు. ఆమె చెప్పిన సమాధానాలను విన్న తరువాత తదుపరి విచారణను మార్చి 6కు వాయిదా వేశారు.

ఈ ప్రపంచంలో ఎవరూ శాశ్వతంగా ఉండిపోరు

'వాళ్ల ఇళ్లలో బాత్ టబ్‌లు ఉండవు'



దుబాయి : సినీనటి శ్రీదేవి మృతిపై రకరకాల కథనాలు ప్రసారం చేస్తూ, ఊహాగానాలతో వార్తలు రాస్తూ భారతీయ మీడియా ఎంతటి హడావుడి చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ దుబాయికి చెందిన దిగ్గజ మీడియా 'ఖలీజ్ టైమ్స్' భారతీయ మీడియాపై తీవ్ర విమర్శలు చేసింది. శ్రీదేవిని భారతీయ మీడియానే హత్య చేసిందంటూ ఓ కథనం రాసింది. శ్రీదేవి మృతిపై అత్యుత్సాహం, అసత్య కథనాలు ప్రచారం చేశారని పేర్కొంది. అంతే కాదు, భారత్‌లోని చాలా మంది ఇళ్లలో బాత్ టబ్‌లు ఉండవని పేర్కొంటూ వాటి వాడకం గురించి వారికి తెలియదని ఎద్దేవా చేసింది. బాత్ రూమ్‌లోకి వెళ్లి టబ్‌లో రిపోర్టర్లు దిగి అక్కడి నుంచి రిపోర్టింగ్ చేస్తూ భారతీయ జర్నలిస్టులు విపరీతంగా ప్రవర్తించారని విమర్శలు గుప్పించింది. శ్రీదేవి మృతిపై సుబ్రహ్మణ్య స్వామి, అమర్ సింగ్ చేసిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ విమర్శించింది. శ్రీదేవి మృతి చెందినప్పటి నుంచి తమ వార్త సంస్థ ప్రతినిధులు వాస్తవ సమాచారాన్ని అందించేందుకు ప్రయత్నిస్తే, భారతీయ మీడియా మాత్రం సమాచారాన్ని వక్రీకరిస్తూ చూపిందని తెలిపింది. శ్రీదేవి ప్రమాదవశాత్తు మృతి చెందారని ఆరోగ్య శాఖ ప్రకటించినప్పటికీ భారత మీడియా ఎన్నో అసత్యాలను ప్రచురించిందని పేర్కొంది.

- శ్రీదేవి మృతిపై అమితాబ్ గుర్తు చేసిన కవిత
- అలా అని నీలా ఇంత తొందరగా లోకాన్ని విడిచి వెళ్లిపోరు
- ఈ సమయంలో ఈ కవితను ప్రస్తావించడం సరైంది
- గతంలో కైఫీ ఆజ్మీ రాసిన కవితను పోస్ట్ చేసిన అమితాబ్
- ఎన్ని సార్లు ఫోన్ చేసినా, బోనీ ఏడుస్తూనే ఉన్నాడు
- నటుడు, నిర్మాత సతీష్ కౌశిక్
- బోనీ, నేను 30 ఏళ్లుగా మంచి స్నేహితులం
- అంతిమ యాత్రకు ఇంత మంది రావడం ఎన్నడూ చూడలేదు
- శ్రీదేవి ఓ అత్యుత్తమ తల్లి

ముంబయి : అతిలోక సుందరి శ్రీదేవి హఠాన్మరణం పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ విషాదంపై కొందరు సినీ ప్రముఖులు కవితలు కూడా రాసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ రెండు లైన్ల కవితను ట్వీట్ చేసి, ఈ సమయంలో ఈ కవితను ప్రస్తావించడం సరైంది అని పేర్కొన్నారు. 'ఈ ప్రపంచంలో ఎవరూ శాశ్వతంగా ఉండిపోరు. అలా అని నీలా ఇంత తొందరగా లోకాన్ని విడిచి వెళ్లిపోరు' అని ట్వీట్ చేశారు. గతంలో ప్రముఖ కవి కైఫీ ఆజ్మీ ఈ కవితను రాశారు. ఆ కవితనే ఈ సందర్భంగా అమితాబ్ పోస్ట్ చేశారు. కాగా, శ్రీదేవి అంతిమ సంస్కారాలు బుధవారం ముంబయి విల్లే పార్లేలోని సేవా సమాజ్ శ్మశాన వాటికలో ముగిసిన విషయం విదితమే.

శ్రీదేవి మరణవార్త వినగానే నమ్మలేక పోయానని బాలీవుడ్ నటుడు, నిర్మాత



సతీష్ కౌశిక్ అన్నారు. విషయాన్ని తెలుసుకుందామని వెంటనే బోనీ కపూర్‌కు ఫోన్ చేశానని, అయితే, పెద్ద పెట్టున ఏడుపు తప్ప తనకు మరేమి వినిపించలేదని చెప్పారు. తాను ఎన్ని సార్లు ఫోన్ చేసినా బోనీ మాట్లాడలేదని, అలా ఏడుస్తూనే ఉన్నారని తెలిపారు. చివరకు తానే ఫోన్ కట్ చేశానని అన్నారు. గత 30 ఏళ్లుగా బోనీ, తాను ఇద్దరం మంచి స్నేహితులమని, అందుకే అతనికి నేరుగా ఫోన్ చేశానని చెప్పారు. బోనీ ఉన్న పరిస్థితిని చూసి తాను తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వ్యక్తి అంతిమ యాత్రకూ ఇంత మంది జనం రావడం తాను చూడలేదని సతీష్ కౌశిక్ అన్నారు. శ్రీదేవి మరణంతో దేశమంతా శోకసంద్రంలో మునిగిపోయిందని చెప్పారు. ఆమె మరణం ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపిందని అన్నారు. ఒక మంచి తల్లిగా ఉండడం ఆమెకు ఎంతో ఇష్టమైన వ్యాపకమని చెప్పారు. ఇద్దరు కుమార్తెల విషయంలో ఆమె అత్యుత్తమమైన తల్లిగా నిరూపించుకున్నారని అన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
2 మార్చి 2018
సూర్య స్పోర్ట్స్

కొత్త ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నా : రాహుల్



ముంబయి : ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడిన ఆటగాడు కేఎల్ రాహుల్. ఈ ఏడాది ఆటగాళ్ల కోసం నిర్వహించిన వేలంలో రూ.11కోట్లకు కింగ్స్ ఎలెవన్ పంజాబ్ రాహుల్‌ను దక్కించుకుంది. ఐపీఎల్‌లో రాహుల్ వికెట్ కీపర్‌గానూ బాధ్యతలు నిర్వహించాడు. విజయ్ హజారే ట్రోఫీ దక్కించుకున్న కర్ణాటక జట్టులో రాహుల్ కూడా సభ్యుడు. తాజాగా రాహుల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..ఈ ఏడాది కొత్త ఫ్రాంఛైజీకి ఆడుతున్నాను. జీవితంలో ఇలాంటి ఊహించని ప్రయాణాలు చేయడం సర్వ సాధారణం. బెంగళూరు, హైదరాబాద్ జట్ల నుంచి చాలా నేర్చుకున్నాను. అలాగే సహచర ఆటగాళ్లు, స్టాఫ్ నుంచి మద్దతు దక్కింది. ఏ జట్టు తరఫున ఆడినా మన ఆట తీరు అయితే మారదు. జట్టు విజయాల కోసం మంచి ప్రదర్శన చేయాలి. త్వరలో పంజాబ్ జట్టుతో కలిసి పని చేస్తాను. ఈ కొత్త ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాను. వీలైనంత వరకు గాయాలకు దూరంగా ఉండి టోర్నీలో ఎక్కువ మ్యాచ్‌లు ఆడాలని అనుకుంటున్నాను అని రాహుల్ తెలిపాడు.

అశ్విన్‌తో కలిసి పని చేస్తా : అక్షర్ పటేల్



న్యూఢిల్లీ : ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ సారథి రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి పని చేస్తానని అక్షర్ పటేల్ తెలిపాడు. ఈ ఏడాది ప్లేయర్ రిటెన్షన్‌లో పంజాబ్ జట్టు రూ. 6.75 కోట్లతో తన వద్దే అట్టిపెట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆ జట్టు మెంటార్ వీరేంద్ర సెహ్వాగ్ ఈ ఏడాది ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ కెప్టెన్‌గా రవిచంద్రన్ అశ్విన్‌ను ఎంపిక చేసినట్లు వెల్లడించాడు. కెప్టెన్‌గా అశ్విన్‌ను ఎంపిక చేయడంపై తాజాగా అక్షర్ పటేల్ మాట్లాడుతూ..నేను భారత జట్టులో అరంగేట్రం చేసినప్పటి నుంచి నాకు అశ్విన్ తెలుసు. తెలిసిన వ్యక్తితో కలిసి పని చేయడం మనకెప్పుడు లాభదాయకమే. అశ్విన్ విషయంలోనూ అంతే. అశ్విన్ అటాకింగ్ బౌలర్. వికెట్లు తీయడం అతని రోల్. ప్రత్యర్థి జట్టు బ్యాట్స్‌మెన్లు పరుగులు సాధించకుండా, ఒత్తిడి పెంచడం నా పని. గతంలోనూ మేమిద్దరం ఇదే చేశాం. ఇదే పద్ధతిని ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ విజయాల కోసం కొనసాగిస్తాం అని తెలిపాడు. క్రికెట్‌లో అశ్విన్‌కు ఎంతో అనుభవం ఉంది. ఇప్పుడు అతను కెప్టెన్‌గా బాధ్యతలు అందుకోవడం సంతోషంగా ఉంది. ఒక బౌలర్ ఆ జట్టుకు కెప్టెన్‌గా ఉంటే ఎంతో లాభదాయకం. బ్యాట్స్‌మెన్ ఏ విధంగా ఆలోచిస్తాడో బౌలర్‌కు తెలుస్తుంది.. దీన్ని ఆసరాగా చేసుకుని మ్యాచ్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ విజయాలు సాధించొచ్చు అని అక్షర్ పటేల్ వివరించాడు.

డీఎస్పీగా హర్మన్‌ప్రీత్ కౌర్



ఛండీగర్ : భారత మహిళల క్రికెట్ జట్టు టీ20 కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, డిప్యూటీ సూపరిటెండెంట్ ఆఫ్ పోలీసుగా కొత్త బాధ్యతలు చేపట్టారు. నేటి (గురువారం) నుంచి ఆమె ఈ బాధ్యతలు స్వీకరించారు. పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు(డీజీపీ) సురేష్ అరోరాలు హర్మన్ ప్రీత్ కౌర్ యూనిఫాంకు స్టార్లను పిన్ చేసి నూతన బాధ్యతలు అప్పజెప్పారు. "యంగ్ క్రికెటర్ హర్మన్ ప్రీత్‌కు ఈ బాధ్యతలు అప్పజెప్పడంలో పాల్గొనడం ఎంతో గర్వకారణం. హర్మన్ ప్రీత్ పంజాబ్ పోలీసు విభాగంలో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. హర్మన్ ప్రీత్ మాకు ఎంతో గర్వకారకంగా నిలిచింది. ఆమె ఇలానే కొనసాగిస్తుందని నేను నమ్ముతున్నా. నా శుభాకాంక్షలు ఆమెతో ఎప్పటికీ ఉంటాయి" అని అమరీందర్ సింగ్ ట్వీట్ చేశారు. గతేడాది జరిగిన ఐసీసీ మహిళల ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు రావడంతో హర్మన్‌ప్రీత్ కీలక పాత్ర పోషించింది. దీంతో హర్మన్ ప్రీత్ కౌర్‌కు పంజాబ్ ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం ఇస్తున్నట్లు గత జులైలో ప్రకటించింది. పోలీసు ఉద్యోగం అంటే బాగుంటుందని కాబట్టి డీఎస్పీ పోస్టుని తీసుకునేందుకు గాను హర్మన్ ప్రీత్ తాను చేస్తున్న రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసింది. అయితే పశ్చిమ రైల్వేతో ఐదేళ్ల ఒప్పందం కుదుర్చుకోవడంతో రిలీవ్ చేసేందుకు అధికారులు నిరాకరించారు. అయినా వెళ్లాలనుకుంటే ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం ఐదేళ్ల వేతనం రూ.27 లక్షలు చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ వ్యవహారంలో పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ జోక్యం చేసుకుని, రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాస్తూ హర్మన్ సమస్యను వేరే కోణంలో చూడాలని, ఆమె రాజీనామాను ఆమోదించాలని కోరారు. ముఖ్యమంత్రి లేఖతో దిగివచ్చిన రైల్వే, హర్మన్ ప్రీత్‌తో కుదుర్చుకున్న బాండ్‌ను రద్దు చేసింది. దీంతో పోలీసు ఉద్యోగంలో చేరేందుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ క్రమంలో ఆమె నేడు డీఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించింది.

స్పాట్ ఫిక్సింగ్ కేసులో షాజైబ్ హసన్‌పై ఏడాది వేటు



కరాచీ : గతేడాది జరిగిన పీఎస్ఎల్ స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణంలో మరో వికెట్ పడింది. పాకిస్థాన్ ఆటగాడు షాజైబ్ హసన్‌పై పాక్ క్రికెట్ బోర్డు ఏడాది వేటు వేసింది. బుకీలు సాజిద్, రాబీలు జాతీయ క్రికెటర్లను కలిసిన విషయాన్ని పీసీబీ యాంటీ కరప్షన్ విభాగానికి చెప్పకుండా షాజైబ్ దాచిపెట్టాడు. అంతేకాదు, బాబర్ అజం, షర్జీల్ ఖాన్‌ల నుంచి తనకు అందిన సమాచారాన్ని అవినీతి నిరోధక విభాగానికి చెప్పకుండా షాజైబ్ దాచిపెట్టాడు. ఇక, పీఎస్ఎల్ స్పాట్ ఫిక్సింగ్ కేసులో చిక్కుకున్న వారిలో షాజైబ్ ఆరో ఆటగాడు. షర్జీల్ ఖాన్‌పై ఇది వరకే ఐదేళ్ల వేటు పడగా, ఖాలిద్ లతీఫ్‌కూ ఐదేళ్ల నిషేధం విధించారు. మొహమ్మద్ ఇర్ఫాన్‌కు ఏడాది, మొహమ్మద్ నవాజ్‌కు రెండేళ్లు, నాసిర్ జంషెద్‌పై ఏడాది పాటు పీసీబీ నిషేధం విధించింది. తాజాగా షాజైబ్‌పై ఏడాది వేటు పడింది.

మరో క్రికెట్ అభిమాని జాక్‌పాట్!



మౌంట్ మాంగనీ : న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ మెరుపులు మెరిపించగా, ఒక అభిమానికి మాత్రం కాసుల వర్షం కురిసింది. బెన్ స్టోక్స్ కొట్టిన భారీ షాట్‌ను అందుకున్న ఒక న్యూజిలాండ్ అభిమాని రూ. 24 లక్షలు(50 వేల డాలర్లు) గెలుచుకున్నాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా టిమ్ సౌతీ వేసిన 36 ఓవర్‌లో ఒక డెలివరీని స్టోక్స్ ఫైన్ లెగ్ మీదుగా బౌండరీ అవతలికి పంపించాడు. ఆ క్యాచ్‌ను న్యూజిలాండ్ అభిమాని కుడిచేత్తో పట్టుకుని అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అదే సమయంలో అతను న్యూజిలాండ్ అభిమాని కావడంతో కాస్త ఎక్కువ జోష్ లో మునిగిపోయాడు. కాగా, ఆ క్యాచ్‌కు 50 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దగ్గించుకోవడం మ్యాచ్ చివర్లో కొసమెరుపు. స్థానిక శీతల పానీయ సంస్థ అతనికి క్యాష్ ప్రైజ్‌ను అందజేసింది.ఇలా ఈ ఏడాది ఒక అభిమాని క్యాచ్ అందుకుని భారీ మొత్తాన్ని గెలుచుకున్నాడు.

భారత్, శ్రీలంక, బంగ్లా ముక్కోణపు టోర్నీ

కీలక ఆటగాళ్లు దూరం





న్యూఢిల్లీ : భారత్-శ్రీలంక-బంగ్లాదేశ్‌ల మధ్య ఈ నెల 6 నుంచి ప్రారంభంకానున్న ముక్కోణపు టీ20 సిరీస్‌కు కీలక ఆటగాళ్లందరూ దూరం అవుతున్నారు. భవిష్యత్తులో కీలక టోర్నీలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కెప్టెన్ కోహ్లీతో పాటు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య, ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ తదితర ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చేందుకు నిర్ణయించుకుంది. అదే క్రమంలో సిరీస్‌లో పాల్గొననున్న మరో జట్టు శ్రీలంక... ఈ జట్టు ప్రస్తుతం గాయాల భారిన పడింది. గాయాల కారణంగా శ్రీలంకకు మ్యాథ్యూస్ ఇప్పటికే దూరం అయిన విషయం తెలిసింది. ఇక సిరీస్‌లో పాల్గొనే జట్లలో మిగిలిన ఒక్కటైన బంగ్లాదేశ్‌ను సైతం గాయాల బెడద వీడలేదు. ఆ జట్టు ఆటగాళ్లను కూడా గాయం కారణంగానే దూరం కానున్నారు. తాజాగా బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ కూడా ముక్కోణపు సిరీస్‌కు దూరం అయ్యాడు. దీంతో తాజా పరిణామాల నేపథ్యంలో ఆ జట్టు బాధ్యతలను మరో ఆటగాడికి అప్పగించనుంది బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ). గాయానికి చికిత్స కోసం థాయ్‌లాండ్ వెళ్లిన షకీబ్ నేడు తిరిగి స్వదేశానికి చేరుకోనున్నాడు. అయితే గాయం తీవ్రతను బట్టి మరో వారం రోజుల పాటు షకీబ్ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారనే విషయాన్ని బంగ్లా క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీంతో అతడు ముక్కోణపు సిరీస్‌కు దూరమవుతున్నట్లు బీసీబీ వర్గాలు తెలిపాయి. నేడు సన్నాహక శిబిరం ముగించుకుని 4న బంగ్లా జట్టు శ్రీలంకకు బయల్దేరనుంది. టోర్నీలో బంగ్లా జట్టు తన తొలి మ్యాచ్‌లో భారత్‌ను ఢీ కొననుంది. టోర్నీలోని మొదటి మ్యాచ్ భారత్-శ్రీలంకల మధ్య మార్చి 6న జరగనుంది. టోర్నీలో పాల్గొనే మూడు జట్ల నుంచి కీలక ఆటగాళ్లు దూరం కావడంతో నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్లు దూరం కావడంతో యువ క్రికెటర్లకు అవకాశం లభించింది. అనుకోకుండా దక్కిన ఈ అవకాశాన్ని యంగ్‌స్టర్స్ అందిపుచ్చుకుంటారో..? లేక చేజార్చుకుంటారో వేచి చూడాలి.







కోహ్లీ... పీఎస్ఎల్ ఆడాలి
పాక్ అభిమానుల కోరిక



న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ.. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడటం ఏమిటి అనే కదా మీ సందేహం. మీకు అలాంటి అనుమానాలు ఏమీ అక్కర్లేదు. కోహ్లీ ప్రస్తుతం క్రికెట్‌కు దూరంగా ఉండి విశ్రాంతి తీసుకుంటున్నాడు. మరి అలాంటిది పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో కోహ్లీ అని ఎందుకన్నామంటే.. పీఎస్ఎల్‌లో విరాట్ కోహ్లీ ఆడాలని పాక్ అభిమానులు కోరుతున్నారు. మ్యాచ్ జరిగే సమయంలో పీఎస్ఎల్‌లో కోహ్లీని చూడాలనుకుంటున్నాం అని అభిమానులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. పీఎస్ఎల్-3లో మ్యాచ్‌లు ప్రస్తుతం యూఏఈలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ప్రేక్షకాదరణ లేక స్టేడియాలు వెలవెలపోతున్న ఫొటోలు గత రెండు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కోహ్లీ ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నాడు. సఫారీ పర్యటనను విజయవంతగా ముగించుకుని వచ్చిన కోహ్లీ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. శ్రీలంక-భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగే ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకున్నాడు. దీంతో రోహిత్ శర్మకు నాయకత్వ బాధ్యతలు అందాయి. ఈ నెల 6 నుంచి టీ20 టోర్నీ ప్రారంభంకానుంది.

'మా సత్తా అక్కడ తెలుస్తుంది'

మోంటెకార్లో (మొనాకో) : స్వదేశంలో మంచి రికార్డు ఉన్న తమ జట్టు అసలు సత్తా ఏమిటో దక్షిణాఫ్రికా పర్యటనలో తేలనుందని ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ వా పేర్కొన్నాడు. ప్రస్తుత ఆసీస్ జట్టు విదేశాల్లో నిరూపించుకోవడానికి సఫారీ పర్యటన ఒక అవకాశమన్నాడు. మేమే ఎలా ఉన్నమనేది దక్షిణాఫ్రికాలో తేలిపోతుందన్నాడు. 2018 లారెస్ స్పోర్ట్స్ అవార్డుల ప్రదానోత్సవ అవార్డుల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన స్టీవ్ వా మాట్లాడుతూ.. దక్షిణాఫ్రికా పర్యటన అనేది కచ్చితంగా ఆసీస్‌కు ఒక పరీక్షలాంటిదేనన్నాడు. స్వదేశంలో బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సత్తాచాటే స్మిత్ సేనకు సఫారీలతో సిరీస్‌లో సవాల్ తప్పదన్నాడు. ఒకవేళ ఇక్కడ రాణిస్తే మాత్రం మిగతా విదేశీ పర్యటనల కూడా ఆసీస్‌కు సానుకూలంగా ఉంటాయని స్టీవ్ వా విశ్లేషించాడు. ఇటీవల న్యూజిలాండ్-ఇంగ్లండ్‌లతో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌ల్లో ఒక్క అపజయం కూడా లేకుండా టైటిల్‌ను సాధించిన సంగతి తెలిసిందే. ఆ టైటిల్ సాధించిన తర్వాత ఆసీస్‌కు ఇదే తొలి పర్యటన.

రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో వినేష్ పొగట్



కిర్గిస్థాన్ : ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆటగాళ్లు సత్తాచాటారు. 50 కేజీల మహిళల విభాగంలో వినేష్ పొగట్ ఫైనల్ చేరుకుంది. ఇప్పటికే పతకాన్ని ఖాయం చేసుకున్న వినేష్ స్వర్ణం కోసం తుది పోరులో చైనాకు చెందిన చున్ లీతో తలపడనుంది. సెమీఫైనల్లో వినేష్ జపాన్ క్రీడాకారిణిపై విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. గతంలో వినేష్ కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మరో రెజ్లర్ సంగీత కాంస్యం కోసం 59 కేజీల విభాగంలో కొరియా క్రీడాకారిణి జియూన్ ఉమ్‌తో తలపడనుంది. క్వార్టర్ ఫైనల్లో సంగీత ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నబీర చేతిలో పరాజయం పాలైంది. భారత్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు హర్‌ప్రీత్ సింగ్ 82 కేజీల విభాగంలో, రాజేంద్రకుమార్ 55 కేజీల విభాగంలో కాంస్య పతకాలు అందుకున్నారు.

ముంబయి టీ20 లీగ్‌కు అర్జున్ దూరం



ముంబయి : సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్. ఈ నెల 11 నుంచి 21 వరకు జరగనున్న ముంబయి టీ20 క్రికెట్ లీగ్‌కు దూరం కానున్నాడు. స్వయంగా తన తండ్రే (సచిన్ టెండూల్కర్) స్వయంగా ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న లీగ్‌లో అర్జున్ ఆడలేకపోతుండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కారణాలు తెలియకపోయినా... ఈ నిర్ణయం తీసుకునే ముందు అర్జున్ తండ్రి సచిన్‌తో చర్చించిన తర్వాతే ఈ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడని తెలుస్తోంది. బౌలింగ్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకునేందుకుగాను ఈ టోర్నీకి దూరం అవ్వాలనుకున్నాడు. జనవరి నుంచి అర్జున్ ఈ ప్రత్యేక శిక్షణలో కొనసాగుతున్నాడు. అర్జున్ తన నిర్ణయాన్ని ప్రకటించగానే టోర్నీ నిర్వాహకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాదండోయ్ శ్రీలంకలో ముక్కోణపు టోర్నీ, ఇరానీ కప్ కారణంగా ఎంతో మంది ముంబయి అగ్రశ్రేణి ఆటగాళ్లు ఈ టోర్నీకి దూరమవుతున్నారు. దీంతో తొలి సీజన్ విజయవంతంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సచిన్‌ను వెనక్కినెట్టిన మయాంక్

విజయ్ హజారె ట్రోఫీలో విజేతగా నిలిచిన కర్ణాటక జట్టులో సభ్యుడు మయాంక్ అగర్వాల్. ఈ సీజన్‌లో 2141 పరుగులు చేసిన మయాంక్.. విజయ్ హజారె టోర్నీలోనే 723 పరుగులు సాధించడం విశేషం. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగానూ మయాంక్ చరిత్ర సృష్టించాడు. అంతేకాదండోయ్ తాజాగా ఈ యువ క్రికెటర్.. సచిన్ రికార్డును అధిగమించినట్లు తెలిసింది. లిస్ట్-ఏ క్రికెట్లో ఒక టోర్నమెంట్లో అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇప్పటి వరకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పుడు సచిన్ స్థానాన్ని మయాంక్ అగర్వాల్ కైవసం చేసుకున్నాడు. 2003 ప్రపంచకప్ టోర్నీలో సచిన్ 673 పరుగులు సాధించాడు. ఇప్పుడు మయాంక్ విజయ్ హజారె ట్రోఫీలో 723 పరుగులతో మయాంక్.. సచిన్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.



స్విమ్మర్ ప్రశాంత్‌పై మూడేళ్ల నిషేధం



న్యూఢిల్లీ : పారా స్విమ్మర్ ప్రశాంత్ కర్మాకర్‌పై భారత ఒలింపిక్ కమిటీ వేటు వేసింది. దీంతో అతడు మూడేళ్లపాటు ఏ టోర్నీల్లో పాల్గొనేందుకు వీలు లేదు. అర్జెంటీనాలో జరిగిన ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన ఏకైక భారతీయ ఆటగాడు ప్రశాంత్. దేశానికి ఎన్నో పతకాలు తీసుకొచ్చిన ప్రశాంత్ 2016లో రియో పారాఒలింపిక్స్‌కు వెళ్లిన స్విమ్మింగ్ జట్టుకు కోచ్‌గా కూడా పని చేశాడు. ఇంతటి సీనియర్ ఆటగాడిపై భారత ఒలింపిక్ సంఘం వేటు వేయడానికి ప్రధాన కారణం అతని చేతలే. ఔను.. మహిళా స్విమ్మర్లు స్విమ్మింగ్ చేస్తుంటే ప్రశాంత్ వీడియోలు తీశాడు. విచారణలో ఇది నిజమని తేలడంతో ఒలింపిక్ సంఘం ఈ కఠిన నిర్ణయం తీసుకోవల్సి వచ్చింది. 2011లో అర్జున, 2015లో మేజర్ ధ్యాన్‌చంద్, 2014లో భీమ్ అవార్డులతో పాటు 2009, 2011లో స్విమ్మర్ ఆఫ్ ద ఇయర్‌గాను ప్రశాంత్ నిలిచాడు.

బుమ్రా.. జర జాగ్రత్త : ఎమ్మెస్కే

న్యూఢిల్లీ : టీమిండియా బౌలర్ జస్ప్రిత్ బుమ్రాను చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ హెచ్చరించాడు. ఇటీవల మంచి ఫామ్‌లో ఉన్న బుమ్రా చాలా జాగ్రత్తగా ఉండాలని, ముమ్ముందు కీలక పర్యటనలు ఉన్న నేపథ్యంలో ఎక్కువ మ్యాచ్‌లు ఆడకుండా జాగ్రత్త పడాలని సూచించాడు. బుమ్రా బౌలింగ్ శైలి విభిన్నంగా ఉండడంతో గాయాలపాలయ్యే అవకాశం ఉందని, కాబట్టి ముఖ్యమైన సిరీస్‌లలోనే మాత్రమే బుమ్రాను ఆడించాలని అన్నాడు. అలాగే బౌలింగ్ వేసేపట్పుడు కూడా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాడు. దక్షిణాఫ్రికా టూర్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా అన్ని ఫార్మాట్లలోనూ కలిపి 162.1 ఓవర్లు వేశాడు.

15 ఏళ్ల తర్వాత 'తొలి మ్యాచ్'!



సిడ్నీ : ఆస్ట్రేలియా అండర్ 19 మహిళా క్రికెట్ జట్టు సుదీర్ఘ విరామం తర్వాత తొలి మ్యాచ్ ఆడటానికి సన్నద్ధమవుతోంది. మరో రెండు నెలల్లో దక్షిణాఫ్రికా పర్యటనకు రాబోతున్న ఆసీస్ అండర్ 19 మహిళా జట్టు.. సఫారీ, ఇంగ్లండ్ జట్లతో ట్రై సిరీస్‌లో తలపడనుంది.దాంతో 15 ఏళ్ల విరామానికి ఆసీస్ అండర్ 19 మహిళా జట్టు ఫుల్‌స్టాప్ పెట్టనుంది. చివరిసారి 2003లో స్వదేశంలో ఇంగ్లండ్‌తో తలపడగా, ఆపై ఇంతకాలాని 'తొలి అంతర్జాతీయ మ్యాచ్'ను ఆడటానికి ఆసీస్ అండర్ 19 మహిళా జట్టు సన్నద్ధమైంది. మరొకవైపు ఆసీస్ అండర్ 19 మహిళలకు ఇదే తొలి విదేశీ పర్యటన కావడం ఇక్కడ విశేషం. ఇందులో 50 ఓవర్ల ట్రై సిరీస్‌తో పాటు, రెండు టీ 20 మ్యాచ్‌ల్లో ఆసీస్ జట్టు పాల్గొనుంది. ఈ మేరకు 14 మంది మహిళా క్రికెటర్లతో కూడిన ఆసీస్ జట్టును ప్రకటించారు. ఆసీస్ అండర్ 19 మహిళా వన్డే క్రికెట్ కెప్టెన్‌గా 16 ఏళ్ల రాచెల్ ట్రెనామన్‌ను ఎంపిక చేయగా, టీ 20 జట్టుకు సారథిగా సస్కియా హోర్లీని నియమించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·